
# సూర్య

జాతీయ తెలుగు దినపత్రిక

తెలుగు

4th ANNIVERSARY

CIRCLEATED IN KURNOOL HYDERABAD AMARAVATHI, TIRUPATI, SPSR NELLORE PRAKASHAM, YSR KADAPA, PRAKASAM,ANANTAPUR ,VIJAYAWADAGUNTUR ,VISAKHAPATNAM,EASTGODAVARI, | ఎడిటర్ : యన్.మహేశ్వరరెడ్డి | శుక్రవారం 25 జూలై, 2025 | సంపుటి : 04 / సంచిక : 173/ పేజీలు : 8 / వెల : రూ.5/-

తెలంగాణలో రెండు రోజులు భారీ వర్షాలు




## మద్యం కుంభకోణం.. ప్రజలకు జగన్...
# సూటిగా సమాధానం చెప్పాలి

- వైకాపా హయాంలో జరిగిన మద్యం కుంభకోణం వెనుక కుట్రలను పూర్తిగా వెలికితీయాలి
- ఇది ఓ ఆర్థిక నేరం.. బ్లాక్ మనీ కోసమే డిజిటల్ పేమెంట్‌ను నిలిపివేశారు
- ప్రజలకు మాజీ సీఎం జగన్ సూటిగా సమాధానం చెప్పాలని ఆమె డిమాండ్
- మద్యం కుంభకోణంలో తయారీ నుంచి చివరి కొనుగోలు వరకు అవినీతి జరిగింది
- ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా ఈ డిజిటల్ యుగంలోనూ కేవలం నగదు రూపంలో అమ్మకాలు చేశారు
- రూ.3500 కోట్ల మద్యం స్కాం మాత్రమే కాదు.. పన్నులు ఎగ్గొట్టాలని క్యాష్‌తోనే అమ్మకాలు
- ఈ మొత్తం వ్యవహారంపై పూర్తి విచారణ జరగాలి. నాన్ డ్యూటీ పేమెంట్లు మొత్తం బ్లాక్‌లో జరిగాయి..
- బ్రాండెడ్ మద్యాన్ని నిలిపివేసి.. చీప్ లిక్కర్‌ను ఎందుకు ప్రోత్సహించారు?ఇదంతా కుట్రతో జరిగింది

ఐదేళ్లలో 30లక్షల మందికి కిడ్నీ సమస్యలు వచ్చాయి... 30వేల మందికి పైగా చనిపోయారు.. సిట్, సీఎం చంద్రబాబు ఈ అంశాలపై దృష్టి పెట్టాలి. నాన్ డ్యూటీ పెయిడ్ లిక్కర్ ఎంత అమ్మారో తేల్చాలి... వివేకా హత్య కేసులో సాక్షి ఛానల్ తొలుత హార్ట్ ఎటాక్ అని ఎందుకు ప్రసారం చేసిందో తెలియదు..అసలు అంశాలను మరుగున పెట్టి ప్రజల్ని మభ్యపెట్టడంలో జగన్ దిట్ట' : షర్మిల

**గన్నవరం:** వైకాపా హయాంలో జరిగిన మద్యం కుంభకోణం వెనుక కుట్రలను పూర్తిగా వెలికితీయాలని ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు షర్మిల అన్నారు. ఇది ఓ ఆర్థిక నేరమని.. బ్లాక్ మనీ కోసమే డిజిటల్ పేమెంట్‌ను నిలిపివేశారని ఆరోపించారు. ప్రజలకు మాజీ సీఎం జగన్ సూటిగా సమాధానం చెప్పాలని ఆమె డిమాండ్ చేశారు. గన్నవరం విమానాశ్రయంలో మీడియాతో షర్మిల మాట్లాడారు. "మద్యం కుంభకోణంలో తయారీ నుంచి చివరి కొనుగోలు వరకు అవినీతి జరిగిందని అర్థమవుతోంది. ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా ఈ డిజిటల్ యుగంలోనూ కేవలం నగదు రూపంలో అమ్మకాలు చేశారు. రూ.3500 కోట్ల

..2వ పేజీలో

## భారత్-బ్రిటన్ మధ్య చారిత్రక...
# వాణిజ్య ఒప్పందం..!!

**బ్రిటన్ మార్కెట్‌కి భారతీయ వ్యవసాయ ఉత్పత్తుల (పండ్లు, కూరగాయలు, మసాలాలు, ధాన్యాలు) ఎగుమతులకు అధిక అవకాశం ఉంటుంది**

- ఈ ఒప్పందంతో రెండు దేశాల మధ్య ఉన్న ఆర్థిక సంబంధాలు మరింత బలపడనున్నాయి
- 2030 నాటికి ద్వైపాక్షిక వాణిజ్యాన్ని 120 బిలియన్ డాలర్లకు పెంచే లక్ష్యంగా ఉభయ దేశాలు ముందడుగు
- ఈ చారిత్రక ఒప్పందానికి ప్రధాని మోదీ, బ్రిటన్ ప్రధాని కియర్ స్టార్మర్‌లు ప్రత్యక్ష సాక్షులయ్యారు..
- ఆర్గానిక్ ఉత్పత్తులపై బ్రిటన్ వినియోగదారుల్లో ఆసక్తి ఎక్కువ ఉండటం వల్ల..
- ఆ పంటలు పండించే మన రైతులకు ఎక్కువ ధరలు లభించే అవకాశం ఉంటుంది
- ఎగుమతులపై సుంకాల్లో తగ్గింపు వల్ల మధ్యవర్తులు తగ్గి రైతులకు నేరుగా లాభం చేకూరుతుంది
- భారత రైతులకు గ్లోబల్ మార్కెట్ చేరువ కావడంతో పంటలకు అంతర్జాతీయ విలువ ఉంటుంది
- ఈ ఒప్పందం కారణంగా ఇంకా రెండు దేశాల మధ్య దిగుమతి, ఎగుమతులపై సుంకాలు తగ్గుతాయి
- ఇన్వెస్ట్‌మెంట్, ఉద్యోగ అవకాశాలు పెరుగుదలకు మంచి అవకాశాలు ఉంటాయి
- భారత ఐటీ, టెక్స్‌టైల్, ఫార్మా, ఆటోమొబైల్ రంగాలకు భారీ ప్రోత్సాహం లభిస్తుంది

2లో



భారత్-బ్రిటన్ మధ్య స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం కుదిరింది. ప్రధాని మోదీ, కియర్ స్టార్మర్ సమక్షంలో సంతకం జరిగిన ఈ అగ్రిమెంట్‌తో 2030 నాటికి రెండు దేశాల మధ్య వ్యాపారం 120 బిలియన్ డాలర్లకు పెరిగే అవకాశం ఉంది. భారతదేశం-బ్రిటన్ మధ్య స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం కుదిరింది. ఈ ఒప్పందంతో రెండు దేశాల మధ్య ఉన్న ఆర్థిక సంబంధాలు మరింత బలపడనున్నాయి. ఈ అగ్రిమెంట్ ద్వారా 2030 నాటికి ద్వైపాక్షిక వాణిజ్యాన్ని 120 బిలియన్ డాలర్లకు పెంచే లక్ష్యంగా ఉభయ దేశాలు ముందడుగు వేశాయి. గురువారం లండన్‌లో జరిగిన కార్యక్రమంలో భారత వాణిజ్య మంత్రి పీయూష్ గోయల్, బ్రిటన్ ట్రేడ్ మినిస్టర్ జోనథన్ రేనోల్డ్స్ ఈ ఒప్పందంపై సంతకాలు చేశారు. ఈ చారిత్రక ఒప్పందానికి ప్రధాని మోదీ, బ్రిటన్ ప్రధాని కియర్ స్టార్మర్‌లు ప్రత్యక్ష సాక్షులయ్యారు.

**ఈ ఒప్పందం వల్ల రైతులకు ఎంతో లాభం...**



## చంద్రబాబు అధ్యక్షతన..
# ఏపీ కేబినెట్ భేటీ..!!

**అజెండాలో 40కిపైగా అంశాలపై కేబినెట్‌లో చర్చలు**

- ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రానిక్స్ మాన్యుఫ్యాకర్చరింగ్ పాలసీకి కేబినెట్ ఆమోదం
- రెండు ఎస్ఐపీబీ సమావేశాల్లో వివిధ సంస్థల ఏర్పాటుకు ఆమోదించిన
- రూ.50వేల కోట్లకు పైగా పెట్టుబడులపై చర్చించి నిర్ణయం తీసుకోనుంది
- రాజధాని అమరావతిలో వివిధ నిర్మాణాలకు సంబంధించి సీఆర్‌డీఏ
- అథారిటీ నిర్ణయాలకు రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం తెలుపనుంది

**అమరావతి :** ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన సచివాలయంలో రాష్ట్ర మంత్రివర్గ సమావేశం ప్రారంభమైంది. దాదాపు 40కి పైగా అజెండా అంశాలపై కేబినెట్‌లో చర్చిస్తున్నట్టు సమాచారం. ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రానిక్స్ మాన్యుఫ్యాకర్చరింగ్ పాలసీకి కేబినెట్ ఆమోదం తెలపనున్నట్టు సమాచారం. రెండు ఎస్ఐపీబీ సమావేశాల్లో వివిధ సంస్థల ఏర్పాటుకు ఆమోదించిన రూ.50వేల కోట్లకు పైగా పెట్టుబడులపై చర్చించి నిర్ణయం తీసుకోనుంది. రాజధాని అమరావతిలో వివిధ నిర్మాణాలకు సంబంధించి సీఆర్‌డీఏ అథారిటీ నిర్ణయాలకు రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం తెలుపనున్నట్లు తెలుస్తోంది. సీఆర్‌డీఏతో పాటు మెట్రోపాలిటన్, పట్టణ ప్రాంతాల్లో వ్యవసాయ భూమిని వ్యవసాయేతర భూమిగా మార్చే ప్రక్రియకు కేబినెట్ చట్ట సవరణలు చేయనున్నట్టు సమాచారం.

..2వ పేజీలో



## ఒక్క పథకం అనేక...
## విప్లవాత్మక మార్పులకు..
# కారణమైంది

ఆర్టీసీలో ఉచిత ప్రయాణం ఆడబిడ్డలకు ఆర్థిక భారాన్ని తగ్గించింది... ఆరోగ్య రక్షణకు ఆసరాగా నిలిచింది.. ఒక్క పథకం వల్ల ఆర్టీసీ సంస్థ అప్పుల నుంచి గట్టెక్కింది... 200 కోట్ల జీరో టికెట్లతో సరికొత్త రికార్డుకు చేరుకుంది... ఆర్టీసీకి ప్రాణం పోసిన ప్రతి ఉద్యోగి, సిబ్బంది, కార్మికులకు సీఎం శుభాకాంక్షలు... సంస్థ యాజమాన్యానికి, మంత్రి పొన్నం ప్రభాకర్‌కు అభినందనలు ... ఈ ఒక్క పథకం వల్ల ఆర్టీసీలో ఆడబిడ్డల ఆక్యుపెన్సీ 35 నుంచి 60 శాతానికి పెరిగింది... ప్రజాపాలన ప్రారంభమయ్యే నాటికి ..ఇక ఆర్టీసీ కథ కంచికే అన్నట్లుగా పరిస్థితి ఉండేది... పేదవాడి ప్రగతి రథ చక్రం ఇక చరిత్ర పుటల్లోకి జారిపోతుందనే విధంగా ఉండేది... అక్కడ నుంచి మొదలైన ప్రయాణం నేడు 200 కోట్ల జీరో టికెట్లతో ఆడబిడ్డలకు సాయం : సీఎం రేవంత్‌రెడ్డి

..2వ పేజీలో

## ఏపీ లిక్కర్ కేసు నిందితులపై...
# రెడ్ కార్నర్ నోటీసులు..!!

ఈనెల 28వ తేదీన ఈడీ ఎదుట విచారణకు హాజరుకావాలని ఆదేశించింది. లిక్కర్ స్కాం కేసులో PMLA చట్టం కింద ఇప్పటికే కేసు నమోదు చేసింది ఈడీ.

**ఇంటర్‌పోల్ సహకారం తీసుకునే యోచన**

**శర్వాణీ డిస్టిల్లరీస్ డైరెక్టర్ చంద్రారెడ్డికి ఈడీ నోటీసులు జారీచేసింది**

- ఈనెల 28వ తేదీన ఈడీ ఎదుట విచారణకు హాజరుకావాలని ఆదేశం
- లిక్కర్ స్కాం కేసులో PMLA చట్టం కింద ఇప్పటికే కేసు నమోదు చేసింది ఈడీ
- లిక్కర్ స్కాంలో కొల్లగొట్టిన డబ్బుతో విదేశాల్లో పెట్టుబడులు పెట్టారని ఆరోపణలు
- 894 కోట్ల రూపాయల టర్నోవర్ సాధించిందని సిట్ తన చార్జిషీట్‌లో తెలిపింది
- విదేశాలకు పారిపోయిన వారిని ఏపీకి రప్పించేందుకు చర్యలు చేపట్టింది

ఏపీ లిక్కర్ స్కాం కేసులో విచారణలో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఇప్పటికే ఎంపీ మిథున్ రెడ్డి సహా 12 మందిని అరెస్ట్ చేసిన సిట్ విచారణ జరుపుతోంది. తాజాగా శర్వాణీ డిస్టిల్లరీస్ డైరెక్టర్ చంద్రారెడ్డికి ఈడీ నోటీసులు జారీచేసింది.



ఏపీ లిక్కర్ స్కాం కేసులో విచారణలో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఇప్పటికే ఎంపీ మిథున్ రెడ్డి సహా 12 మందిని అరెస్ట్ చేసిన సిట్ విచారణ జరుపుతోంది. తాజాగా శర్వాణీ డిస్టిల్లరీస్ డైరెక్టర్ చంద్రారెడ్డికి ఈడీ నోటీసులు జారీచేసింది. ఈనెల 28వ తేదీన ఈడీ ఎదుట విచారణకు హాజరుకావాలని ఆదేశించింది. లిక్కర్ స్కాం కేసులో PMLA చట్టం కింద ఇప్పటికే కేసు నమోదు చేసింది ఈడీ. లిక్కర్ స్కాంలో కొల్లగొట్టిన డబ్బుతో విదేశాల్లో పెట్టుబడులు పెట్టారని ఆరోపణలున్నాయి. 2019-2024 మధ్య శర్వాణి అల్కా బ్రూ ప్రైవేట్ లిమిటెడ్ APSBCLకు మద్యం సరఫరా చేసిందనీ, 894 కోట్ల రూపాయల టర్నోవర్ సాధించిందని సిట్ మొన్నీమధ్య తన చార్జిషీట్‌లో తెలిపింది. ఆంధ్రా గోల్డ్ విస్కీ, ఓల్డ్ అడ్మిరల్ బ్రాండీ, అరిస్టోక్రాట్ ప్రీమియమ్ విస్కీ బ్రాండ్ల పేరుతో మద్యం ఉత్పత్తి చేసిందని సిట్ తెలిపింది. ఈ సంస్థ మద్యం సిండికేట్‌కు 133 కోట్ల రూపాయల ముడుపులు ఇచ్చిందని సిట్ ఆరోపించింది. ఈ నేపథ్యంలో శర్వాణి సంస్థ డైరెక్టర్ చంద్రరెడ్డి ED నోటీసులు ఇచ్చింది. ఇదిలా ఉంటే లిక్కర్ స్కాం కేసులో నిందితులపై రెడ్ కార్నర్ నోటీసులు జారీ చేసింది సిట్. విదేశాలకు పారిపోయిన వారిని ఏపీకి రప్పించేందుకు చర్యలు చేపట్టింది. అవసరమైతే ఇంటర్‌పోల్ సహకారం తీసుకునే యోచనలో ఉంది సిట్. కేసులో కీలకమైన

..2వ పేజీలో

# భారత్-బ్రిటన్ మధ్య చారిత్రక వాణిజ్య ఒప్పందం..!!

**(మొదటిపేజి తరువాయి)** ఈ ఒప్పందం వల్ల రైతులకు చాలా లాభాలు చేకూరనున్నాయి. బ్రిటన్ మార్కెట్‌కి భారతీయ వ్యవసాయ ఉత్పత్తుల (పండ్లు, కూరగాయలు, మసాలాలు, ధాన్యాలు) ఎగుమతులకు అధిక అవకాశం ఉంటుంది. ఆర్గానిక్ ఉత్పత్తులపై బ్రిటన్ వినియోగదారుల్లో ఆసక్తి ఎక్కువ ఉండటం వల్ల.. ఆ పంటలు పండించే మన రైతులకు ఎక్కువ ధరలు లభించే అవకాశం ఉంటుంది. ఎగుమతులపై సుంకాల్లో తగ్గింపు వల్ల మధ్యవర్తులు తగ్గి రైతులకు నేరుగా లాభం చేకూరుతుంది. భారత రైతులకు గ్లోబల్ మార్కెట్ చేరువ కావడంతో పంటలకు అంతర్జాతీయ విలువ ఉంటుంది. ఈ ఒప్పందం కారణంగా ఇంకా రెండు దేశాల మధ్య దిగుమతి, ఎగుమతులపై సుంకాలు తగ్గుతాయి. ఇన్‌వెస్ట్‌మెంట్, ఉద్యోగ అవకాశాలు పెరుగుదలకు మంచి అవకాశాలు ఉంటాయి. భారత ఐటీ, టెక్స్‌టైల్, ఫార్మా,



ఆటోమొబైల్ రంగాలకు భారీ ప్రోత్సాహం లభిస్తుంది. బ్రిటన్‌లో భారతీయ విద్యార్థులు, స్టార్టప్‌లకు మంచి బూస్ట్ లభిస్తుంది. భారతీయ MSMEలు బ్రిటన్‌లో ఎంట్రీకి మార్గం సుగమం అవుతుంది. ఈ ఒప్పందం కేవలం ఆర్థిక పరంగా కాకుండా.. భారత్ గ్లోబల్ ట్రేడ్ పొజిషన్‌ను మరింత బలపరిచే సూచికగా విశ్లేషకులు భావిస్తున్నారు. ఇది బ్రెగ్జిట్ తర్వాత బ్రిటన్ కుదుర్చుకున్న అత్యంత కీలక ఒప్పందాల్లో ఒకటిగా చెబుతున్నారు. ఇది కేవలం ఒప్పందం కాదు... ఇండియా-యూకే సంబంధాల్లో కొత్త అధ్యాయం అన్నది నిపుణుల మాట. ఈ అగ్రిమెంట్‌తో బ్రిటన్, భారత్ భాగస్వామ్యంతో కొత్త అధ్యాయం మొదలవుతుందన్నారు భారత ప్రధాని మోదీ. భద్రత, రక్షణ, ఏఐ, విద్య తదితర రంగాల్లో బ్రిటన్, భారత్ కొత్తపుంతలు తొక్కుతాయని ఆశాభావం వ్యక్తం చేశాయి.

## భారీ వర్షాలు.. ఎలాంటి పరిస్థితులు వచ్చినా...
## ఎదుర్కోవాలి: సీఎం రేవంత్ ఆదేశం

**దిల్లీ :** తెలంగాణలో భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో అధికార యంత్రాంగాన్ని సీఎం రేవంత్‌రెడ్డి అప్రమత్తం చేశారు. దిల్లీ పర్యటనలో ఉన్న సీఎం.. అక్కడి నుంచే సీఎంవో అధికారులతో మాట్లాడారు. అన్ని జిల్లా కలెక్టర్లు, వివిధ విభాగాల అధికారులు సమన్వయంతో పనిచేసేలా దిశానిర్దేశం చేయాలని ఆదేశించారు. "లోతట్టు ప్రాంతాల్లో సహాయక చర్యలు చేపట్టాలి. నీటి ఉద్ధృతి ఉన్న ప్రాంతాల్లో ప్రజలను అప్రమత్తం చేయాలి. ఆస్తి, ప్రాణ నష్టం జరగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలి. ఎలాంటి పరిస్థితులు వచ్చినా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలి. ప్రజలకు సాయం చేసేందుకు అధికారులు జిల్లాల్లోనే అందుబాటులో ఉండాలి" అని సీఎం రేవంత్ ఆదేశించారు.



## ఏపీ లిక్కర్ కేసు నిందితులపై
## రెడ్ కార్నర్ నోటీసులు..!!

**(మొదటిపేజి తరువాయి)** 12 మంది అరెస్టు అయ్యారు. మిగతా 9 మంది విదేశాలకు పరారైనట్లు సిట్ గుర్తించింది. కేసు నమోదుతో 9 మంది కీలక నిందితులు విదేశాలకు పరారయ్యారు. లిక్కర్ స్కాంలో కేసిరెడ్డి రాజశేఖర్ రెడ్డి ఏర్పాటు చేసిన ప్రైవేట్ వసూళ్ల నెట్‌వర్క్‌లో 9 మంది కీలక నిందితులుగా ఛార్జిషీట్‌లో పేర్కొంది సిట్..

## చంద్రబాబు అధ్యక్షతన ఏపీ కేబినెట్ భేటీ..!!

**(మొదటిపేజి తరువాయి)** అనధికార లేఅవుట్ల క్రమబద్ధీకరణకు సంబంధించి రాష్ట్ర మంత్రివర్గం సవరణలు చేయనున్నట్టు చేయనున్నట్లు తెలుస్తోంది.

## మద్యం కుంభకోణం.. ప్రజలకు జగన్
## సూటిగా సమాధానం చెప్పాలి

**(మొదటిపేజి తరువాయి)** మద్యం స్కాం మాత్రమే కాదు.. పన్నులు ఎగ్గొట్టాలని క్యాష్‌తోనే అమ్మకాలు చేశారు. ఈ మొత్తం వ్యవహారంపై పూర్తి విచారణ జరగాలి. నాన్ డ్యూటీ పేమెంట్‌లు మొత్తం బ్లాక్‌లో జరిగాయి. బ్రాండెడ్ మద్యాన్ని నిలిపివేసి.. చీప్ లిక్కర్‌ను ఎందుకు ప్రోత్సహించారు?ఇదంతా కుట్రతో జరిగింది. ఐదేళ్లలో 30లక్షల మందికి కిడ్నీ సమస్యలు వచ్చాయి. 30వేల మందికి పైగా చనిపోయారు. సిట్, సీఎం చంద్రబాబు ఈ అంశాలపై దృష్టి పెట్టాలి. నాన్ డ్యూటీ పెయిడ్ లిక్కర్ ఎంత అమ్మారో తేల్చాలి. డిజిటల్ పేమెంట్ ఆపడం వెనుకే అవినీతి ఉంది. జగన్ కూడా వీటికి సమాధానం చెప్పాలి. అసెంబ్లీ సమావేశాలకు వెళ్లి కేవలం క్యాష్ విధానం ద్వారానే మద్యం అమ్మకాలు ఎందుకు చేశారో ప్రజలకు తెలపాలి. ఆయన తనకు అనుకూలంగా ఉన్న అంశాలనే తరచూ చెబుతున్నారు. రుషికొండను ఎందుకు తవ్వారో ఇంతవరకు సమాధానం చెప్పలేదు. వివేకా హత్య కేసులో సాక్షి ఛానల్ తొలుత హార్ట్ ఎటాక్ అని ఎందుకు ప్రసారం చేసిందో తెలియదు. అసలు అంశాలను మరుగున పెట్టి ప్రజల్ని మభ్యపెట్టడంలో జగన్ దిట్ట" అని షర్మిల వ్యాఖ్యానించారు.

## ప్రజల ఒత్తిడితోనే కులగణనకు
## మోదీ ప్రభుత్వం అంగీకారం: ఖర్గే

**హైదరాబాద్:** తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ సామాజిక న్యాయం 2.0 ఉద్యమాన్ని ప్రారంభించిందని ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే అన్నారు. ఈ మేరకు ఆయన 'ఎక్స్'లో పోస్టు చేశారు. బలహీన వర్గాల కోసమే ఈ న్యాయ పోరాటమన్నారు. రాహుల్



గాంధీ నాయకత్వంలో సామాజిక న్యాయం కోసం కాంగ్రెస్ నిరంతరం పోరాటం చేస్తుందని చెప్పారు. దశాబ్దాలుగా అణచివేతకు గురైన ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ, ఈడబ్ల్యూఎస్ వర్గాల ప్రజల గొంతుకగా కాంగ్రెస్ పార్టీ పని చేస్తుందని పేర్కొన్నారు. దేశ జనాభాలో మెజారిటీగా ఉన్నా.. కార్పొరేట్ బోర్డులు, న్యాయవ్యవస్థ, బ్యూరోక్రసీ, ఉన్నత విద్యా సంస్థల్లో వివక్ష కొనసాగుతోందన్నారు. కేంద్ర విశ్వవిద్యాలయాల్లోనూ అన్యాయం జరుగుతోందన్నారు. "దేశవ్యాప్తంగా జాతీయ కుల గణాంకాల సమీక్ష జరపాలని కాంగ్రెస్ డిమాండ్ చేస్తోంది. ప్రజల ఒత్తిడితోనే కులగణనకు మోదీ ప్రభుత్వం అంగీకారం తెలిపింది. కానీ, 50 శాతం రిజర్వేషన్ పరిమితిని తొలగించలేదు. తెలంగాణలో శాస్త్రీయంగా నిర్వహించిన సామాజిక, ఆర్థిక సర్వే దేశానికి ఆదర్శం కావాలి. బీసీ బిల్లు ప్రస్తుతం రాష్ట్రపతి ఆమోదం పొందాల్సి ఉంది. ఈ చరిత్రాత్మక ప్రయత్నంలో కృషి చేసిన విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ బి.సుదర్శన్ రెడ్డి నేతృత్వంలోని బృందానికి కృతజ్ఞతలు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు, తెలంగాణ సీఎం, డిప్యూటీ సీఎం, మంత్రిమండలి, ఎంపీలకు ప్రత్యేక అభినందనలు" అని మల్లికార్జున ఖర్గే తెలిపారు.

## తెలంగాణలో రెండు రోజులు భారీ వర్షాలు

**హైదరాబాద్:** ఉత్తర బంగాళాఖాతం మధ్య ప్రాంతంలో ఏర్పడిన అల్పపీడనం కారణంగా తెలంగాణలో ఇవాళ, రేపు భారీ వర్షాలు కురిసే అవకాశముందని వాతావరణ శాఖ



వెల్లడించింది. అన్ని జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని, అక్కడక్కడ ఉరుములు మెరుపులు, ఈదురు గాలులతో కూడిన భారీ వాన పడుతుందని పేర్కొంది. ఇవాళ(గురువారం) జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హనుమకొండ జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందంటూ.. ఆయా జిల్లాలకు వాతావరణ శాఖ ఎల్లో అలర్ట్ జారీ చేసింది. శుక్రవారం ఆదిలాబాద్, కుమురంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, వరంగల్, హనుమకొండ, జనగాం, మెదక్, కామారెడ్డి జిల్లాలకు భారీ వర్ష సూచన ఉందని, గంటకు 30 నుంచి 40కి.మీ వేగంతో ఈదురుగాలులు వీస్తాయని పేర్కొంటూ.. ఆయా జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేసింది.

## విశాఖ, విజయవాడలలో మెట్రో ట్రైన్స్...
## ఎప్పటినుంచో తెలుసా?

**ఆంధ్రప్రదేశ్ నగరాల అభివృద్ధిలో మరో కీలక మలుపు తిరిగింది. విజయవాడ, విశాఖపట్నం మెట్రో రైలు ప్రాజెక్టులకు రాష్ట్ర మంత్రివర్గం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. జూలై 25న టెండర్ల ప్రక్రియ ప్రారంభం కానుండగా... మెట్రో నిర్మాణానికి రూ.21,616 కోట్ల బడ్జెట్ కేటాయించారు. ఈ ప్రాజెక్టుల్లో రాష్ట్ర-కేంద్ర ప్రభుత్వాల భాగస్వామ్యం 50:50గా ఉండనుంది.**



ఆంధ్రాలో భవిష్యత్ పట్టణాల అభివృద్ధికి మరో కీలక మైలురాయి పడింది. విజయవాడ, విశాఖపట్నం మెట్రో రైలు ప్రాజెక్టుల కోసం జూలై 25, శుక్రవారం అధికారికంగా టెండర్లు పిలవనున్నారు. మెట్రో ప్రాజెక్టుల కోసం రాష్ట్ర మంత్రివర్గం కీలక నిర్ణయం తీసుకుంది. మొత్తం రూ.21,616 కోట్లతో ఈ రెండు నగరాల్లో మెట్రో రైలు నిర్మాణానికి నోడిచెప్పింది.

**విజయవాడ మెట్రో: రూ.10,118 కోట్లు..** విజయవాడ మెట్రో ప్రాజెక్టు కోసం రూ.10,118 కోట్ల వ్యయం అంచనా వేయబడింది. ఈ ప్రాజెక్ట్ అమలుకు అవసరమైన నిధులలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం తరపున CRDA నుంచి రూ.3,497 కోట్లు విడుదలకు ఆమోదం లభించింది.

**వైజాగ్ మెట్రో: రూ.11,498 కోట్లు...** విశాఖపట్నం మెట్రో ప్రాజెక్టు కోసం రూ.11,498 కోట్ల నిధులను వెచ్చించనున్నారు. ఇందులో రాష్ట్ర వాటా కింద %ఎపీ=ణూ% నుంచి రూ.4,101 కోట్లు విడుదల చేయనున్నట్లు అధికార వర్గాలు వెల్లడించాయి. గాజువాక నుంచి స్టీల్ ప్లాంట్, మహారాణిపేట, శీలానగర్ వరకూ మెట్రో విస్తరించనుంది.

**కేంద్ర-రాష్ట్ర భాగస్వామ్యం 50:50...** ఈ రెండు మెట్రో ప్రాజెక్టులూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల 50:50 వాటా భాగస్వామ్యంతో అమలవుతాయి. కేంద్ర నగరాభివృద్ధి మిషన్ కింద ముందుగానే ఆమోదం పొందిన ఈ ప్రాజెక్టులకు ఇప్పుడు కార్యరూపం ఏర్పడనుంది.

## తిరుమల భక్తులకు ముఖ్య గమనిక..
## అందుబాటులోకి శ్రీవారి మొబైల్స్.. దక్కించుకోండిలా..!!

**ఈ-వేలంలో వీటిలో కార్బన్, ఎల్ వై ఎఫ్, నోకియా, శాంసంగ్, లావా, ఐటెల్, లెనోవా, ఫిలిప్స్, ఎల్.జి.సాంసుయ్, ఒప్పో, పోకో, ఏసర్, పానా సోనిక్, హానర్, వన్ ప్లస్, బ్లాక్ బెర్రీ, జియోనీ, మైక్రో సాఫ్ట్ , ఆసస్ , కూల్ పాడ్, హెచ్.టి.సి, మోటోరోలా, టెక్నో, ఇంఫినిక్స్, రియల్ మీ, హువాయ్, సెల్కాన్, వినో, మైక్రో మాక్స్ మరియు ఇతర మొబైల్ ఫోన్లు EA ID Nos. 25180, 25181, 25182, 25183 ఆన్ లైన్ లో ఈ వేలం వేయనున్నారు' ఈ మేరకు టీటీడీ వివరాలు వెల్లడించింది. మరిన్ని వివరాల కోసం టీటీడీ వెబ్‌సైట్‌ను సందర్శించవచ్చు.**



తిరుమల వెంకన్న భక్తులకు ఇది ఒక రకమైన శుభవార్త అనే చెప్పాలి. ఎందుకంటే.. శ్రీవారి మొబైల్‌ఫోన్స్ దక్కించుకునే అద్భుతమైన అవకాశాన్ని కల్పిస్తోంది టీటీడీ. అదేంటని ఆశ్చర్యపోతున్నారా..? తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయం, ఇతర అనుబంధ ఆలయాల్లో స్వామివారికి భక్తులు కానుకలుగ ఆసమర్పించిన మొబైల్ ఫోన్లను భక్తుల కోసం వేలం వేయనున్నారు. ఆగష్టు 04వ తేదీ నుండి 05వ తేదీ వరకు టీటీడీలో ఆన్ లైన్ ద్వారా ఈ మొబైల్ ఫోన్లను ఈ వేలం (ఆన్ లైన్) వేయనున్నారు. ఇందులో ఉపయోగించినవి, పాక్షికంగా దెబ్బతిన్న (73) లాట్ల మొబైల్ ఫోన్లను విక్రయించనున్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఈ-ప్రొక్యూర్‌మెంట్ పోర్టల్ ద్వారా టీటీడీ మొబైల్ ఫోన్లను ఈ-వేలానికి ఉంచనుంది.. ఈ-వేలంలో వీటిలో కార్బన్, ఎల్ వై ఎఫ్, నోకియా, శాంసంగ్, లావా, ఐటెల్, లెనోవా, ఫిలిప్స్, ఎల్.జి.సాంసుయ్, ఒప్పో, పోకో, ఏసర్, పానా సోనిక్, హానర్, వన్ ప్లస్, బ్లాక్ బెర్రీ, జియోనీ, మైక్రో సాఫ్ట్ , ఆసస్ , కూల్ పాడ్, హెచ్.టి.సి, మోటోరోలా, టెక్నో, ఇంఫినిక్స్, రియల్ మీ, హువాయ్, సెల్కాన్, వినో, మైక్రో మాక్స్ మరియు ఇతర మొబైల్ ఫోన్లు EA ID Nos. 25180, 25181, 25182, 25183 ఆన్ లైన్ లో ఈ వేలం వేయనున్నారు' ఈ మేరకు టీటీడీ వివరాలు వెల్లడించింది. మరిన్ని వివరాల కోసం టీటీడీ వెబ్‌సైట్‌ను సందర్శించవచ్చు. ఆసక్తి ఉన్నవారు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఈ %-% కొనుగోలు పోర్టల్ లో రిజిస్టర్ అయిన బిడ్డర్లు వేలంలో పాల్గొనడానికి అర్హులు. ఈ వేలానికి సంబంధించి ఇతర వివరాలకు స్థానిక జనరల్ మేనేజర్ ( వేలములు) / ఏఈవో ( వేలములు), టీటీడీ, హరేకృష్ణ మార్గ్, తిరుపతిలో https://konugolu.ap.gov.in లేదా టీటీడీ వెబ్ సైట్ www.tirumala.org లేదా 0877 - 2264429 ఫోన్ నెంబర్ ద్వారా గాని సంప్రదించగలరు' అని టీటీడీ ఒక ప్రకటనలో తెలిపింది.

## ఆ గ్రామం ఓ రంగస్థలం.. కళాకారులకు పుట్టినిల్లు..

### వేషాలు వేసి అమ్మవారి మొక్కులు తీర్చుకునే గ్రామస్తులు

**మీరు ఎప్పుడైనా, ఎక్కడైనా అమ్మవార్లకు మొక్కుకుంటే ఏ కోడినో..మేకనో..కొబ్బరికాయ కొట్టడం మొక్కుకోవడం సర్వసాధారణం. కానీ అవేవీ కాకుండా వాటన్నిటికీ భిన్నంగా ఆ గ్రామంలో అమ్మవారికి మాత్రం ప్రతి ఏడాది ఆషాడ మాసంలో జరిగే జాతరలో వేషాలు వేసి మొక్కులు చెల్లించుకుంటారు. ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా మోదుకొండమ్మ అమ్మవారి జాతరలో వింతగా అమ్మవారికి మొక్కులు చెల్లించుకోవడం ఆ ఊరి ఆచారం..**



ఏదో ఒక వేషధారణ వేస్తూ అమ్మవారికి మొక్కులు చెల్లించుకోవడం ఆ ఊరి ఆచారం. వివిధ దేశాల్లో స్థిరపడిన వారు, ఎన్నారైలు, ఉద్యోగులు వ్యాపారవేత్తలు, రైతులు సైతం మొక్కుగా మోదుకొండమ్మ తల్లి జాతరలో పాల్గొని వేషధారణ వేసి మొక్కును చెల్లించుకుంటారు. ఇదంతా ఆ గ్రామంలోని కళాకారులు తప్ప వేరే ప్రాంతం నుంచి కళాకారులు ఉండక పోవడం ఒక విశేషం. ఇదంతా ఎక్కడ అంటే.. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో.. జిల్లాలోని కోరుకొండ మండలం శ్రీరంగపట్నం గ్రామం కళాకారులకు నిలయం. ఇక్కడ వేషం వేయనిదే జాతర జరగదు. ఇంటికి ఒక్కరు చొప్పున ప్రతి ఏటా వేషాలు వేయడం ఆనవాయితీ.. గ్రామ ఆచార కట్టుబాట్లు ప్రకారం ఆ గ్రామంలోని వ్యక్తి మాత్రమే వేషం వేయాలి. వేరే ఒకరి కోసం అయినా సరే ఆ గ్రామంలోని బంధువు అయిన వారు మాత్రమే వేషం వేసేందుకు ఇక్కడ కట్టుబాట్లు ఉంటాయి.. అయితే మోదు కొండమ్మ తల్లి జాతర మహోత్సవంలో తెలంగాణలో బోనాలు సమర్పించిన తరహాలో జరగడం ఇక్కడ విశేషం. తొలుత అమ్మవారికి భక్తి శ్రద్దలతో గ్రామ ఆడపడుచులు బోనాలు 2000 మంది పైగా అమ్మవారికి సమర్పిస్తారు.. అనంతరం వారం రోజులు పాటు సాగే జాతర మహోత్సవంలో వివిధ కార్యక్రమాలు చేస్తుంటారు. జాతర ముగింపు రోజున గ్రామంలో ఉన్నా కుటుంబ సభ్యుల్లో ఇంటికొకరు చొప్పున ఒక్కరైనా వేషదారణ వేసి అలరించుకుంటారు. గ్రామ కట్టుబాట్లు ప్రకారం ఆనవాయితీగా ఈ ఆచారం వస్తుందట. గ్రామంలో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని, ఉద్యోగం, విద్య, ఆరోగ్య సమస్యలు పై వివిధ రకాల అవసరాలపై అమ్మవారికి మొక్కుకున్న మొక్కులను వేషాల రూపంలో వేషధారణ వేసి గ్రామ పురవీధుల్లో డిజె సాంగ్ లతో కేరింతలతో తిరుగుతారు. కళాకారులకు నిలయంగా ఉన్న శ్రీరంగ పట్నం గ్రామంలో రంగస్థలాన్ని తలపించేలా సుమారు 450 కి పైగా మంది వేషధారణ వేసి విభిన్న పాత్రలతో అలరిస్తారు. అందుకే కళాకారుల నిలయంగా ఆ గ్రామాన్ని పిలుస్తారు. ఏ ఒక్కరూ ఎటువంటి లాభోపేక్ష ఆశించకుండా అమ్మవారి జాతరలో తాము మొక్కు మొక్కుకోకపోయినా వేషం వేస్తూ అమ్మవారి జాతరలో అలరిస్తారు. గ్రామంలో ఏ సమస్య వచ్చినా అమ్మవారికి చెప్పుకుంటామని, కోరిన కోరికలను తీర్చే కొంగుబంగారమే మా ఊరు ఇలవేల్పుగా అమ్మవారు ఉన్నారని అందుకే ప్రతి ఏడాది జాతరలో మా గ్రామం నుండే వేషాలు వేస్తామని గ్రామస్తులు చెబుతున్నారు. ఎటువంటి సంఘటనలు జరుగకుండా పోలీసులు, విద్యుత్ శాఖ, రెవెన్యూ అధికారులతో మమేకమై మోదు కొండమ్మ జాతరని ఏటా నిర్వహిస్తామని, అనంతరం అమ్మవారి ఆలయం వద్ద నిప్పుల గుండం తొక్కి జాతర కార్యక్రమాన్ని పూర్తి చేస్తామని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

# ఒక్క పథకం అనేక విప్లవాత్మక మార్పులకు కారణమైంది

**హైదరాబాద్:** ఒక సంక్షేమ పథకం అనేక విప్లవాత్మక మార్పులకు కారణమైందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ఈ మేరకు ఆయన 'ఎక్స్'లో పోస్టు చేశారు. ఆర్టీసీలో ఉచిత ప్రయాణం ఆడబిడ్డలకు ఆర్థిక భారాన్ని తగ్గించిందన్నారు. ఆరోగ్య రక్షణకు ఆసరాగా నిలిచిందని పేర్కొన్నారు. ఒక్క పథకం వల్ల ఆర్టీసీ సంస్థ అప్పుల నుంచి గట్టెక్కిందని తెలిపారు. 200 కోట్ల జీరో టికెట్లతో సరికొత్త రికార్డుకు చేరుకుందని వివరించారు. ఆర్టీసీకి ప్రాణం పోసిన ప్రతి ఉద్యోగి, సిబ్బంది, కార్మికులకు సీఎం శుభాకాంక్షలు



తెలిపారు. సంస్థ యాజమాన్యానికి, మంత్రి పొన్నం ప్రభాకర్‌కు అభినందనలు తెలిపారు. "ఈ ఒక్క పథకం వల్ల ఆర్టీసీలో ఆడబిడ్డల ఆక్యుపెన్సీ 35 నుంచి 60 శాతానికి పెరిగింది. ప్రజాపాలన ప్రారంభమయ్యే నాటికి ..ఇక ఆర్టీసీ కథ కంచికే అన్నట్లుగా పరిస్థితి ఉండేది. పేదవాడి ప్రగతి రథ చక్రం ఇక చరిత్ర పుటల్లోకి జారిపోతుందనే విధంగా ఉండేది. అక్కడ నుంచి మొదలైన ప్రయాణం నేడు 200 కోట్ల జీరో టికెట్లతో ఆడబిడ్డలకు సాయం చేసింది" అని రేవంత్‌రెడ్డి తెలిపారు

## జిల్లా మహాసభలను జయప్రదం చేయండి

**సిపిఐ జిల్లా కార్యదర్శి బి. గిడ్డయ్య**

**ఆలూరు జూలై 12 సూర్య న్యూస్ :** పట్టణంలో ప్రభుత్వ అతిథి గృహం నందు జిల్లా మహాసభ ఆహ్వాన సంఘం పోస్టర్లను విడుదల చేయడం జరిగింది అత్యంత



ప్రతిష్టాత్మకంగా కర్నూలు నగరంలో సిపిఐ 24వ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని అత్యంత వెనుకబడిన ప్రాంతమైనటువంటి ఆలూరు నియోజకవర్గం లో వేదావతి ప్రాజెక్టును పూర్తిచేయాలని ఆలూరు ప్రాంతంలో జింకల పార్కును ఏర్పాటు చేయాలని నగర డోన రిజర్వాయర్ పూర్తిచేయాలని జిల్లాలో అనేక సమస్యలు నెలకొన్నప్పటికీ జిల్లాపై రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం చేస్తుంది ఆర్డీఎస్ కుడి కాలువ గుండ్రేవుల ప్రాజెక్టు జిల్లాలో తాగునీటి సమస్య తీవ్రంగా ఉంది అనేక సమస్యలు ఉన్నప్పటికీ ఎమ్మెల్యేలు గానీ ఇన్చార్జిలు కానీ పట్టించుకోకున్నట్ల నిర్లక్ష్యం వహిస్తున్నారు అదేవిధంగా 2018 సంవత్సరంలో హత్తిబెళగల్ గ్రామంలో క్వారీ పేలి కార్మికులు మృతి జరిగింది అయినప్పటికీ ప్రభుత్వం రీఓపెనింగ్ చేయమని జీవోలు ఇవ్వడం ప్రజల ప్రాణాలతో చలగాటమాడుతున్నటువంటి క్వారీని తక్షణమే రద్దుచెయ్యాలని లేని పక్షంలో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కె. భూపేష్ గారు సిపిఐ మండల కార్యదర్శి రామాంజనేయులు సహాయ కార్యదర్శి ఎస్.ఎస్. బాషా ఏఐటియుసి తాలూకా కార్యదర్శి రంగన్న రైతు సంఘం అధ్యక్ష కార్యదర్శులు చంద్రకాంత్ రెడ్డి చాపల గోపాల్ సిద్దేశ్వర కాలనీ కార్యదర్శి. సిద్ధి లింగ. పెద్ద హాతురు కార్యదర్శి కె. రాముడు. రాజు శివ గోవిందప్ప బి నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

### సైబర్ మోసాల పట్ల ప్రజల...

## అప్రమత్తంగా ఉండాలి : ఎస్ ఐ అనిల్ కుమార్

**తెలియని ఏపీకే ఫైల్‌లను డౌన్‌లోడ్ చేయవద్దు**

**ఎన్టీఆర్ బ్యూరో జూలై 24 సూర్య న్యూస్:** జిల్లా లోని వీరులపాడు మండల పరిసర గ్రామాల ప్రజలకు స్థానిక సబ్-ఇన్‌స్పెక్టర్ అనిల్ కుమార్ ఒక ముఖ్యమైన విజ్ఞప్తి చేశారు



సైబర్ నేరగాళ్లు కొత్తగా ప్రజలను మోసగించడానికి (ఆండ్రాయిడ్ ప్యాకేజ్ కిట్) ఫైల్‌లను ఉపయోగిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. ఎస్.ఐ. అనిల్ తెలిపిన వివరాల ప్రకారం, సైబర్ నేరగాళు వాట్సాప్ గ్రూపుల్లో నకిలీ ఏపీకే యాప్‌ల ను పంపుతున్నారు. తల్లికి వందనం లేదా అన్నదాత సుఖీభవ వంటి ఆకర్షణీయమైన పేర్లతో ఈ యాప్‌లను ప్రచారం చేస్తున్నారు ప్రజలు ఈ సందేశాలను నిజమని నమ్మి, వాటిని డౌన్‌లోడ్ చేసుకుంటున్నారు. ఈ ఏపీకే ఫైల్‌లను డౌన్‌లోడ్ చేయడం ద్వారా మీ మొబైల్ ఫోన్‌లోకి మాల్‌వేర్ (%ఘ్కీశ్రీఞతీవ%) లేదా వైరస్‌లు ప్రవేశించే ప్రమాదం ఉంది ఈ మాల్‌వేర్ మీ వ్యక్తిగత సమాచారం, బ్యాంకింగ్ వివరాలు, పాస్‌వర్డ్‌లు మరియు ఇతర సున్నితమైన డేటాను దొంగిలించవచ్చు అంతేకాకుండా, మీ ఫోన్‌ను నియంత్రించి ఆర్థిక నేరాలకు పాల్పడే అవకాశం కూడా ఉంది తెలిపారుఎస్.ఐ. అనిల్ కుమార్ ప్రజలకు ఈ క్రింది సూచనలు చేశారు.

**తెలియని ఏపీకే ఫైల్‌లను డౌన్‌లోడ్ చేయవద్దు:** మీకు తెలియని సోషల్ మీడియా నుండి వచ్చే ఏపీకే ఫైల్‌లను లేదా అనుమానాస్పద లింక్‌లను ఎట్టిపరిస్థితుల్లోనూ క్లిక్ చేయవద్దు యాప్‌లను డౌన్‌లోడ్ చేసుకోవడానికి గూగుల్ ప్లే స్టోర్ (Google Play Store) వంటి అధికారిక యాప్ స్టోర్‌లను మాత్రమే ఉపయోగించండి మీ వాట్సాప్ గ్రూపుల్లో వచ్చే అనుమానాస్పద లింక్‌లు లేదా ఫైల్‌ల పట్ల జాగ్రత్తగా ఉండండి. వాటిని షేర్ చేయకుండా వెంటనే తొలగించండి మీకు తెలియని నంబర్ల నుండి వచ్చే సందేశాలకు స్పందించవద్దుసైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, మీ వ్యక్తిగత మరియు ఆర్థిక భద్రతను కాపాడుకోవాలని ఎస్.ఐ. ప్రజలను కోరారు. ఏదైనా అనుమానం వస్తే వెంటనే దగ్గరలోని పోలీస్ స్టేషన్ ను సంప్రదించాలని లేదా సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ కు (1930) కాల్ చేయాలని ఆయన సూచించారు.

### రజాపురం గురుకుల పాఠశాలకు

## స్పీకర్స్ బహూకరణ

**సామాజిక సేవ లో జయన్న సేవలు అమోఘం**

**గుంతకల్లు జూలై 24 సూర్య న్యూస్ :** పట్టణంలో స్థానిక యువశక్తి కంప్యూటర్ శిక్షణ సంస్థ డైరెక్టర్ టి.జయన్న రజాపురం గురుకుల పాఠశాల కు మెగా పేరెంట్స్ టీచర్స్




మీటింగు కు ముఖ్య అతిథిగా హాజరైన సందర్భంగా పాఠశాలకు స్పీకర్స్ బహూకరిస్తాను అని చెప్పారు. గురుకుల పాఠశాల ను సందర్శించి స్పీకర్స్ ను ప్రిన్సిపాల్ నాగజ్యోతి చేతులు మీదుగా అధ్యాపకులు విద్యార్థులు సమక్షంలో బహూకరించారు. ఇంత త్వరగా అడిగిన వెంటనే స్పీకర్స్ బహూకరించినందుకు ప్రిన్సిపాల్ మరియు అధ్యాపకులు ఆనందం వ్యక్తం చేశారు. అనంతరం సంస్థ డైరెక్టర్ టి.జయన్న మాట్లాడుతూ యవత లో సామాజిక నైపుణ్యాలను పెంపొందించుకోవడానికి అనేక కార్యక్రమాలు నిర్వహిస్తూ నిరుద్యోగులకు, విద్యార్థులకు సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిస్తూ ముందుకు వెళుతున్నామని అదేవిధంగా సామాజిక సేవా కార్యక్రమాలు విస్తృతంగా చేస్తున్నందుకు సేవారత్న పురస్కారం కూడా లభించినట్లు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో సంస్థ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలలో మల్టీపర్పస్ హాల్ నిర్మాణానికి అల్ట్రాటెక్ సిమెంట్స్ సాయం

**జగ్గయ్యపేట జూలై 24 సూర్య న్యూస్:** స్థానిక డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలో అల్ట్రాటెక్ సిమెంట్ ఫ్యాక్టరీ సిఎస్ఆర్ (సామాజిక బాధ్యత) పథకం ద్వారా



రూ 15,88,000 వ్యయంతో నిర్మించిన మల్టీపర్పస్ హాల్‌ను ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) గురువారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అల్ట్రాటెక్ మ్యానుఫ్యాక్చరింగ్ సౌత్ సీఓవో అనిల్ బజాజ్ ,యూనిట్ హెడ్ శివరాజ్ వరదరాజన్, కుమార్, యువ నాయకులు శ్రీరాం చినబాబు పాల్గొన్నారు. ఎమ్మెల్యే తాతయ్య మాట్లాడుతూ గురుకుల పాఠశాల సందర్శన సందర్భంగా పిల్లల అవసరాలను గుర్తించి అల్ట్రాటెక్ సంస్థను మల్టీపర్పస్ హాల్ నిర్మాణానికి కోరగా, వెంటనే స్పందించి నిధులు మంజూరు చేయడం ఎంతో అభినందనీయమని,హాల్ను నిర్మించి ఇచ్చినందుకు అల్ట్రా టెక్ సంస్థకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు మరియు అల్ట్రాటెక్ యూనిట్ సిబ్బంది పాఠశాల అధ్యాపక బృందం పాల్గొన్నారు.

# బాబువి అన్నీ మోసపూరితమైన హామీలే...

**ఎమ్మెల్యే ఆకేపాటి,మాజీ ఎమ్మెల్యే కొరముట్ల**

**రైల్వే కోడూరు జూలై 24 సూర్య న్యూస్:** మండల పరిధిలోని కోర్లకుంట గ్రామం నందు మండల కన్వీనర్ వత్తలూరు సాయి కిషోర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన రీకాలింగ్ చంద్రబాబుస్ మేనిఫెస్టో బాబు షూరిటీ మోసం గ్యారెంటీ అనే కార్యక్రమానికి వైయస్సార్సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి నియోజకవర్గ ఇన్చార్జ్ మాజీ శాసనసభ్యులు కోరముట్ల శ్రీనివాసులు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అన్నమయ్య జిల్లా అధ్యక్షులు రాజంపేట శాసనసభ్యులు ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి రాజంపేట పార్లమెంట్ పరిశీలకులు కడప మేయర్ సురేష్ బాబు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా రైల్వే కోడూరు శాసనసభ్యులు రాష్ట్ర అధికార ప్రతినిధి వైసిపి నియోజకవర్గ ఇన్చార్జ్ కొరముట్ల శ్రీనివాసులు మాట్లాడుతూప్రతి గ్రామంలో ఉన్న వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు అందరూ కలిసి గత ఎన్నికల్లో అపద్దపు హామీలతో గద్దెనెక్కిన చంద్రబాబు నాయుడు ఈ కూటమి ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ 13 నెలల కాలంగా ప్రజలకు ఎంత మోసం చేశాడో ఎలా మోసం చేశాడో ప్రజల వద్దకు వెళ్లి క్యూ ఆర్ కోడ్ ను వాళ్ళ దగ్గర స్కాన్ చేయిస్తే చంద్రబాబు ప్రజలను ఎంత మోసం





చేసాడో ఎలా మభ్యపెడుతున్నాడో దీని ద్వారా తెలుస్తుంది అని వారికి తెలియచేయాలనీ వారు అన్నారు. ఇటువంటి బృహత్తురా కార్యక్రమాలకు రాబోయే రోజుల్లో ప్రతి ఒక్కరు సిద్ధంగా ఉండాలని కార్యకర్తలకు తాము అండగా ఉంటామని ఎక్కడా ఎవరు ఆధైర్యపడవద్దు అని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో పుల్లంపేట ఎంపీపీ ముద్దా బాబుల్ రెడ్డి, చిట్వేల్ మండల కన్వినర్ చెవ్వు శ్రీనివాసులు రెడ్డి, వైస్సార్సీపీ అన్నమయ్య జిల్లా ఉపాధ్యక్షుడు కృష్ణ రెడ్డి, రాయలసీమ జోన్ బూత్ కమిటీ అధ్యక్షుడు భరత్ కుమార్ రెడ్డి, జిల్లా యువజన విభాగం అధ్యక్షులు శివారెడ్డి, సర్పంచులు సంఘం అధ్యక్షులు పోలి పాపిరెడ్డి, జరుగునారాయణరెడ్డి, ఈశ్వరయ్య, రఫీ రెడ్డి జై పాల్ రెడ్డి, నరేంద్ర, వర్మ పాపిరెడ్డి, ఎంపీటీసీ దుర్గా ప్రసాద్, గిరి,బండారు మల్లికార్జున, రోహిణి కుమార్ రెడ్డి,అక్కిరెడ్డి, మధుసూదన్ రెడ్డి, మండల కో ఆప్షన్ సభ్యులు మౌలానా, ఎక్స్ ఎంపీపీ రామకృష్ణ, ఎక్స్ సర్పంచ్ రమేష్ రెడ్డి, ఎన్నారై కువైట్ నాయకులు విపి రామచంద్రారెడ్డి మండల వ్యాప్తంగా వైస్సార్సీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రైతుల బాధలు పట్టని కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలు

**కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి తులసి రెడ్డి**

**వేంపల్లె జూలై 24 సూర్య న్యూస్ :** కేంద్రం లోని మోడీ ప్రభుత్వానికి, రాష్ట్రం లోని చంద్ర బాబు ప్రభుత్వానికి రైతుల బాధలు ఏ మాత్రం పట్టడం లేదని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య




అధికార ప్రతినిధి డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి ఆవేదన వ్యక్తంచేశారు. గురువారం వేంపల్లి లో మీడియా సమావేశం మాట్లాడుతూ ప్రస్తుతం రైతులు తీవ్ర ఇబ్బందుల్లో ఉన్నారన్నారు. మిర్చి, పొగాకు, మామిడి, చీనీ, పసుపు ఇలా ఏ పంటకు గిట్టుబాటు ధర లభించడం లేదు. అసలు కొనేవారు లేరు. పంటల బీమా ప్రీమియం పెంచారు. పంటల బీమా పథకం అమలు కావడం లేదు. ఇన్పుట్ సబ్సిడీ అందడం లేదు. యూరియా కొరత తీవ్రంగా ఉంది. కాంప్లెస్ ఎరువుల ధరలు అమాంతంగా పెరిగాయి. అన్న దాత సుఖీ భవ పథకం కింద ప్రతి ఏటా ప్రతి రైతుకూ రూ 20,000 ఆర్థిక సహాయం చేస్తామని కూటమి పార్టీలు ఎన్నికల మ్యానిఫెస్టోలో పేర్కొన్నాయి. అధికారంలోకి వచ్చి 14 నెలలయింది. ఇప్పటివరకు 20 పైసల సాయం కూడా చేయలేదని మండిపడ్డారు. కేంద్ర ప్రభుత్వం 15 వ ఆర్థిక సంఘం నిధులు గత సెప్టెంబర్ నెలలో రూ 989 కోట్లు, డిసెంబర్ లో రూ 1121 కోట్లు రాష్ట్ర ప్రభుత్వానికి విడుదల చేసింది. 10 రోజుల్లో ఆ నిధులను రాష్ట్ర ప్రభుత్వం స్థానిక ప్రభుత్వాలకు విడుదల చేయాలి. కానీ 9 నెలలైనా కూటమి ప్రభుత్వం స్థానిక ప్రభుత్వాలకు విడుదల చేయలేదని విమర్శించారు. పెండింగ్ బకాయిలతో సహా అన్న దాత సుఖీ భవ పథకం నిధులు వెంటనే విడుదల చేయాలని , పెంచిన రసాయన ఎరువుల ధరలు వెంటనే తగ్గించి యూరియా కొరత లేకుండా చూడాలని , కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన 15 వ ఆర్థిక సంఘం నిధుల ను వెంటనే రాష్ట్ర ప్రభుత్వం స్థానిక ప్రభుత్వాలకు విడుదల చేయాలని కోరుతూ కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేస్తోందని తులసిరెడ్డి పేర్కొన్నారు.


### సుపరిపాలనలో ఇంటింటా సంక్షేమం పల్లెపల్లెన

## ప్రగతి చేసి చూపిస్తాం

**: మండల టిడిపి సీనియర్ నాయకులు**

**దేవనకొండ జూలై 24 సూర్య న్యూస్:** నియోజకవర్గం ప్రోగ్రాం కోఆర్డినేటర్లు ఎంపీ.బస్తిపాటి నాగరాజు, ఏపీఎస్ ఆర్టీసీ రాయలసీమ రీజినల్ బోర్డు చైర్మన్ పూల






నాగరాజు ఆదేశాల మేరకు మండల పరిధిలోని పల్లెదొడ్డి, గద్దెరాళ్ల, కె.వెంకటాపురం, బుర్రకుంట గ్రామాల నందు క్లస్టర్ ఇంచార్జి బండిగింజల రంగన్న, వెంకట స్వామి గౌడ్ ల ఆధ్వర్యంలో బూత్ ఇన్చార్జిలకు 262, 263, 277, 278 బూత్ యాప్ గురించి వివరించారు. అలాగే డోర్ టూ డోర్ ప్రోగ్రామ్ వెళ్లి సంక్షేమ పథకాలు గురించి ప్రజలకు తెలియజేశారు. ఈ సందర్భంగా గదేరాళ్ల గ్రామంలో మారెమ్మ అవ్వకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమం లో దేవనకొండ మండల సీనియర్ నాయకులు మలకన్న, ఈదుల దేవరబండ సుభాన్, వెలమకూరు భాస్కర్, నాగేష్ రావు, చిన్నా రాముడు, వెంకట్ రెడ్డి, అలారు దిన్నె సుధాకర్, గ్రామస్తులు మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రక్త దాన శిబిరం విజయవంతం చేయండి..

**ఎం.పి.డి. ఓ రాజమనోహర్**

**తాళ్ళపూడి జూలై 24 సూర్య న్యూస్ :** ఈ నెల 30వ తేదీన మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో శర్వాణి హై స్కూల్ ఆవరణ లో మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం






జరిగినదని కావున యువతీ యువకులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎంపీడీవో రాజు మనోహర్ కోరారు. ఆయన మాట్లాడుతూ ఆపదలో ఉన్నవారికి గర్భిణీ స్త్రీలకు యాక్సిడెంట్ బాధితులకు అందరికీ 365 రోజులు మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ వారి ఆధ్వర్యంలో రక్తం అందించడం జరుగుతుందని కావున ఈనెల 30వ తారీఖున జరిగే కార్యక్రమంలో రక్తం అందించి నట్లయితే రానున్న సంవత్సరాంతకాలం రక్తం పొందే అవకాశం ఉంది అని కావున ప్రతి యువతీ యువకులు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. జిల్లా రక్త నిధి డైరెక్టర్ జోడాల మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండి 50 కిలోల బరువు ఉన్న ప్రతి యువతీ యువకులు వచ్చి రక్తదానం చేయవచ్చు అని సంవత్సరానికి నాలుగు సార్లు రక్తదానం చేయడం ద్వారా మన ఆరోగ్యాన్ని మెరుగుపరుచుకోవచ్చని అన్నారు. మీ రక్త అవసరత కొరకు మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ గోపాలపురం వారిని ఎల్లప్పుడూ సంప్రదించవచ్చు అని అన్నారు. ఈ కార్యక్రమం లో మండల రక్త నిధి డైరెక్టర్ నెల్లి చంద్ర శేఖర్, మాజీ అధ్యక్షులు కృపా , కార్యాలయ సిబ్బంది లక్ష్మీ మంగతాయారు, సెక్రటరీలు సువర్చల, నాగంజనేయులు,అనిల్, విజయ్ , ఆర్.డబ్ల్యూ.ఎస్. ఏ.ఈ బంగారయ్య పాల్గొన్నారు.

## న్యాయవాదుల నూతన కమిటీ ఎన్నిక

**అధ్యక్షులుగా జెట్టప్ప గారి వీరేష్**

**ఆలూరు జూలై 24 సూర్య న్యూస్ :** పట్టణంలోని స్థానిక ప్రభుత్వ అతిథి గృహం నందు న్యాయవాదుల ఐలు జిల్లాకమిటి సభ్యులు రంగప్ప అధ్యక్షతన న్యాయవాదుల సమావేశం




జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా న్యాయవాదుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు కుమార్ పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ న్యాయవాదుల సమస్యల పరిష్కా రానికి, న్యాయవాదుల రక్షణకు చట్టం చేయాలనీ, చట్టం సాధిం చడానికి వివిధ రూపలలో పోరా టం చేస్తుందన్నారు. అనంతరం అల్ ఇండియా లాయర్స్ యూని యన్ నూతన అధ్యక్షులుగా వీరేష్, ప్రధాన కార్యదర్శి గా షాకీర్, ఉపాధ్యక్షులుగా చాంద్ బాషా, సహాయ కార్యదర్శి గా కృష్ణ, కోశాధికారి గా ప్రసాద్ రావు, కమిటీ సభ్యులు గా రంగప్ప, మల్లేష్, అంజి లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్బంగా అధ్యక్ష, కార్యదర్శులు మాట్లాడుతూ న్యాయవాదుల, ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. జిల్లా నాయకులు షాంసన్, న్యాయవిద్యార్థులు పాల్గొన్నారు.

# శ్రావణం... శుభప్రదం... ముహూర్తాలకు వేళాయె...

**నేటి నుంచి శ్రావణమాసం..మోగునున్న కళ్యాణ వీణ**

**నంద్యాల జూలై 24 సూర్య న్యూస్ :** హిందూ సంస్కృతి సంప్రదాయాల్లో శ్రావణ మాసానికి అత్యంత ప్రాధాన్యత ఉంది. అందుకే ఈ మాసాన్ని శుభాలు, పండుగల మాసం అని అంటారు. ఈ నెలలో అన్ని రోజులు శుభకరమే. నీ మాసం అంతా ప్రతి ఇల్లు నిత్య పూజలతో అలరారుతుంది. ఆలయాలన్నీ భక్తులతో కిక్కిర్చి పోతాయి. ఈనెల 25వ తేదీ (శుక్రవారం) నుంచి శ్రావణమాసం ప్రారంభం కానున్నది. మహావిష్ణువు జన్మ నక్షత్రమైన శ్రావణ నక్షత్రంలో వచ్చినందున ఈ మాసానికి శ్రావణమాసం అని పేరు. మహాలక్ష్మికి ఎంతో ప్రీతికరమైన మాసం. మహిళలు వ్రతాలు,నోములు ఆచరిస్తుంటే మరోవైపు వివాహ, గృహప్రవేశాలు, పెద్దల శుభకార్యాలు చేపట్టమన్నారు. ప్రతి ఇల్లు మామిడి తోరణాలు, గడపకు పసుపు కుంకుమలు, ముత్తదువ తాంబూలాలు, వాయినాలు, వేడుకలతో కలకలాడే నెల ఇది. తోబుట్టువులకు పవిత్రమైన బంధాన్ని తెలుపుతూ చేతికి రక్షణ కట్టే రాఖీ పౌర్ణమి శ్రావణమాసంలోనే రానున్నది. సకల విద్యాలకు మూలమైన ఐగ్రీవ జయంతి శ్రావణ పౌర్ణమి రోజు వస్తుంది. శ్రావణ బహుళ అష్టమి





రోజున ఇంటికి శ్రీకృష్ణుడు వస్తాడని నానుడి. ఇలా అనేక శుభ ముహూర్తాలతో పాటు పర్వదినాలకు నెలవు.

**ముహూర్తాలు ఇలా..** శ్రావణమాసం శుక్రవారం నుంచి ప్రారంభమవుతున్న.. ఈనెల 26 నుంచి వివాహ ముహూర్తాలు ఉన్నాయి. శ్రావణమాసం ఆగస్టు 23 తో ముగియనున్నది. కానీ అమావాస్యమందు ఆగస్టు 18 వరకే శుభకార్యాలకు అనువుగా ఉంటుందని పండితులు తెలుపుతున్నారు. ఈనెల 26, 29, 30, 31, ఆగస్టు 1,3,6,7,8,9,10, 13,14,17,18 తేదీల్లో వివాహ ముహూర్తాలు ఉన్నాయి. నీ చేతిలో ఇప్పటికే మన జిల్లాల వారు మహానందిలో వివాహాలు చేసుకునేందుకు కళ్యాణ్ మండపాలు, వసతి గృహాలను బుక్ చేసుకున్నారు. మహానంది తో పాటు ఉమ్మడి జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రాల్లో వివాహాలు చేసుకోనున్నారు.

**శ్రావణమాసం పూజలకు విశేష ఫలితం:..** శ్రావణమాసంలో చేసే పూజలకు విశేషమైన ఫలితం ఉంటుంది. మూడు శక్తు లైన మహాగౌరి, మహాలక్ష్మి,మహా సరస్వతిలను ఆరాధించటా నికి, మంగళవారాల్లో మహా గౌరీ వ్రతాలు, శుక్రవారం లో వరలక్ష్మీ వ్రతాలు, శ్రావణ పౌర్ణమి రోజున గాయత్రీ పూజ, నూతన యజ్ఞోపవీధాలు, గాయత్రి జపాలు ఆచరించవలసిన మాసం. శ్రీకృష్ణుడు ఈ మాసంలోనే జన్మించడం విశేషం. శ్రావణ బహుళ అష్టమి రోజున కృష్ణాష్టమి పండుగ చేయడం ద్వారా ప్రతి ఇంటికి శ్రీకృష్ణుడు వస్తాడని నానుడి. ఈ మాసంలో సుబ్రమణ్య స్వామికి ప్రీతికరమైన నాగుల చవితి వ్రతం చాలా విశేషం అని మహానంది దేవస్థానం వేద పండితులు రవిశంకర్ రవధాని అన్నారు.

సూర్య

శుక్రవారం 25 జూలై, 2025

### కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న భీమా పథకాలను

# సద్వినియోగం చేసుకోండి

**మండల రైతులకు అవగాహన కల్పించిన వ్యవసాయ అధికారి మహబూబ్ బాషా**

**యాడికి జులై 24 సూర్య న్యూస్ :** భారత ప్రభుత్వం సరికొత్త పంటల బీమా పథకంగా ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన మరియు పునర్నిర్మించిన వాతావరణ పంటల బీమా అనే రెండు పథకాలను రైతుల మేలు కోసం ప్రవేశపెట్టడం జరిగిందని వ్యవసాయ అధికారి మహబూబ్ బాషా తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ఈనెల 31వ తేదీ లోపు మీరు వేసిన పంటలకు పంట బీమాను తీసుకొని పంట నష్టపోయినప్పుడు ఆర్థికంగా సాయం పొందవచ్చును. రైతుకు ప్రీమియం భారాన్ని అతి తక్కువగా నిర్ణయించడం ఈ పథకంలోని ముఖ్యమైన మార్పు కంది పంటకు ఎకరాకు 80 రూపాయలు, జొన్న పంటకు ఎకరాకు 84 రూపాయలు, మొక్కజొన్న పంటకు ఎకరాకు 132 రూపాయలు, ఆముదం పంటకు ఎకరాకు 80 రూపాయలు, వేరుశనగ పంటకు ఎకరాకు 640 రూపాయలు, పత్తి పంటకు ఎకరాకు 1140 రూపాయలుగా ప్రభుత్వం ప్రీమియం ధరలను నిర్ణయించడం జరిగినది. రైతులెవ్వరు కూడా దళారులను నమ్మి మోసపోకండి. రైతు సేవా కేంద్రంలో సంప్రదించి మీసేవ కేంద్రాలలో గాని, కామన్ సర్వీస్ సెంటర్ లలో కానీ పంటకు భీమా చేయడానికి ప్రీమియం చెల్లించాలి. పంట బీమా చేసుకోవడానికి వెళ్లేటప్పుడు తప్పనిసరిగా రైతు సేవా కేంద్రంలో పంటవేసిన ధృవపత్రం తీసుకోవాలి ఇందు కొరకు రైతు సేవా కేంద్రంలో ఎటువంటి రుసుములు ఇవ్వవలసిన అవసరం లేదు. పంట బీమా కొరకు వెళ్లేటప్పుడు పట్టాదారు పాస్ పుస్తకం, పంట వేసిన ధ్రువపత్రం, ఆధార్, బ్యాంక్ అకౌంట్ తప్పనిసరిగా తీసుకెళ్లాలి. బీమా చెల్లించిన తర్వాత రసీదును తీసుకొని వివరాలను సరిచూసుకోవాలి. కావున రైతు సోదరులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరని తెలియజేశారు.



### రైతులకు ఉచితంగా రాజ్మా విత్తనాలు పంపిణీ...

# దారెలా సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి

**పాడేరు జూలై 24సూర్య న్యూస్:** ముంచంగిపుట్టు మండలం దారెలా పంచాయతీ పరిధిలో గ్రామల్లో రైతులకు ఉచితంగా రాజ్మా విత్తనాలు పంపిణీ చేసి విత్తనాలను ప్రతి రైతు సద్వినియోగం కోవాలని దారెలా సర్పంచ్ పాంగి పాండు రంగ స్వామి కోరారు. దారెలా భరోసా కేంద్రంలో మండల అగ్రికల్చర్ ఆఫీసర్ ఆధ్వర్యంలో రైతులకు రాజ్మా విత్తనాలను పంపిణీ చేశారు. ఈ సందర్బం గా దారేలా సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి మాట్లాడుతూ రైతులకు ఉచిత రాజ్మా పిక్కలు పంపిణీ చేస్తున్నామని దీనిని ప్రతి ఒక్క రైతు సద్వినియోగం చేసుకోవాలని విత్తనాలు కావాలి, ఈ విత్తనాలు కావాలనుకొన్నారు పంచాయతీ రైతు భరోసా కేంద్రంలో పేర్లు నమోదు చేసుకోవాలని, ముఖ్యంగా రైతులు వరి నాటు వేసే ముందు ఆవు మూత్రంతో తయారు చేసిన భీజామృతం లో వరి నాట్లు పిలకలు వెళ్లెవరకూ ముంచి నాటడం ద్వారా వరి నాట్లకు తెగుళ్ల సమస్య ఉండదన్నారు. అలాగే ప్రభుత్వం నిర్వహిస్తున్న పొలంబడి పిలుస్తుంది కార్యక్రమం ద్వారా రైతులు పండించే పంటలకు అవగాహనా పొందే విధంగా చైతన్యం కలిగిస్తున్నారని దీని వల్ల రైతులు అవగాహన చేసుకొని అధిక దిగుబడులు పొందే విధంగా వ్యవసాయం చేస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అగ్రికల్చర్ అధికారి స్థానిక ఎంపీటీసీ పాంగి మల్లికార్జున ఉప సర్పంచ్ మధు, వార్డు మెంబెర్ కేశవ, గణపతి, లోలిత్, సచివాలయం సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు రైతు భరోసా కేంద్రంలో మండల అగ్రికల్చర్ ఆఫిసర్ ఆధ్వర్యంలో దారెలా సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి రైతులకు రాజ్మా విత్తనాలను పంపిణీ చేయడం ఈ సందర్భంగా దారేలా సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి మాట్లాడుతూ రైతులకు ఉచిత రాజ్మా పిక్కలు పంపిణీ చేస్తున్నామని దీనిని ప్రతి ఒక్క రైతు సద్వినియోగం చేసుకోవాలని విత్తనాలు కావాలి అనుకున్నావాలు పంచాయతీ రైతు భరోసా కేంద్రంలో పేర్లు నమోదు చేసుకోవాలని రైతులు వరి నాటు వేసే ముందు ఆవు మూత్రంతో తయారు చేసిన భీజామృతం లో వరి నాట్లు పిలకలు వెళ్లెవరకూ ముంచి నాటడం ద్వారా వరి నాట్లకు తెగుళ్ల ఉధృతం ఉండదన్నారు అలాగే ప్రభుత్వం నిర్వహిస్తున్న పొలం పిలుస్తుంది కార్యక్రమం ద్వారా రైతులకు పండించే పంటలకు అవగాహనా పెరుగుతుందని ప్రజల్లో అవగహన కలుగుతుందని దారెలా సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అగ్రికల్చర్ అధికారి స్థానిక ఎంపీటీసీ పాంగి మల్లికార్జున ఉప సర్పంచ్ మధు, వార్డు మెంబెర్ కేశవ, గణపతి, లోలిత్, సచివాలయం సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు.




### సార్వత్రిక విద్యాపీఠంలో పదో తరగతి, ఇంటర్మీడియట్

# కోర్సులలో జాయిన్ అవ్వండి

**బలిజిపేట ఎంఈవో 1 సామల సింహాచలం**

**పార్వతీపురం మన్యం జూలై 24 సూర్య న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సార్వత్రిక విద్యాపీఠం ఆధ్వర్యంలో దూర విద్యా విధానం ద్వారా అందిస్తున్న పదో తరగతి, ఇంటర్మీడియట్ కోర్సులలో ఈ నెల 30 వ తేదీ లోపు జాయిన్ అయ్యేందుకు దరఖాస్తు చేసుకోవాలని బలిజిపేట మండల విద్యాశాఖ అధికారి 1 సామల సింహాచలం అన్నారు. గురువారం బలిజిపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వద్ద ఇందుకు సంబంధించిన గోడ పత్రికలను పాఠశాల హెచ్ఎం వి వెంకట నాయుడుతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంఈఓ సామల మాట్లాడుతూ పదో తరగతి, ఇంటర్మీడియట్ ఫెయిల్ అయినవారు, అదే విధంగా చదువు మధ్యలో మానివేసిన వారికి ఇది చాలా మంచి అవకాశం అని తెలియజేశారు. దూర విద్యా విధానం ద్వారా ఆయా స్టడీ సెంటర్స్ లో సెలవు దినాల్లో మాత్రమే తరగతులు నిర్వహించబడతాయన్నారు. మహిళలకు, పలు వృత్తి, వ్యాపార రంగాల వారికి, ప్రజా ప్రతినిధులకు, ఉద్యోగుల కు, ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు ఇదొక సదవకాశమని తెలిపారు. ఎస్సీ ఎస్టీ బీసీ, మైనారిటీ వర్గాలకు, దివ్యాంగులకు ఫీజులో రాయితీ కూడా ఉంటుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక విద్యా పీఠం ద్వారా కల్పిస్తున్న ఈ సువర్ణ అవకాశాన్ని అర్హులైన అభ్యర్థులు ఉపయోగించుకోవాలని కోరారు. పూర్తి వివరాలకు ఎంఈవో కార్యాలయాన్ని సంప్రదించవచ్చని పేర్కొన్నారు.



# బిఆర్ఎస్ కార్యాలయంలో ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు

**మిర్యాలగూడ జులై 24 సూర్య న్యూస్ :** పట్టణ లో బి ఆర్ ఎస్ పార్టీ కార్యాలయం నందు మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు ఆధ్వర్యములో బి ఆర్ ఎస్ పార్టీ నియోజకవర్గ శ్రేణులు ఘనంగా బిఆర్ఎస్ వర్కింగ్ అధ్యక్షులు కేటీఆర్ జన్మదిన వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించుకు న్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన భారి కేకును మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయసింహ రెడ్డి, పార్టీ నియోజకవర్గ యువ నాయకులు నల్లమోతు సిద్ధార్థ లు కేక్ కట్ చేసి పార్టీ శ్రేణులకు తినిపించారు. కార్యకర్తలు అందరూ కేటీఆర్ కి జన్మదిన శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్బం గా వారు మాట్లాడుతూ ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని అదేవిధముగా ఆ భగవంతుడు వారి నిండు నూరేళ్ళు ఆయురారోగ్యాలు ప్రసాదించాలని రాబోయే కాలములో తెలంగాణా రాష్ట్ర ప్రజల ఆకాంక్షలను నేరేవేర్చే దాంట్లో ప్రధాన భూమిక పోషించాలని దేవుణ్ణి ప్రార్దించాము అన్నారు. కార్యక్రమములో దుర్గంపూడి నారాయణరెడ్డి, చింతరెడ్డి శ్రీనివాసరెడ్డి, ధనావత్ చిట్టిబాబు నాయక్, బైరం సంపత్, ఎం.డి యూసుఫ్, ఎడవెల్లి శ్రీనివాసరెడ్డి, మగ్దుం భాష, ఇలియాస్, మాజీద్, ధనావత్ బాలాజీ నాయక్, పెద్ది శ్రీనివాస్ గౌడ్, కుందూరు వీర కోటిరెడ్డి, ఆంగోతు హాతిరాం నాయక్, పోకల రాజు, కట్ట మల్లేష్ గౌడ్, రాములు గౌడ్, పిన్నబోయిన శ్రీనివాస్ యాదవ్, బొగ్గు జానయ్య, ఎండి షోయబ్, ఎర్రమళ్ళ దినేష్, ఐల వెంకన్న, పేరాల కృపాకర్రావు, గంధం సైదులు, కొత్త మర్రెడ్డి, శిరసనగండ్ల ఈశ్వర చారి, దైద వెంకటేష్, సాదినేని శ్రీనివాసరావు, పూనాటి లక్ష్మీనారాయణ, అన్నపర్తి గంగాధర్, సంద్యాల శ్రీరామ్ రెడ్డి, తిరందాసు విష్ణు, అంజనరాజు, కనకయ్య, షహనాజ్ బేగం, పెండ్యాల పద్మ, కోదాటి రమ, ధనమ్మ, స్వర్ణలత, బాచి, మీసాల జగదీష్, పీసీకే ప్రసాద్, లాలు అహ్మద్, కొండారపు బ్రదర్స్, నాగేంద్ర చారి, గయాస్, పద్మశెట్టి కోటేశ్వరరావు, చిన్నం రమేష్ బాబు, అంజి, చిన్న, కోలా రామస్వామి, బాలాజీ నాయక్, ముని, బల్లెం అయోధ్య, గంటా శ్రావణ్ రెడ్డి, గంగుల భిక్షం, గోపాలరావు, గౌరీ శ్రీనివాస్, ఎలుగుబెల్లి నాగరాజు, నాగరత్నం, విక్టర్, బారెడ్డి అశోక్ రెడ్డి, సాయన్న, రవీందర్ నాయక్, దుర్గాప్రసాద్, శ్యాంసుందర్ రెడ్డి, లింగరాజు, భీమ్లా నాయక్, జక్కా నాగేశ్వరరావు, ఎర్ర శ్రీను, బాల సత్యనారాయణ, హరిబాబు, ధనావత్ వెంకటేశ్వర్లు నాయక్, రాము, రఫీ బాయ్, చందు యాదవ్, చింటూ, తిరుమలగిరి వజ్రం, నరేష్, కొంచెం రాజ్ కుమార్, శ్రీనాథ్, సాయి, సంతోష్ రెడ్డి, జానకి రెడ్డి, ఏసు, షేక్ ఫయాజ్ తదితరులు పాల్గొన్నారు.






# విద్యార్థులకు బస్సు అదనంగా నడపాలని ఆందోళన


**డివైఎఫ్ఐ, ఏఐఎస్ఎఫ్ స్థానిక సంఘాల ఆధ్వర్యంలో (ఎంఆర్ఓ) ఆఫీస్ ముందు నిరసన**

**దేవనకొండ జూలై 24 సూర్య న్యూస్:** మండల కేంద్రమైన దేవనకొండ కు వివిధ గ్రామాల నుండి విద్యార్థులు చదువుకోవడానికి వస్తున్నారని ఈ తరుణంలో బస్సులలో విపరీతమైన రద్దీ కారణంగా మరో విద్యార్థి బస్సు నడపాలని డివైఎఫ్ఐ, ఏఐఎస్ఎఫ్ సంఘాలు స్థానిక (ఎంఆర్ఓ) ఆఫీస్ ముందర ధర్నా కార్యక్రమం నిర్వహించారు. డివైఎఫ్ఐ మండల ఉపాధ్యక్షులు నాగేంద్ర అలాగే డివైఎఫ్ఐ మండల కార్యదర్శి కె.శ్రీనివాసులు, నాగేంద్ర, ఏఐఎస్ఎఫ్ మండల కార్యదర్శి భాస్కర్ మాట్లాడుతూ వివిధ గ్రామాల నుండి మండల కేంద్రానికి విద్యను అభ్యసించడానికి వచ్చేటువంటి విద్యార్థి విద్యార్థినిలు వీరి రవాణా కొరకు బస్సులు ఆటోలు తదితర సౌకర్యాలను ఉపయోగించుకుంటారని విద్యార్థి విద్యార్థినులకు బస్సుల్లోనూ అదేవిధంగా ఆటోలోనూ ఏమాత్రం రక్షణ లేదని దానికి ఉదాహరణగా మంగళవారం జరిగిన సంఘటన చూడవచ్చని దేవనకొండ నుండి పల్లె దొడ్డి, ఓబులాపురం, మాదాపురం, జిల్లబుడకల గ్రామాలకు వెళ్లే బస్సులో సుమారు 235 మందికి పైగా విద్యార్థులు ఉన్నారని ఈ నేపథ్యంలో బస్సులో తీవ్ర అసౌకర్యంగా ఉండడం అదేవిధంగా కొంతమంది విద్యార్థులు కు ఊపిరాడక తీవ్ర ఇబ్బంది పడి సోమశిల్లి అనారోగ్యానికి గురయ్యారని అన్నారు. అనంతరం (ఆర్ ఐ) కు వినతి పత్రం అందజేశారు. ఈ నేపథ్యంలోనే విద్యార్థినీ విద్యార్థుల కు రక్షణ కొరకు ఎక్కువ మోతాదులో అదనంగా వేయాలని, ఈ రూట్లో మరొక విద్యార్థి బస్సు వేయాలని తమరి ద్వారా ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేస్తూ సంబంధిత ఆర్టీసీ అధికారులతో తమరు మాట్లాడి విద్యార్థి విద్యార్థులకు ఇబ్బంది లేకుండా చూడాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల ఉపాధ్యక్షులు యూసుఫ్ భాష, మాదన్న, రవి, రామాంజిని, శివ, తదితరులు నాయకులు విద్యార్థులు పాల్గొన్నారు.



# కిసాన్ డ్రోన్ల పంపిణీ

**జగ్గయ్యపేట జూలై 24 సూర్య న్యూస్:** కిసాన్ డ్రోన్ పథకం క్రింద రూ 9,80,000 విలువగల 7 డ్రోన్లను ఏడుగురు రైతులకు పంపిణీ చేశారు. పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో గురువారం జరిగిన ఈ పంపిణీ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయాన్ని ఆధునీకరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోంది. డ్రోన్ సాంకేతికత వలన రైతులు పురుగుమందులు, ఎరువులు సమర్థవంతంగా పంటలపై ప్రయోగించగలుగుతారని అన్నారు. ఇది శ్రమను తగ్గించడమే కాక, సమయాన్ని ఆదా చేస్తుంది. ముఖ్యంగా చిన్న మరియు సన్నకారు రైతుల్ని సంఘాలుగా ఏర్పరిచి వారికి 80 శాతం రాయితీతో పాటు ఉచిత శిక్షణ కూడా అందించబడుతుందన్నారు.. అలాగే, డ్రోన్ల వాడకంతో వ్యవసాయ ఉత్పాదకత పెరుగుతుంది. ఖర్చులు తగ్గుతాయి. రైతులు ఆధునిక పద్ధతులను స్వీకరించాలనే ఉద్దేశంతో ఈ పథకాన్ని విస్తృతంగా అమలు చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల తెదేపా అధ్యక్షులు కట్టా నరసింహారావు, ఏడి భవాని, ఇతర టీడీపీ నాయకులు, వ్యవసాయ శాఖ అధికారులు పాల్గొన్నారు.



# గుర్రం జాషువాకు ఘనమైన నివాళులు

**చింతలపూడి జూలై 24 సూర్య న్యూస్:** స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల చింతలపూడిలో తెలుగు శాఖ ఆధ్వర్యంలో కవి కోకిల గుర్రం జాషువా వర్ధంతి సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డా.పి శ్రీనివాసరావు గుర్రం జాషువా చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డా.పి శ్రీనివాసరావు మాట్లాడుతూ ఆధునిక తెలుగు కవులలో స్థానం పొందిన కవి గుఱ్ఱం జాషువా (సెప్టెంబర్ 28, 1895 – జూలై 24, 1971) సమకాలీన కవిత్వ ఒరవడియైన భావ కవిత్వ రీతి నుండి పక్కకు జరిగి, సామాజిక ప్రయోజనం ఆశించి రచనలు చేసాడు. తక్కువ కులంలో జన్మించినందు వలన అనేక అవమానాలు ఎదుర్కొన్నాడు. అయితే కవిత్వాన్ని ఆయుధంగా చేసుకుని ఈ మూఢాచారాలపై తిరగబడ్డాడు జాషువా ఛీత్కారాలు ఎదురైన చోటే సత్కారాలు పొందాడని, జాషువా రచనల గురించి వివరించారు. కళాశాల వైస్ ప్రిన్సిపల్ ఎన్ .జె .కె నరేంద్ర కుమార్ మాట్లాడుతూ జాషువా రచనలో గబ్బిలం కావ్యం సర్వోత్తమైనదని వివరించారు. ఐక్యూ.ఎ.సి.కోఆర్డినేటర్ డా.సయ్యద్ మీర్ హాసీం మాట్లాడుతూ కవిత్వం ద్వారా సామాజిక విప్లవానికి బీజం వేసిన నవయుగ చక్రవర్తి గుర్రం జాషువా అని కొనియాడారు. ఆంగ్ల శాఖధిపతి బి .శ్రీనివాసరావు మాట్లాడుతూ అన్యాయానికి వ్యతిరేకంగా, దళితుల హక్కుల కోసం ధైర్యంగా నిలబడి రచనలు చేసిన గొప్ప వ్యక్తి అని వివరించారు. తెలుగు అధ్యాపకురాలు డా.బి సరస్వతి మాట్లాడుతూ పద్మభూషణ్, కళా ప్రపూర్ణ, నవయుగ చక్రవర్తి గుర్రం జాషువా మనందరికీ ఆదర్శమని చెప్పి, వారి జీవిత చరిత్రను కొద్ది మాటల్లో వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది.



# నాల్గొ రోజు మోకాళ్ళ పై నిలుచుని నిరసన

**పార్వతీపురం జూలై 24 సూర్య న్యూస్ :** గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలల్లో, వసతి గృహల్లో ఏ ఎన్ ఎమ్ లను (గతంలో పనిచేసిన ఆదివాసీ ఆరోగ్యం సిబ్బంది ) నియమించాలని కోరుతూ పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట జరుగుతున్న నిరసన దీక్షలు నాల్గొ రోజు గురువారం కొనసాగింది. గురువారం మోకాళ్ళ పై నిలబడి నిరసన వ్యక్తం చేసారు. గిరిజన సంక్షేమ సంఘం నాయకులు పాలక రంజిత్ కుమార్, తాడంగి గణేష్, చందు, గిరిజన విద్యార్థి సంఘం నాయకులు పల్ల సురేష్, గిరిజన అభ్యుదయ సంఘం నాయకులు ఆరిక చంద్ర శేఖర్, హెల్త్ వాలంటీర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గిరిజన విద్యార్థుల ప్రాణాలు కాపాడాల్సిన భాధ్యత ప్రభుత్వం పై ఉందని అన్నారు. ఏకలవ్య, ఏపీ రెసిడెసియల్, కే జీ బీ వీ, జ్యోతి రావు పూలే లాంటి పాఠశాలల్లో ఏ ఎన్ ఎమ్ లను నియమిస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలల్లో, గిరిజన వసతి గృహల్లో ఏ ఎన్ ఎమ్ లను ఎందుకు నియమించడం లేదని ప్రశ్నించారు. గిరిజన మంత్రి మొదటి సంతకానికి విలువిచ్చి తక్షణమే ఏ ఎన్ ఎమ్ లను నియమించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లను డిమాండ్ చేసారు.



# స్మార్ట్ మీటర్ల బిగింపు విధానాన్ని ఉపసంహరించాలి : ప్రజా సంఘాలు

**చింతలపూడి జూలై 24 సూర్య న్యూస్ :** స్మార్ట్ మీటర్ల బిగింపు విధానాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఉపసంహరించుకోవాలి లేని పక్షంలో స్మార్ట్ మీటర్ల లను ధ్వంసం చేయాలని వామపక్ష ప్రజాసంఘాల డిమాండ్. ఈరోజు స్థానిక సిపిఐ కార్యాలయం నందు సిపిఐ, సిపిఎం సిపిఐ ఎంఎల్ రెడ్ స్టార్, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం పి. పాండురంగారావు, కంచర్ల గురవయ్య, అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో పాల్గొన్న వామపక్ష ప్రజాసంఘాల నాయకులు మాట్లాడుతూ ప్రస్తుతం అధికార%శీ% ల్లో ఉన్న కూటమి ప్రభుత్వం ఎలక్షన్లకు ముందు స్మార్ట్ మీటర్లను వ్యతిరేకించిందని, ఒక అడుగు ముందుకేసి నారా లోకేష్ స్మార్ట్ మీటర్లను ధ్వంసం చేయాలని పిలుపునిచ్చారని, కానీ అధికారంలోకి వచ్చిన తర్వాత స్మార్ట్ మీటర్ల బిగింపు విధానాన్ని కూటమి ప్రభుత్వం కొనసాగిస్తుందని, స్మార్ట్ మీటర్ల బిగింపు విధానానికి వ్యతిరేకంగా ఆగస్టు 5,వ తేదీన విద్యుత్ కార్యాలయాల వద్ద వామపక్ష ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ముట్టడి చేస్తామని, దానికి ముందు ఈనెల 28,వ తేదీన చింతలపూడి పట్టణంలో 29, ప్రగడవరం 30, ఎర్రగుంటపల్లి 31, రాఘవపురం గ్రామాల్లో సంతకాల సేకరణ చేయాలని తీర్మానించారు. భవిష్యత్తులో స్మార్ట్ మీటర్లకు వ్యతిరేకంగా రాష్ట్రవ్యాప్త ఉద్యమం చేయడానికి సిద్ధంగా ఉన్నామని రౌండ్ టేబుల్ సమావేశం రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించింది. ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఆర్ వి ఎస్ సత్యనారాయణ, ఐద్వా నాయకురాలు వరలక్ష్మి, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు డి సత్యనారాయణ, సిపిఎం నాయకులు ఎస్ సూర్యకుమార్ సిపిఐ ఎంఎల్ రెడ్ స్టార్ నాయకులు డి రంగనాథ్, సిపిఐ సీనియర్ నాయకులు మామిళ్ళపల్లి వసంతరావు, సిపిఐ మండల కార్యదర్శి తుర్లపాటి బాబు, రైతు సంఘం నాయకులు దంతా కృష్ణ సంఘ వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు బోడ వజ్రం, ఇస్తరాకులు వెంకటేశ్వరావు, ప్రజానాట్యమండలి నాయకులు ముల్లగిరి అలెగ్జాండర్ ఏఐవైఎఫ్ జిల్లా కోకన్వీనర్ తొర్లపాటిరాజు, ఏఐటీయూసీ నాయకులు ముల్లగిరి నాగేశ్వరరావు, సిపిఐ మండల కౌన్సిల్ సభ్యులు ఎస్కే మస్తాన్, ఎస్కే కాలేషా, తాడిగడప మాణిక్యాలరావు, లోక్ సత్తా నాయకులు సర్వేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు




EDITED PUBLISHED AND WONEDBY N.MAHESWARA REDDY PUBLISHED AT D.NO 1/171/2 DEVANAKONDA (M&POST) 518465, KURNOOL DIST, AP, PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO 1/171/2 DEVANAKONDA (M&POST)518465 KURNOOL DIST. CONTRACT CELL NO. 9010008143,RNI APTEL 2022/82194 Gmail :suryavelugutelugu daily@gmail.com

### ఘనంగాచౌడేశ్వరి అమ్మవారి...
# జయంతి వేడుకలు

**పామిడి జూలై 24 సూర్య న్యూస్ :** మండల పరిధిలోని పి.కొండాపురం గ్రామంలో నేసే కులస్థుల ఆరాధ్య దైవం అయిన చౌడేశ్వరి దేవి యొక్క జయంతిని ఘనంగా



నిర్వహించారు. ప్రతియేట ఆషాడ మాసం అమావాస్య రోజు ఈ వేడుకలను జరుపు కుంటారు. పురోహితులు గురువారం ప్రాతః కాలంనే అమ్మవారికి ప్రత్యేక అభిషేకం కుంకుమఅర్చనలు, అలంకరణ చేసి మహా మంగళ హారతి గావించారు. అనంతరం అమ్మవారిని మేల తాళాలతో గ్రామోత్సవం, నిర్వహించారు. గ్రామస్తు లందరూ ఎంతో భక్తి శ్రద్ధలతో దేవతా మూర్తిని దర్శించుకుని కాయు, కర్పూరం, పూలు పండ్లు, పసుపు కుంకుమ అగరబత్తీలు సమర్పించి ప్రార్థించారు. దేవాలయంలో భజన బృందం అమ్మవారి కీర్తనలు పాటలు ఆలపించారు. వచ్చిన భక్తాదుల అందరికీ కమిటీ వారు తీర్థ ప్రసాదాలు అందజేశారు. తదుపరి వేలాది మందికి అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. ఇలాగే ప్రక్కనే ఉన్న కాలాపురం గ్రామంలో కూడా నేసే కులస్తులందరూ చౌడేశ్వరి దేవికి అంగరంగ వైభవంగా పూజలు ఘనంగా నిర్వహించారు.భజనబృందంచే అమ్మవారి కీర్తనలు పాటలు ఆలపించారు. వచ్చిన భక్తాదుల అందరికీ తీర్థ ప్రసాదాలు కమిటీ వారు అందజేశారు.తదుపరి వందలాది మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

### ఎంపీపీ స్కూల్ లో కాటన్ దొర
# వర్ధంతి వేడుకలు

**తాళ్ళపూడి 24 సూర్య న్యూస్ :** మండల పరిషత్ బేసిక్ ప్రాథమిక పాఠశాల పైడిమెట్టలో గురువారం కాటన్ జయంతి నిర్వహించబడింది. ఉపాధ్యాయులు, విద్యార్థులు కాటన్




చిత్ర పటం వద్ద ఘనంగా నివాళు లు అర్పించారు. ప్రధానోపాధ్యా యులు దున్నా దుర్గారావు కాటన్ జీవిత విశేషాలను విద్యార్థులకు వివరించారు. ఆర్థర్ కాటన్ 1803 మే 15న జన్మించాడు. కాటన్ ఒక బ్రిటిష్ సైనికాధికారి. నీటి పారుదల ఇంజనీర్. కాటన్ తన జీవితాన్ని బ్రిటిష్ భారత సామ్రాజ్యములో నీటి పారుదల మరియు నావికా యోగ్యమైన కాలువలు నిర్మించడానికి ధార పోశాడు.మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ధవళేశ్వరం ఆనకట్ట నిర్మించి ఎన్నో లక్షల ఎకరాలకు సాగు నీరు అందేలా చేసాడు.కాటన్ 18 ఏళ్ల వయసులో భారతదేశం వచ్చి మద్రాసులో ఉద్యోగంలో చేరాడు. అప్పటి నుండి ఈస్ట్ ఇండియా కంపెనీ ఈయనను దక్షిణ ప్రాంతానికి చెరువుల శాఖకు ఇంజినీర్ గా నియమించింది. భారతదేశములో పలు ప్రాజెక్టులకు రూప కల్పన చేసి నిర్మించాడు. కాటన్ కృషి చేసి ముఖ్యంగా విజయాన్ని సాధించిన ప్రాజెక్టులలో గోదావరి నదిపై ధవళేశ్వరం ఆనకట్ట, కాలువల నిర్మాణం మొదటివి. క్షామ పీడిత గోదావరి డెల్టాను సస్యశ్యామలం చేసాడు. గోదావరి ప్రజలు ఆయన్ని దొర అంటారు. కాటన్ సర్ అనే బిరుదు పొందాడు.ఆయన 1899 హాజులై 24న మరణించాడు.కాటన్ నిజంగా పూజ్యనీయుడు అని అన్నారు.ఆయన జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో సహోపాధ్యాయులు ధర్మాన రాము ఉన్నారు.

### ఆడపిల్లల రక్షణపై రాష్ట్ర ప్రభుత్వం
# కట్టుదిట్టంగా ఉంది-రాయపాటి శైలజ

**పుట్టపర్తిలో మహిళల భద్రతపై అవగాహన కార్యక్రమం**

**పుట్టపర్తి జూలై 24 సూర్య న్యూస్ :** ఆడపిల్లలు, మహిళలు చట్టాలు, హక్కులు, భద్రతపై అవగాహనతో ముందుకు సాగాలని రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ డా. రాయపాటి




శైలజ పిలుపునిచ్చారు. గురువారం స్థానిక సాయి అరామం ఫంక్షన్ హాల్‌లో స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి అవగాహన కార్యక్రమంలో డా. రాయపాటి శైలజ మాట్లాడుతూ ఆడపిల్లలు మోసపోకుండా తెలివిగా ఉండాలని, సెల్‌ఫోన్ వాడకంలో జాగ్రత్త పాటించాలని సూచించారు. శక్తి యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకొని వినియోగించాలన్నారు. ప్రభుత్వము ఆపదలో ఉన్న మహిళలకు అండగా ఉంటుందని, రక్షణ కోసం అనేక చట్టాలు, యాప్‌లు అందుబాటులో ఉన్నాయని వివరించారు.జిల్లా ఎస్పీ వి.రత్న మాట్లాడుతూ భద్రత కోసం ఈగల్ యాప్, టోల్ ఫ్రీ నంబర్ 1972 ఉపయోగించుకోవాలని తెలిపారు. ఎమ్మెల్యే సింధూర రెడ్డి ఆడమగ తేడా లేకుండా పిల్లలపై తల్లిదండ్రులు సమాన దృష్టితో వ్యవహరించాలన్నారు.ఈ కార్యక్రమంలో మహిళలు, విద్యార్థినులు,జిల్లా ఎస్పీ వి.రత్న, పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, ఆర్డీఓ సువర్ణ, ఐసిడీఎస్ పీడీ శ్రీదేవి, మహిళా డీఎస్పీ ఆదినారాయణ, డీఈవో కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

### బీసీలకు 42 శాతం రిజర్వేషన్‌ని...
# తొమ్మిదో షెడ్యూల్లో చేర్చాలి

**: కొండా చరణ్**

**చర్ల జూలై 24 సూర్య న్యూస్:** కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్ సమావేశాలలో 42 శాతం బీసీ బిల్లు ను ఆమోధించి 9వ షెడ్యూల్ లో చేర్చాలని బహుజన్ సమాజ్ పార్టీ చర్ల



మండల అధ్యక్షులు కొండా చరణ్ అన్నారు. గురువారం కొండాచరణ్ పలు అంశాలతో కూడిన పత్రికా ప్రకటన విడుదల చేశారు.పార్లమెంట్ సమావేశాలలో బీసీ రిజర్వేషన్ బిల్లు ను ఆమోధించి 9 షెడ్యూల్ లో పెట్టాలని కొండా చరణ్ కేంద్ర ప్రభుత్వం ను డిమాండ్ చేసారు.తెలంగాణ రాష్ట్ర బీజేపీ అధ్యక్షులు రాంచందర్ రావు వాక్యాలు ను ఖండిస్తూ, బీసీ ప్రజల కు వెంటనే క్షమాపణ చెప్పాలి అని వారు తెలిపారు. బీసీ బిల్లు ను పార్లమెంట్ లో ప్రవేశ పెట్టాలనీ మహిళా రిజర్వేషన్ లలో బీసీ కోటను అమలు చేయాలి.మండల్ సిపార్సు లను వెంటనే అమలు చేయాలి చట్ట సభల్లో, విద్య, ఉద్యోగం లలో బీసీ రిజర్వేషన్ అమలు చేయాలనీ 50శాతం నిధులతో బీసీ సబ్ ప్లాన్ ను దేశ వ్యాప్తంగా అమలు చేయాలి.ఈ డబ్ల్యు ఎస్ రిజర్వేషన్ ను రద్దు చేయాలనీ కొండా చరణ్ పత్రికా ప్రకటన ద్వారా డిమాండ్ చేసారు.తెలంగాణ బీజేపీ ఎంపి లు కేంద్ర ప్రభుత్వం పై ఒత్తిడి తీసుకొచ్చి బిల్లు ను అమోదించే విధంగా బాధ్యత తీసుకోవాలి అని, లేకపోతె తెలంగాణ బీజేపీ నాయకులు బీసీ సమాజం ముందు దోషి గా మిగిలిపోతారు అని తెలిపారు.

# ఘనంగా చౌడేశ్వరి దేవి జయంతి వేడుకలు

**గోరంట్ల జూలై 24 సూర్య న్యూస్ :** పట్టణం లో ప్రధాన రహదారి గాంధీ సర్కిల్ సమీపంలో ఉన్న చౌడేశ్వరి ఆలయంలో చౌడేశ్వరి ఆలయ ట్రస్ట్ సభ్యులు మరియు ఆలయ అర్చకుల ఆధ్వర్యంలో శ్రీ చౌడేశ్వరి జయంతి వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయ అర్చకులు వేకువజామునే అమ్మవారికి సుప్రభాత సేవ చేశారు. తర్వాత పలు అభిషేకాలు చేసి పట్టువస్త్రాలు, వివిధ రకాల పూలతో విశేషంగా అలంకరించారు. అనంతరం అష్టోత్తర నామావళి, ప్రత్యేక పూజలు, కుంకుమార్చన, మహామంగళహారతి, తదితర కార్యక్రమాలు చేపట్టారు. భక్తులు పెద్దఎత్తున తరలివచ్చి అమ్మవారి దర్శనం చేసుకుని తీర్థప్రసాదాలు పొందారు. ఈ సందర్భంగా ఆలయ ట్రస్ట్ సభ్యులు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఆలయ అర్చకులు చౌడేశ్వరి దేవి జన్మ దినాన్ని క్లుప్తంగా వివరిస్తూ... రాక్షసులను సంహరించుటకై ఆదిశక్తి యోగమాయచే విష్ణవంశమున మహిషాసురునకు కుమార్తెగా జన్మించిందని, పితృగండమున ఉద్భవించుటచే ఆమెఒక శిలామందసమున





బంధించి భూస్థాపితము చేసారని,శివుడు త్రిపురాసుర సంహారము చేయగా రాక్షసులు విజృంభించి శివుని చీకాకుపరచారని, ఆయుద్ధమున మిక్కిలి అలసిపోయిన శివుడు, ఆదిశక్తి భూస్థాపితము చేయబడిన ప్రదేశమునకు వచ్చి తన నుదుటి చమటను వ్రేలితో నూడ్చి అచట విడిచాడనిఅప్పుడామె చమటబిందువులచే శిలామందసము బ్రద్దలై అందులో నుండి ఘోరభీకరరూపంలో శ్రీ వీర చౌడేశ్వరి ఉద్భ వించిందని, శివుడామెను రాక్షస సంహారిణి యగుదువని, పుత్రికగా నెరంగి, ఆమెకు ఖడ్గ, డమరుక, భిండివాల,చక్ర, త్రిశూల, పాశంబు మొదలుగా గల ఆయుధముల నొసంగి, ఆమెను ఆశీర్వదించాడని ఆలయ అర్చకులు తెలిపారు.

### మోసం చేసి తన భూమిని కాజేశారని...
# కలెక్టరుకు వృద్ధురాలి ఫిర్యాదు

**ఎన్టీఆర్ బ్యూరో జూలై24 సూర్య న్యూస్:** తన కన్న కొడుకే తనను మోసం చేశాడని,దీనికి అధికారులు సహకరించారని ఓ వృద్ధురాలు గురువారం కలెక్టర్, తహాశీల్ధార్ లను ఆశ్ర యించింది. ఎన్టీఆర్ జిల్లా కంచికచర్లకు చెందిన గుత్తా శాంతమ్మ (90) అనే వృద్ధురాలు తన రెండోవ కుమారు గుత్తా శివాజీ వద్ద కంచికచర్లలో నివశిస్తుంది. తన ఆలనా పాలనా రెండవ కుమారుడు చూసుకుంటున్నాడని ఆమె తన పిర్యాదులో పేర్కొంది. ఇదిలా ఉండగా తన పుట్టింటి వారు ఇచ్చిన నాలుగు ఎకరాల పొలాన్ని కౌలుకు ఇచ్చి , తనకు వస్తున్న 4వేల రూపాయల పెన్షన్ తో జీవనం సాగిస్తుంది. గత 30 ఏళ్లుగా పెద్ద కుమా రుడు గుత్తా వెంకటరావు గాని అతని భార్య, వారి సంతానం తన గురించి ఏమీ పట్టించుకోలేదని ఆమె తెలిపారు. ఒక రోజు ఇంటిలో ఎవరూ లేని సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు తన వద్దకు వచ్చి మేము ప్రభుత్వ అధికారులమని చెప్పి ఆమెతో ల్యాప్ ట్యాప్ లో వేలి ముద్రలు వేయించుకుని, ఇంటిలో మంచంలోనే ఉంటున్న వారికి రు 6 వేలు పెన్షన్ పెంచేందుకు గాను సంతకాలు చేయాలనే వారి సూచన మేరకు ఆమె ఏవో పేపర్లపైన సంతకాలు చేశానని చెబుతుంది. దీనిని ఆసరాగా తీసుకుని తన పెద్ద కుమారు ని కుమారుడైన తన మనవడు అయిన గుత్తా రమేష్ పేరున రిజిష్ట్రేషన్ శాఖ అధికారుల తో కుమ్మక్కై తన నాలుగు ఎకరాల భూమిని,తనకు తెలియకుండా రిజిస్ట్రేషన్ చేయించుకు న్నారని ఆమె ఆవేధన వ్యక్తం చేస్తుంది. కంచిచర్ల గ్రామంలో సర్వే నెంబర్ 76/2లో గల నాలుగు ఎకరాల 12సెంట్ల భూమిని తక్షణమే తనను మోసగించి చేసిన రిజిస్ట్రేషన్ ను రద్దు పరచాలని ఆమె జిల్లా కలెక్టర్ ను, తహసీల్దారులను ఫిర్యాదులో కోరింది.

### ప్రాజెక్టుల గేట్ల మరమ్మతులు, నిర్వహణ పనులను చేపట్టిన
# కూటమి ప్రభుత్వం

**గిరిజన కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ మేదర రవికుమార్**

**వేంపల్లె జూలై 24 సూర్య న్యూస్ :** గత ఐదేళ్లలో సాగునీటి ప్రాజెక్టులను వైకాపా ప్రభుత్వం గాలికి వదిలేసిందని అయితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే




ప్రాజెక్టుల గేట్ల మరమ్మతులు, నిర్వహణ పనులు యుద్ధ ప్రాతిపదికన చేపట్టిందని గిరిజన కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ మేదర రవికుమార్ పేర్కొన్నారు. మంగళవారం వేంపల్లె లో విలేకరులతో మాట్లాడుతూ సాగునీటి కాల్వల్లో పూడికతీత పనులు, జలాశయాల్లో గుర్రపు డెక్క తొలగింపు వంటి పనులను శరవేగంగా పూర్తి చేసి సాగు నీటి ప్రవాహానికి ఏ అడ్డంకి లేకుండా చేసింది కూటమి ప్రభుత్వం. గతంలో గేట్లు దెబ్బతిని జలాశయాలలో నీరు వృధాగా పోయేది. ప్రాజెక్టుల నిర్వహణతో కూటమి ప్రభుత్వం జలవనరులను సమర్థవంతంగా నిలువ చేసిందని రైతులు 365 రోజుల్లో 3 పంటలు పండించాలి.ఏ పంట కూడా తుఫాను బారీన పడకూడదు.అంటే ముందుగానే సాగు నీరు ఇవ్వాలి. ఇదే రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సంకల్పం అని, రైతులకు అండగా ఉండేందుకు వ్యవసాయ రంగానికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని అన్నారు.

# అధ్యక్షుని పర్యటనపై బీజేపీ నేతల సమీక్ష

**జూలై 31న పుట్టపర్తికి బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్**

**పుట్టపర్తి జులై 24 సూర్య న్యూస్ :** బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పివియన్ మాధవ్ ఈ నెల 31న పుట్టపర్తి పర్యటనలో పాల్గొననున్నాడు. ఈ మేరకు బుధవారం ఆర్‌విజె కళ్యాణ మండపంలో జిల్లా



అధ్యక్షుడు జిఎం శేఖర్ ఆధ్వర్యంలో పార్టీ నేతల సమావేశం జరిగింది. పర్యటన సందర్భంగా యోగా కార్యక్ర మం, చాయ్ పే చర్చా, శోభాయాత్ర, బహిరంగ సభ, బూత్ కమిటీ నేతలతో ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేయనున్నారు. అనంతరం సత్యసాయి సమాధి దర్శనం, అమర జవాన్ మురళీనాయక్ కుటుంబ పరామర్శ అనంతరం బెంగళూరు బయలుదేరనున్నారు.

### అంగన్వాడి పోస్టుల దరఖాస్తుకు
# గడువు పెంపు

**నంద్యాల జులై 14 సూర్య న్యూస్ :** ఐసిడిఎస్ ప్రాజెక్ట్ నంద్యాల అర్బన్ పరిధిలోని మూడు అంగన్వాడి ఆయా పోస్టులకు నియామకానికి అర్హులైన స్త్రీఅభ్యర్థుల నుండి దరఖాస్తులు




కోరుతూ ఈనెల 1/ 7/ 2025 తేదీన ప్రకటన ఇవ్వడం జరిగిందని. ప్రకటించిన ఖాళీల కు సంబంధించిన దరఖాస్తులు స్వీకరించుటకు తేదీని చైర్మన్ జిల్లా కలెక్టర్ జిల్లా ఎంపిక కమిటీ పొడిగించడం అయిందని నంద్యాల ఐసిడిఎస్ అర్బన్ సిడిపిఓ చంద్రకళ తెలిపారు. దరఖాస్తుల స్వీకరించుటకు చివరి తేదీ ఈనెల 31/ 7/ 2025 సాయంకాలం 5 గంటల లోపు నంద్యాల ఐసిడిఎస్ అర్బన్ కార్యాలయం నందు ఇవ్వవలసిందిగా కోరడమైనదని ఆమె తెలిపారు. అలాగే నోటిఫికేషన్ ప్రకటన సమయంలో పెద్ద కొట్టాల-2 అంగన్వాడి ఆయా పోస్టు ఖాళీగా ఏర్పడిందని తెలిపారు.అంగన్వాడి ఆయ పోస్టుల ఖాళీల వివరములు1.మంచాలకట్ట 1 అంగన్వాడి కేంద్రం ఓసి జనరల్ 2 అయ్యలూరు2 అంగన్వాడి కేంద్రం%జుబొ% 3.మాల్దారిపేట-2 అంగన్వాడి కేంద్రం ఎస్సీ గ్రూప్-3 4 పెద్ద కొట్టాల-2 అంగన్వాడి కేంద్రం బి.సి-బి ఈ విధంగా ఉన్నాయని వారు తెలిపారు.

# మెగా వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోండి

**:ఏఐవైఎఫ్ కావలి కొట్రేష్**

**రాయదుర్గం జూలై 24 సూర్య న్యూస్:** రాయదుర్గం పరిధి లో పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న అఖిల భారత యువజన సమాఖ్య ఏఐవైఎఫ్ మరియు ఆకలి బంధం స్వచ్ఛంద



సేవా సంస్థ వారి ఆధ్వర్యం లో అనుభవం కలిగిన ప్రముఖ వైద్య నిపుణుల బృందంతో ఉచిత వైద్య శిబిరం రాయదుర్గం ప్రభుత్వ ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ నందు ఉచిత కంటి మరియు గుండె వైద్య శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సంబంధించిన కరపత్రాలను ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో విడుదల చేయడం జరిగింది.ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు కావలి కోట్రేష్ మట్లాడుతూ.రాయదుర్గం నియోజకవర్గం వ్యాప్తంగా పట్టణంలో గాని వృద్ధులు యువత ఇప్పుడు కాలా అనుగుణంగా అనేక రోగాల బరిన పడుతున్నారు. ఇలాంటి తరుణంలో. అమిలియో హాస్పిటల్ కర్నూలు వైద్య బృందం ద్వారా పేద ప్రజలకు యువతకు ఉచిత వైద్య సదుపాయాలు అందించి వారికి తోడ్పడాలనే సంకల్పంతో ఈ వైద్య శిబిరాన్ని ఈనెల 27/7/2025 ఆదివారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు నిర్వహించబడును కావున నియోజవర్గ వ్యాప్తంగా ఉన్నటువంటి ప్రజలు పట్టణ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా కోరుతున్నాం.స్థలం రాయదుర్గం బాలికల జూనియర్ కళాశాల ప్రభుత్వ బాలికల హై స్కూల్ లో ఉచితంగా చేయు కంటి పరీక్షలు.అనుభవం కలిగిన వైద్య నిపుణులచే చికిత్సలు..కంటి ఆపరేషన్లు.అధునాతన లెన్స్ అమరిక.ఆపరేషన్ లకు వెళ్లు వారికి ఆసుపత్రి వారి సహకారంతో ఉచిత బస్సు మరియు భోజన సౌకర్యం.ఆపరేషన్లు పూర్తి అయిన తర్వాత మరల ఎనిమిది రోజుల తర్వాత చికిత్సలు.ఎంప్లాయిస్.ఈ. ఎచ్. స్.హెల్త్ కార్డు ద్వారా కంటి ఆపరేషన్లు ఉచితంగా చేయబడును మరియు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వబడును. ఉచితంగా చేయు గుండె పరిక్షలు.వైద్య నిపుణులచే చికిత్సలు.ఆపరేషన్లు - గుండె నొప్పి.ఛాతి నొప్పి.గుండె దడ.ఆయాసం.కళ్లు తిరగడం .గుండెలో మంట కలగడం. .ఛాతీ లో మంట కలగడం. కాళ్ల వాపు రావడం .నిద్రలో ఆయాసం వచ్చి కూర్చువడం. చెమటలు పట్టడం.ఫాస్టింగ్ బ్లడ్ షుగర్.ఈ. సి. జి.2డి ఎకో.టి యం టి డాక్టర్ సలహా మేరకు మాత్రమే.ఇవన్నీ కూడా పూర్తిగా ఉచితం..కావున ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# రైతుసేవ కేంద్రం సిబ్బందికి ప్రకృతి వ్యవసాయం పై శిక్షణ కార్యక్రమం

**మానవాళి మనుగడకు ప్రకృతి వ్యవసాయం తప్పనిసరి..సహాయ వ్యవసాయ సంచాలకులు ప్రభాకర్ రెడ్డి**

**పులివెందుల టౌన్ జులై 24సూర్య న్యూస్:** ప్రతి రైతు వ్యవసాయంపై అవగాహన పెంపొందించుకోవాలని, రైతు మానవాళికి ప్రకృతి వ్యవసాయం తప్పనిసరి అని పులివెందుల వ్యవసాయ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ ప్రభాకర్ రెడ్డి రైతులకు పిలుపునిచ్చారు. గురువారం పులివెందులలోని మినీ సెక్రటేరియట్ పులివెందుల డివిజనల్ వ్యవసాయ అధికారి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామస్థాయిలో రైతులల్లో ప్రకృతి వ్యవసాయాన్ని విస్తారంగా ముందుకు తీసుకు వెళ్లడానికి వ్యవసాయ శాఖ సిబ్బంది అయిన గ్రామస్థాయి సిబ్బందికి అందరికీ కూడా ప్రకృతి వ్యవసాయం విస్తృతంగా ముందుకు తీసుకెళ్లడానికి ఏ విధంగా వారిని ప్రభావితం చేయాలన్న విషయాల పైనశిక్షణ ఇవ్వడం జరిగింది. అదేవిధంగా హార్టికల్చర్ ఆఫీసర్ రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ అరటి చీని పంటలు ఈ డివిజన్ లో ఎక్కువ ఉన్నవి కాబట్టి వాటికి సమస్తృతంగా పోషకాలు అందించే




విధానం పైన వారు తెలియజేశారు. అదేవిధంగా ఏకపంట అనే విధానాన్ని స్వస్తి పలికి పలుపంటల విధానాన్ని వెళ్లాలి పలు పంటల విధానం వల్ల రైతుకు బహుళ ప్రయోజనాలు ఉంటాయని ఆయన అన్నారు. చెట్లు చనిపోకుండా ఉండాలి అంటే అదేవిధంగా పండ్ల మొక్కల మధ్య నవధాన్యాలు వేసి వాటిని వల్ల భూమికి కర్బన శాతం పెరిగి కావాల్సిన పోషకాలని మొక్కలు బాగా వచ్చి దిగుబడి పెంచి మంచి పంటలు తీసుకోవచ్చని అన్నారు. రసాయన ఎరువుల భారం తగ్గి పెట్టుబడిని తగ్గించుకుని రైతు ఆరోగ్యమైన ఆహారాన్ని సమాజానికి మంచి ఆహారాన్ని ఇస్తారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పులివెందుల మండల వ్యవసాయ అధికారి చెన్నారెడ్డి, వేముల వ్యవసాయ అధికారి ఓబులేసు, వ్యవసాయ శాఖ సిబ్బంది మరియు ప్రకృతి వ్యవసాయ సిబ్బంది.యన్ యాప్ ఏ.శ్రీనాత్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, ప్రతాప్, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, ఆదర్శ రైతులు పాల్గొన్నారు.

# రాజయ్య నగర్‌లో దారుణ హత్య

## కత్తులతో పొడిచి పరారైన గుర్తు తెలియని దుండగులు

**చర్ల జులై24 సూర్య న్యూస్:** ఇంట్లో పడుకుని ఉండగా గుర్తు తె లియని వ్యక్తులు కత్తులతోచొరబడి, మడకం భద్రయ్య (40) అనే వ్యక్తిని హత్య చేసి న ఘటన భద్రాద్రి



కొత్తగూడెం జిల్లా చర్ల మండలం రాజయ్య నగర్ గ్రామంలో గురువారం తెల్ల వారు జరిగింది. భద్రయ్య కూలీ పనులు చేసుకొని జీవిస్తున్నాడు.తెల్లవారుజామున కొంత మంది వ్యక్తులుఇంట్లోకి చొరబడి భద్రయ్య పై కత్తులతో దాడి చేశారు. అడ్డు వెళ్లిన భార్య లక్ష్మిని కొట్ట దంతో ఆమె కేకలు వేసింది. దీంతో దుండగులు అక్కడి నుంచి పరారయ్యారు. రక్తపు మడుగులో పడి వున్న భద్రయ్య ను కొయ్యురు వైద్యశాలకు తీసుకువచ్చి అక్కడి నుంచి భద్రాచలం ఆస్పత్రికి తరలిస్తూఉండగా మార్గ మధ్యలో మృతి చెందాడు. చర్ల సీఐ రాజు వర్మ, ఎస్సై నర్సి రెడ్డి అక్కడికి చేరుకొని కేసున మోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

### కళాశాల యువత సైబర్ నేరాలు పట్ల

# అప్రమత్తంగా ఉండాలి

**తాళ్ళపూడి జూలై 24 సూర్య న్యూస్ :** కళాశాల యువత సైబర్ నేరాలు పట్ల అప్రమత్తంగా ఉండాలని తాళ్లపూడి ఎస్ ఐ. కె. రామకృష్ణ తెలిపారు. తాళ్లపూడిలోని



కరిబండి విద్యా సంస్థల్లో ఇంటర్, డిగ్రీ కళాశాల విద్యార్థుల కు గురువారం సైబర్ నేరాలు, మొబైల్ ఫోన్ యాప్ వాడకం వల్ల కలిగే నష్టాలు, ఇబ్బందులపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్ ఐ మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో సైబర్ నేరాలు ఎక్కువ అయ్యాయని విద్యార్థులు వీటి విషయంలో జాగ్రత్త గా ఉండాలని తెలిపారు. అనవసర లింక్స్ పంపి తరువాత బ్లాక్ మెయిల్ కు పాల్పడు తున్నారని డబ్బులు డిమాండ్ చేయడం, ఖాతాల్లో సొమ్ము కాళీ అవుతుంది అన్నారు. విద్యార్థులు తమ ద్యాస చదువు పై పెట్టాలన్నారు.

### అర్హులైన డప్పు కళాకారులకు పెన్షన్ ఆన్లైన్ నమోదును

# ప్రారంభించాలి:ఏపిడికేఎస్

**నందవరం జూలై 24 సూర్య న్యూస్:** అర్హులైన తప్పు కళాకారులు అందరికీ డప్పు గజ్జలు డ్రెస్ తక్షణమే ఇవ్వాలని,డప్పు కళాకారుల పెన్షన్ ఆన్లైన్ నమోదు ప్రక్రియ




వెంటనే ప్రారంభించాలని ఆంధ్రప్రదేశ్ డప్పు కళాకారుల సంఘం జిల్లా కార్యదర్శి కరుణాకర్ డిమాండ్ చేశారు. గురువారం నందవరంలో డప్పు కళాకారుల మండల కమిటీ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. రాష్ట్రవ్యాప్తంగా అర్హులైన ప్రతి డప్పు పెన్షన్ దరఖాస్తు వయసును 45 సంవత్సరాలకు తగ్గించడంతో పాటు, పెన్షన్ ను 7 వేలకు పెంచాలన్నారు. అలాగే డప్పు కళాకారులకు ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని, బస్సు, రైలు వంటి ప్రయాణాల్లో 25% రాయితీ కల్పించాలని, రెండు ఎకరాల వ్యవసాయ సాగు భూమిని ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. అనంతరం ఆంధ్రప్రదేశ్ డబ్బు కళాకారుల సంఘం ఆధ్వర్యంలో నందవరం మండల నూతన కమిటీని డప్పు కళాకారుల సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నందవరం మండల ఆంధ్ర ప్రదేశ్ డప్పు కళాకారుల సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులుగా నందవరం జయరాజు, పెద్దకొత్తిలి చిన్నరాజు లను, ఉపాధ్యక్షులుగా నాది కైరవాడి ప్రసాద్, నాగలదిన్నె తిమ్మప్ప, నందవరం దేవరాజు, ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

### శ్రీ దాసాంజనేయ స్వామి ఆలయంలో...

# అన్నదాన కార్యక్రమం

## ఆలయ పునర్నిర్మాణంలో భాగస్వాములు అవ్వండి


**బూర్గంపాడు జూలై 24 సూర్య న్యూస్:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపాడు మండలం, సారపాక దాసాంజనేయ స్వామి వారి ఆలయంలో అమావాస్య సందర్భంగా



అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు.ఉదయం నుండి స్వామివారికి అభిషేకము, వస్త్రాలం కరణ, అష్టోత్రము , ఆకుపూజ హనుమాన్ చాలీసా వంటి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం మధ్యాహ్నం అన్న ప్రసాద వితరణ కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా పలువురు భక్తులు మాట్లాడుతూ దాసాంజనేయ స్వామి ఎంతో శక్తివంతు డని, కోరిని కోర్కెలు తీర్చే ఇష్టదైవమని ఆయనకు తమలపాకు దండ, సింధూరం సమర్పించిన ఎలాంటి కష్టాలు దరిచేరవుఅని, కోరిన కోరి కలు తీరుతాయని భక్తుల విశ్వాసం. అలాంటి స్వామి సేవలో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు . ఈ సందర్భంగా ఆలయ కమిటీ వారు మాట్లాడుతూ శ్రీ దాసాంజనేయ స్వామి ఆలయం పునర్నిర్మాణం జరుగుతుందని, ఆలయ నిర్మాణానికి దాతలు, భక్తులు, సహాయ సహకారాలు అందిస్తున్నారని వారందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని, నిర్మాణం పూర్తి కావడానికి సుమారు రెండు కోట్లు ఎస్టిమేషన్ అవుతుందని కావున దాతలు, భక్తులు గ్రామ ప్రజలు అందరూ మీ యొక్క సహాయ సహకారాలు అందించి ఆలయ నిర్మాణంలో భాగస్వాములు కావాల్సిందిగా కోరుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో భక్తులు ,మహిళలు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## శ్రీ శ్రీ శ్రీ చౌడేశ్వరి అమ్మవారి జయంతి వేడుకలు

**యాడికి జులై 24 సూర్య న్యూస్:** మండల కేంద్రంలోని సంత మార్కెట్ వీధిలో వెలిసిన చౌడేశ్వరి దేవి అమ్మవారి జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి.ఈ వేడుకల్లో మహిళలు



భక్తులు భారీ సంఖ్యలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందారు. మండల తెలుగు దేశం పార్టీ నాయకులు అమ్మవారిని దర్శించుకు న్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ వేలూరు రంగయ్య,మాజీ ఎంపీటీసీ దడియాల ఆదినారాయణ, రవి కుమార్ రెడ్డి, చిట్టెపు చంద్రశేఖర్ రెడ్డి, ఉదయ్ కుమార్, రాఘవేంద్ర తదితరులు అమ్మవారిని దర్శించుకోవడం జరిగినది.

# రాష్ట్రంలో పరుగులు పెడుతున్న పారిశ్రామిక అభివృద్ధి : యార్లగడ్డ

## 10 లక్షల మందికి ఉద్యోగాల కల్పనకు ఇప్పటికే ఒప్పందాలు


**గన్నవరం జులై 24 సూర్య న్యూస్ :** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో పారిశ్రామిక అభివృద్ధి పరుగులు పెడుతుందని ప్రభుత్వ విప్ గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు తెలిపారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని విజయవాడ రూరల్ మండలం ప్రసాదంపాడు గ్రామంలో నిర్వహించారు. గ్రామంలోని ఏలూరు కాలువ కట్ట, మధ్యకట్ట, గోపాల్ కట్ట ప్రాంతాల్లో జరిగిన ఈ కార్యక్రమంలో యార్లగడ్డ పాల్గొని గత ఏడాది కాలం గా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ ఇంటింటి ప్రచారం చేశారు. ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్న ఆయన వాటిని పరిష్కరించాలని అధికారులకు ఆదేశించారు. ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత సంవత్సర కాలంలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరిస్తూ రూపొందించిన రాష్ట్రవ్యాప్త కరపత్రాన్ని, గనవరం నియోజకవర్గ కరపత్రాన్ని ప్రజలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెంకటరావు మాట్లాడుతూ అభివృద్ధి ప్రధాత చంద్రబాబు నాయుడు ముందు చూపుతో రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలను అభివృద్ధి చేసేలా పరిశ్రమలు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. విశాఖపట్నం ఐ.టి కి చిరునామాగా మారనుందని, ఇప్పటికే పలు సంస్థలు విశాఖపట్నంలో తమ కార్యకలాపాలు నిర్వహించేందుకు ముందుకు వచ్చాయని గుర్తు చేశారు.



గన్నవరం ఐ.టీ పార్కులోను కొత్తగా ఐ.టీ సంస్థలు ఏర్పాటు అవుతున్నాయని, వీటికి తోడు రాష్ట్రానికి పెద్ద ఎత్తున పరిశ్రమలు తరలిరావడంతో నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని యార్లగడ్డ వివరించారు. రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటికే 10 లక్షల మందికి ఉద్యోగాలు కల్పించేలా వివిధ సంస్థలతో ఒప్పందాలు ఖరారు అయ్యాయని యార్లగడ్డ పేర్కొన్నారు. రాష్ట్రంలోని యువతకు స్థానికంగానే ఉద్యోగాలు కల్పించేలా తమ ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని ఆయన భరోసా ఇచ్చారు. రాష్ట్రం లోటు బడ్జెట్ లో ఉన్నప్పటికీ సంక్షేమ పథకాలు అమలు చేస్తూ, మరోవైపు అభివృద్ధి పనులను ముందుకు తీసుకెళుతున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు రాష్ట్ర ప్రజలందరూ అండగా ఉండాలని ఈ సందర్భంగా యార్లగడ్డ పిలుపుని చ్చారు. ప్రజల సహకారంతో గన్నవరం నియోజకవర్గాన్ని రాష్ట్రంలోని మొదటి స్థానంలో నిలబెట్టేందుకు తను చిత్తశుద్ధితో కృషి చేస్తున్నట్లు యార్లగడ్డ తెలిపారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సర్నాల గంగా రంత్నం బాలాజీ, ఉపసర్పంచ్ గుడవల్లి నరసయ్య, బొప్పన హరికృష్ణ, గుజ్జర్లపూడి బాబురావు, పరుచూరి నరేష్, ఉలాస శివ, టీడీపీ ప్రార్ధి ప్రెసిడెంట్ పోలిశెట్టి రమణ, మండల అధ్యక్షులు గొడ్డల చిన్న రామారావు, కోనేరు సందీప్, దాసరి మహేష్, నెక్కటి శ్రీదేవి, తుపాకులా శివలిలా, కొల్ల ఆనంద్, కానూరి యుగంధర్, పొదిలి లలిత, మేడేపల్లి రామ , కోనేరు నాని, పొదిలి దుర్గారావు, దాసరి గోకుల్ సాయి, గంప శ్రీనివాస్ యాదవ్, పోక కిరణ్, పట్టపు చంటి, నాభిగాని కొండయ్య, లింగాల వెంకటేష్, అంగిరేకుల గంగాధరరావు, కొలకలూరి ఏసుపాదం, బసు మధుసూదన్నారావు, పాటిబండ్ల శ్రీవిద్య, పొట్లూరి వెంకటేశ్వరావు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థి సంఘం నూతన కమిటి ఎన్నిక

**హిందూపురం జూలై 24సూర్య న్యూస్:** స్థానిక పట్టణంలో ఉన్న ప్రభుత్వ ఎస్సీ బాలుర కళాశాల వసతి గృహంలో ఏర్పాటు చేసి నూతన కమిటీని ఏర్పాటు చేయడం జరిగింది.ఈ




సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైనా పి డి ఎస్ యూ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు బాబావలి ఈ సందర్భంగా మాట్లాడుతూ హాస్టల్ విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కారానికి దశల వారి పోరాటాన్ని నిర్వహిస్తామని తెలిపారు ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం హాస్టల్ విద్యార్థులకు ధరలకు అనుగుణంగా మెస్ కాస్మోటిక్ చార్జీలు పెంచాలని హాస్టల్స్ లో మెనూ ప్రకారం నాణ్యమైన భోజనాన్ని అందించే విధంగా చూడాలని దరఖాస్తు చేసుకున్న ప్రతి విద్యార్థికి హాస్టల్ లో సీట్లు కేటాయించాలని తెలిపారు ప్రతి హాస్టల్లో కూడా నెలకొకసారి మెడికల్ క్యాంపులు నిర్వహించాలి అని డిమాండ్ చేశారు దానితోపాటు ఎస్సీ కళాశాల హాస్టల్ కమిటీని 21 మందితో ఏర్పాటు చేయడం జరిగింది అని తెలిపారు రాబోవు రోజుల్లో వారి సమస్యలు పరిష్కారానికి ఈ కమిటీ కృషి చేస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో పి డి ఎస్ యూ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు బాబావలి, జిల్లా సహాయ కార్యదర్శి నందీష్, జిల్లా కమిటీ సభ్యులు నాగేంద్ర ,అనుదీప్, పట్టణ నాయకులు నాజీర్, రాజా, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

### బిఎస్పీ నియోజకవర్గం...

# కమిటీ, పట్టణ కమిటీ ఏర్పాటు

**హిందూపురం జూలై 24సూర్య న్యూస్:** బహుజన సమాజ్ పార్టీ హిందూపురం నియోజకవర్గం శాఖ కమిటీ సమావేశం ఏర్పాటు చేసి కమిటీని మార్పులు చేర్పులు చేసి



నియోజకవర్గ కమిటీతో పాటు హిందూపురం పట్టణ కమిటీని ఏర్పాటు చేయడం జరిగింది.ఆంధ్రప్రదేశ్ బిఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు బందెల గౌతమ్ కుమార్ ఆదేశాల మేరకు జిల్లా అధ్యక్షులు కొల్లకుంట నాగరాజు సహకారం తో కమిటీ లు వేయడమైనది.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కమిటీలును ఉద్దేశించి బిఎస్పీ రాష్ట్ర కార్యదర్శి శ్రీరాములు మాట్లాడుతూ నియోజకవర్గంలో బహుజన్ సమాజ్ పార్టీని బలోపేతం చేయడానికి కమిటీలు ద్వారా మాత్రమే సాధ్యమవుతుందని అందుచేత ప్రతి ఒక్కరు కూడా కమిటీ ల పటిష్టమైన నిర్మాణం కొరకు కృషి చేయాలని కమిటీలు ద్వారా మాత్రమే పార్టీ గట్టి పునాదులు ఏర్పడతాయని ఈ సందర్భంగా తెలియజేయడమైనది. హిందూపురం నియోజకవర్గం ఇన్చార్జి 1 దాసరి ఈశ్వరయ్య ఇన్చార్జి టు పెన్నయ్య, నియోజకవర్గం అధ్యక్షులుగా చౌళూరు కె. రామాంజనప్ప, ఉపాధ్యక్షులు మౌలాలి,ప్రధాన కార్యదర్శిగా సుబ్బరాయప్ప, కార్యదర్శి సిరివరం గంగాధరప్ప, కోశాధికారి మరియు ఆఫీస్ ఇంచార్జ్ స్టూడియో గంగాధర్,బివిఎఫ్ కన్వీనర్ ఎం.రామాంజనప్ప, కోకన్వీనర్ వి వెంకట్రాముడు, నియమి హిందూపురం పట్టణ కమిటీ అధ్యక్షులు కొట్నూరు గంగప్ప, ఉపాధ్యక్షులు సడ్లపల్లి నారాయణప్ప,ప్రధాన కార్యదర్శి ఖలందర్, కార్యదర్శి బాలం గంగాధర్, ఇన్చార్జి 1 పల్లా నరసింహులు, ఇన్చార్జి 2బాలం గంగాధర్, బి వి ఎఫ్ కన్వీనర్ బాబు,బీవీఎఫ్ కోకన్వీనర్ ప్రేమ్ నాథ్. లేపాక్షి మండల కమిటీ అధ్యక్షులు టి నవీన్ కుమార్ ఉపాధ్యక్షులు కొండయ్య లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడంజరిగింది.

### బూదవాడ గ్రామ అభివృద్ధికి...

# అల్ట్రాటెక్ సిమెంట్ కృషి

**జగ్గయ్యపేట జూలై24 సూర్య న్యూస్ :** మండలంలోని బుధవాడ గ్రామ అభివృద్ధి కోసం అల్ట్రాటెక్ సిమెంట్ యూనిట్ తమ సీఎస్ఆర్ నిధుల ద్వారా రూ60 లక్షలతో సిసి రోడ్లు, సోలార్ స్ట్రీట్ లైట్లు మరియు 5 లక్షల విలువైన టైలరింగ్ మిషన్లు అందజేసింది.ఈ అభి వృద్ధి కార్యక్రమాలను జగయ్య పేట శాసనసభ్యులు శ్రీరామ్ రాజగోపాల్ ( తాతయ్య),, అల్ట్రాటెక్ సౌత్ సీఓఓ అనిల్ బజాజ్, యూనిట్ హెడ్ శివ



రాజ్ వరదరాజన్ ,మోహన్ రావు,హెచ్ఆర్హెడ్ కలసి గురువారం ప్రారంభించారు. కుట్టుమిషన్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా శాసనసభ్యులు తాతయ్య మాట్లాడుతూ అల్ట్రాటెక్ సిమెంట్ సంస్థ తమ పరిసర గ్రామాల్లో అభివృద్ధి పనులకు కట్టుబడి ఉన్నది.బూదవాడ గ్రామానికి ఈసారి 65 లక్షల నిధులతో చేపట్టిన అభివృద్ధి పనులు ఎంతో ప్రశంసనీయం. ఇదే విధంగా అన్ని గ్రామాల్లో అభివృద్ధిని కొనసాగించాలని కోరుకుంటున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో అల్ట్రాటెక్ యూనిట్ సిబ్బంది, గ్రామ తెదేపా నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

### సిపిఐ 24వ జిల్లా మహాసభలను

# జయప్రదం చేయండి

## సిపిఐ జిల్లా కార్యదర్శి బి.గిడ్డయ్య

**ఏపీ స్టేట్ బ్యూరో జూలై 24 సూర్య న్యూస్:** ఆగస్టు 9,10,11 తేదీలలో జిల్లా కేంద్రమైన కర్నూలు లో జరిగే సిపిఐ 24వ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి బి.గిడ్డయ్య పిలుపునిచ్చారు. గురువారం చిప్పగిరి గోవిందప్ప స్వామి ఆవరణ లో ఏఐటీ యూసీ సెక్రెటరీ రంగన్న ఆధ్వర్యంలో జిల్లా కార్యదర్శి గిడ్డయ్య చేతుల మీదుగా



కరపత్రాలను విడుదల చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కర్నూలు జిల్లా నిత్యం కరువు కాటకాలతో సతమతమవుతుందన్నారు. ఈ జిల్లా నిత్యం సమస్యలతో విలియతాండవం చేస్తుందని,ఉపాధి దొరకక నిత్యం ప్రజలు ఇతర ప్రాంతాలకు వలసలు వెళ్లే దుస్థితి కొనసాగుతుందన్నారు.ఈ ప్రాంతంలో ఉన్న ప్రజాప్రతినిధులు ఎన్నికై వివిధ ఉన్నతమైన హోదాలలో పని చేస్తున్నప్పటికీ అభివృద్ధి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉన్న చందంగా తయారైందన్నారు.హమాలి యూనియన్ నాయకులు రాముడు, వెంకన్న, ఎంగయ్య, రమేష్, భాష, ఎల్లప్ప పాల్గొన్నారు.

### బయ్యారం ఎస్బిఐ బ్యాంకులో బంగారు నగలపై...

# లోన్ కోసం రైతులు ఇబ్బందులు

## వ్యవసాయ పెట్టుబడుల సీజన్ లో బ్యాంకుల సేవలు అంతంత మాత్రమే

**మహబూబాబాద్ జులై 24 సూర్య న్యూస్:** జిల్లా లోని బయ్యారం మండలంలో యూనియన్ బ్యాంక్,గ్రామీణ వికాస్ బ్యాంక్,రైతు సహకార బ్యాంక్,ఎస్బిఐ బ్యాంకులు ఉన్నాయి. మండలంలో పూర్తిగా వ్యవసాయంపై ఆధారపడి పలువురు జీవనాధారం సాగిస్తుంటారు. వారి అవసరాల కోసం బ్యాంకు లలో బంగారు నగల పై లోన్ల కోసం బ్యాంకుల చుట్టూ తిరుగుతు వ్యవసాయ పెట్టుబడులు కోసం నగదు రాక పడిగాపులు కాస్తూ,తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు పలువురు రైతులు ఆరోపిస్తున్నారు.ఏజెన్సీ మండలం కావడంతో సాగు భూమి ఉన్నా,పట్టా పాస్ బుక్ లు రాక రైతులు ప్రయివేటు,






బ్యాంకు లను ఆశ్రయించి తమ అవసరాల తీర్చుకుంటున్నారు. బయ్యారం ఎస్బిఐ బ్యాంక్ లో ఈ మద్య కాలంలో బ్యాంకు మేనేజర్ బదిలీపై వెళ్లడంతో వ్యవసాయ అవసరాల కోసం రైతులు తమ పెట్టుబడి కోసం 20 రోజుల నుండీ బ్యాంకు ఖాతాదారులు బంగారంపై లోను పొందేందుకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు తెలిసింది.

**బ్యాంకు ఖాతా దారుడు:రైతు ఇంద్రారెడ్డి...**

బయ్యారం ఎస్బిఐ బ్యాంకు నందు ఖాతా ఉన్నా,మా వ్యవసాయ పెట్టుబడి కోసం, డబ్బులు బయట దొరకడం లేదని,బంగారంపై రుణం తీసుకునేందుకు గత పది రోజుల నుండి తిరుగుతున్నరుణం పొందలేకపోతున్నా, వ్యవసాగు పెట్టుబడి గగణంగా మారింది.దీనిపై బ్యాంకు క్యాషియర్ నాగరాజును వివరణ కోరగా గతంలో పనిచేసిన మేనేజర్ బదిలీపై వేరే ప్రాంతం వెళ్లారని, రోజుబ్యాంకు లావాదేవీలు నడవడానికి,తాత్కాలిక మేనేజర్ ను బయ్యారం బ్రాంచ్‌కు అధికారులు పంపిస్తున్నారని, బంగారంపై లోన్ పొందాలంటే కొత్త మేనేజర్ రావాల్సిందే.నా చేతిలో ఏమి లేదన్నారు.

## ఏఐఎస్ఎఫ్ హాస్టల్లు విద్యార్థులతో సమావేశం

**పామిడి జూలై 24 సూర్య న్యూస్ :** ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సమితి పిలుపుమేరకు రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ హాస్టల్ల సందర్శన కార్యక్రమంలో భాగంగా పామిడి



మండలంలోని ప్రభుత్వ బాలుర ఎస్సీ హాస్టల్ నందు విద్యార్థులతో సమావేశం నిర్వహించారు. సమస్యలను, సౌకర్యాలను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ గుంతకల్ నియోజకవర్గం అధ్యక్షులు వి.వినోద్ మాట్లాడుతూ హాస్టల్ కు ఫుల్ చార్జ్ వార్డెన్ ను నియమించాలని, ఇంచార్జ్ వార్డెన్ హాస్టల్ కు వారానికి ఒక్కసారి చుట్టరికపు బంధువు మాదిరి వచ్చి పోతుండడంతో విద్యార్థులు పలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఆవేదన వ్యక్తపరచారు. ప్రధానంగా హాస్టల్ లో దోమలు, పందుల బెడద ఎక్కువగా ఉందని, వాటి వల్ల విద్యార్థుల ఆరోగ్యాలకు ఎంతో అపాయకరంగా ఉందన్నారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి హాస్టల్ కు ఫుల్ చార్జ్ వార్డెన్ తో పాటు దోమలు పందుల బెడద నుంచి విద్యార్థులను కాపాడవలసిన అవసరం ఎంతైనా ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నియోజకవర్గ అధ్యక్షులు వి.వినోద్,పామిడి మండల నాయకులు మహమ్మద్ సల్మాన్,ఫయాజ్,షెక్షా,హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

### మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేసి దోమతెరలు

## పంపిణీ చెయ్యాలి : సిపిఎం డిమాండ్


**చర్ల జూలై 24 సూర్య న్యూస్:** వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు విష జ్వరాలు విస్తృతంగా వచ్చే అవకాశాలు ఉన్నాయని తక్షణమే ప్రతి గ్రామపంచాయతీలలో మెడికల్ క్యాంపులు



ఏర్పాటు చేసి దోమ తెరలు పంపిణీ చెయ్యాలని మచ్చా రామారావు అన్నారు. స్థానిక బిఎస్ రామయ్య భవనంలో గురువారం ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. సమావే శం పామర్ బాలాజీ అధ్యక్షతన నిర్వహించారు. సమావేశంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి మచ్చ రామారావు మాట్లాడుతూ ప్రస్తుతం సీజనల్ వ్యాధులు, విష జ్వరాలు విస్తృతంగా ఉన్నందున ప్రతీ గ్రామపం చాయతీలలో మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేసి , డ్రైనేజీలు శుభ్రం చేసి మురికి నీరు నిలువ ఉన్న ప్రదేశాలలో దోమల మందు పిచికారి చేసి దోమతెరలు అందజేయాలని అన్నారు. ముంపు ప్రాంత ప్రజలకు ముందస్తు తగు చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు .చర్ల ప్రభుత్వ ఆసుపత్రిలో అత్యవసరమైన మందులు ఏర్పాటు చేసే విధంగా తగు చర్యలు తీసుకోవాలని, ప్రభుత్వ స్కూల్లల్లో, సంక్షేమ హాస్టళ్లలో, కాలేజీల వద్ద, ముఖ్యంగా మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేసి ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన ప్రభుత్వం డిమాండ్ చేశారు . ఈనెల 25 తారీకు నుండి 31 తారీకు వరకు గ్రామాలలో పర్యటించి ప్రజా సమస్యలు, స్థానిక సమస్యలు, సంక్షేమ పథకాలపై ఆర్థిక ,సామాజిక రాజకీయ మొదలగు అంశాలపై సిపిఎం పార్టీ భవిష్యత్తు కార్యచరణ తీసుకోబోతుందని ఆయన తెలియజేశారు ఈ సమావే శంలో మండల కమిటీ సభ్యులు బందెల చంటి, దొడ్డి హరినాగ వర్మ, శ్యామల చంద్రం, ఉడుగుల షారోను, వరదల వరలక్ష్మి, సభ్యులు బిశ్వాస్ గోపాల్, ఇర్పా ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఎముక మజ్జ వ్యాధి గ్రస్తుడికి ఆర్థిక సహాయం

**చౌడేపల్లి జులై 26 సూర్య న్యూస్ :** మండల కేంద్రంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గత సంవత్సర విద్యార్థి షాహిద్ అను బాలుడు పదవ తరగతి లో 476




మార్కులు తెచ్చుకొని, ఇంపర్మీడియట్ మొదటి సంవత్సరం చదువుచున్నాడు. ఇతను ఎముక మజ్జ వ్యాధితో బాదపడు చున్నారు. అతని తండ్రి షాజహాన్ కొయ్యిపని చేసుకుంటు న్నాడు, తల్లి వ్యవసాయ కూలీ కూలీనాలీ చేసుకుంటున్న వారి కి ఇటువంటి కష్టం రావడం వలన తన బిడ్డను కాపాడు కోవడానికి దాతల కోసం ఎదురుచూస్తున్నారు. దాతలు సహాయ సహాకారాలు అందించదలచిన వారు సహాయ సహాకారాలు అందివ్వగలరు. ఈ నేపత్యం లో గురువారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చౌడేపల్లి ప్రధానోపాధ్యాయులు సహాకారంతో ఉపాధ్యాయ బృదం 26001 రూపాయలను ఆసుపత్రి ఖర్చులనిమిత్తం అందజేశారు.

## ఇచ్చిన ప్రతీ హామీని నెరవేరుస్తున్నాం

### కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు

**ఆత్రేయపురం జూలై 24 సూర్య న్యూస్:** వైసీపీ హయాంలో కుదేలైన రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను కూటమి ఏడాది పాలనలోనే చక్కదిద్ది ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని అమలు






చేస్తున్నామని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. గురువారం ఆత్రేయపురం మండలం ఉచ్చిలి గ్రామంలో జరిగిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. వర్షాన్ని సైతం లెక్కచేయకుండా ఎమ్మెల్యే బండారు గ్రామంలో ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం నుంచి ప్రజలకు అందుతున్న సంక్షేమ పథకాలను, రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పింఛను మొత్తాన్ని 1000 పెంచాలంటే జగన్ కు ఐదేళ్లు పట్టిందని కూటమి అధికారంలోకి వచ్చిన మొదటి రోజే పింఛను మొత్తాన్ని వెయ్యి రూపాయలు పెంచిందని ఆయన అన్నారు. ఏడాదికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్ లతో పాటు తల్లికి వందనం, త్వరలోనే అన్నదాత సుఖీభవ, మహిళలకు ఉచిత బస్సు వంటి ప్రతి హామీని అమలు చేస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా పలువురు లబ్ధిదారులు ఎమ్మెల్యే బండారు వద్ద కూటమి ప్రభుత్వ పాలనపై సంతృప్తి వ్యక్తం చేశారు. మండలం టిడిపి అధ్యక్షులు బాబులు, ముదునూరి వెంకటరాజు గబ్బర్ సింగ్, మండల ప్రధాన కార్యదర్శి గుడిల్ల నాగేంద్ర, కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కర్నాటక మాజీ ముఖ్యమంత్రి కి ఆహ్వానం

**మంత్రాలయం జూలై 24 సూర్య న్యూస్:** ప్రసిద్ధి పుణ్య క్షేత్రమైన మంత్రాలయం శ్రీ రాఘవేంద్ర స్వామి 354 వ ఆరాధన ఉత్సవాల కు కర్నాటక మాజీ ముఖ్యమంత్రి



యడ్యూరప్ప కు ఆహ్వాన పత్రిక ను గురువారం అందజేశారు. ముందుగా శ్రీ మఠం పీఠాధిపతులు శ్రీ సుభుదీంద్ర తీర్థులు ఆదేశాల మేరకు అసిస్టెంట్ మేనేజర్ ఐపి నరసింహ స్వామి వెళ్లి మాజీ ముఖ్యమంత్రి కి ఆరాధన ఉత్సవాల ఆహ్వాన పత్రిక ను అందజేసి మీరు శ్రీ రాఘవేంద్ర స్వామి 354వ ఆరాధన ఉత్సవాల ఆగస్టు 08 నుండి 14 వరకు శ్రీ మఠం పీఠాధిపతులు శ్రీ సుభుదీంద్ర తీర్థుల ఆధ్వర్యంలో మంత్రాలయం లో జరుగనున్న సప్తరాత్రోత్సవాలకు ముఖ్య అతిథిగా రావాలని కోరారు.

# మహిళ శవం ఆచూకీ లభ్యం

**మంత్రాలయం జూలై 24 సూర్య న్యూస్ :** మండల కేంద్రమైన మంత్రాలయం లో బుధవారం 23 తేదీన మంత్రాలయం పియస్ సిఆర్ నెం-84/2025 %ఖ/౦% 194 బియన్ యస్ యస్ కేసులో గుర్తుతెలియని ఆడ శవము ఆచూకీ కొరకు మంత్రాలయం ఎస్ ఐ.శివాంజల్ ఆడ శవము యొక్క ఆచూకీ తెలుసుకొనుటకు గాను సోషల్ మీడియాలో విస్తృతంగా ప్రచారం చేయగా గురువారం అనగా 24.నాడు గుర్తుతెలియని ఆడ శవం యొక్క కొడుకు రాఘవేంద్ర మరియు వారి బంధువులతో పాటు మంత్రాలయంకు వచ్చి





నిన్నటి దినం నదిలో తేలిన ఆడ శవం తన అమ్మదె అని, పేరు మంగళమ్మ %ఔ/శీ% చంద్రప్ప, వయస్సు 68 సం.లు, శ్రీకంటేశ్వర నగర్, నందిని లేఔట్ పోస్ట్, బెంగళూరు సిటీ కర్ణాటక రాష్ట్రం అని, ఆమె భర్త మరియు ఇప్పటికీ రెండు నెలల క్రితము తన సొంత చెల్లెలు పేరు గంగమ్మ చనిపోయినందున మనస్థాపానికి గురి అయి 22 వ తేదీన తెల్లవారు జామున ఇంటిలోని వారికి ఎవ్వరికి చెప్పకుండా వచ్చిందని, ఇంటికి తిరిగి రాక పోయే సరికి 23 వ తేద సాయంత్రము బెంగళూరు లోని మహాలక్ష్మీ పురము పోలీస్ స్టేషన్ కు కంప్లైంట్ చేయడానికి వెళ్లినపుడు పోలీస్ స్టేషన్ లో విషయము తెలుసుకొని 24 వ తేదీన ఎమ్మిగనూరు ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చి మార్చిలో చూడగా అక్కడ ఉన్న శవము తన తల్లిగా గుర్తించగా పోస్టుమార్టం నిర్వహించి ఆడ శవమును అతని కొడుకుకు అప్పగించడమైనది. ఎస్ ఐ శివాంజల్ విలేకరుల కు తెలిపారు.

### దేవరగట్టు శ్రీ మాళ మల్లేశ్వర స్వామిని దర్శించుకున్న

## ఆలూరు తెదేపా ఇన్చార్జి వీరభద్ర గౌడ్

**హొళగుంద జూలై 24 సూర్య న్యూస్:** మండలంలోని దేవరగట్టు లో వెలసిన శ్రీ మాళ సహిత మల్లేశ్వర స్వామిని శ్రావణ మాసపు అమావాస్య ఆరంభం సందర్భంగా ఆలూరు





తెదేపా ఇన్చార్జి వీరభద్ర గౌడ్ దేవరగట్టు మాళ మల్లేశ్వర స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయాన్నే ఆయన దేవరగట్టు కు తన కుమారుడు తెదేపా యువ నాయకుడు గిరి మల్లేష్ గౌడ్ తో కలిసి గిరిపై ఉన్న మాళ మల్లేశ్వరుడికి ఆకు పూజ, కుంకుమార్చన, మహా మంగళహారతి, బిల్వార్చన, తదితర పూజలు జరిపి నైవేద్యాన్ని సమర్పించారు. ఆలయ అర్చకులు మహేష్ స్వామి,గిరి మల్లయ్య స్వామి, తదితరులు ప్రత్యేక పూజలు జరిపి వచ్చిన భక్తాదులకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన ప్రసాదాలను పంచిపెట్టారు. శ్రావణమాసపు అమావాస్య సందర్భంగా ఆంధ్ర కర్ణాటక తదితర ప్రాంతాల నుండి అశేషంగా భక్తులు వచ్చి స్వామివారికి తమ మొక్కుబడులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు ఆలయ కమిటీ నిర్వాహకులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## బదిలీపై వెళుతున్న సచివాలయ సిబ్బందికి ఘన సన్మానం - కూటమి నాయకులు

**కొడవలూరు జూలై 24 సూర్య న్యూస్.** మండల కేంద్రం లోని సచివాలయంలో పనిచేస్తున్న సిబ్బంది బదిలీపై జిల్లాలో పలు చోట్లకు బదిలీ అయినట్లు పంచాయతీ




కార్యదర్శి మురళి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంచాయతీలో ఎంతోమంది పేద ప్రజలకు అందుబాటులో ఉండి అదే విధంగా ప్రభుత్వ నుండి పథకాలను అందజేయడం జరిగిందన్నారు. వెల్ఫేర్ అసిస్టెంట్ కె. బాలకృష్ణ, ఇంజనీరింగ్ అసిస్టెంట్ టి. శ్రీకాంత్, మహిళా పోలీస్ వెంకటసుబ్బమ్మ, ఏఎన్ఎం జి.సుభాషిని, వ్యవసాయ సిబ్బంది జి. కవితలకు టిడిపి నాయకులు జిలాని భాష, నీటి సంఘ అధ్యక్షులు నక్క రమణయ్య, పంది శ్రీనివాసులు, యువ నాయకులు కోవూరు వెంకీ, నాయబ్ రసూల్, అంబాటి విజయ్ కుమార్, దుంపల బాబు శాలువాలతో ఘన సన్మానం చేసి వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి నాయకులు, కార్యకర్తలు పలువురు పాల్గొన్నారు.

### శ్రీ రాఘవేంద్ర స్వామి సన్నిధిలో...

## తెదేపా జిల్లా అధ్యక్షులు పాలకుర్తి తిక్కారెడ్డి

**మంత్రాలయం జూలై 24 సూర్య న్యూస్ :** ప్రసిద్ధి పుణ్య క్షేత్రమైన మంత్రాలయం శ్రీ రాఘవేంద్ర స్వామి దర్శనార్థం కర్నూలు జిల్లా టిడిపి అధ్యక్షులు తిక్కారెడ్డి గురువారం





విచ్చేశారు. వీరు ముందుగా గ్రామదేవత మంచాలమ్మ ను దర్శించుకుని శ్రీ రాఘవేంద్ర స్వామి మూల బృందావణాన్ని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు అనంతరం శ్రీ రాఘవేంద్ర స్వామి మఠం పీఠాధిపతులు శ్రీ సుభుదీంద్ర తీర్థుల శేష వస్త్రం కప్పి ఫలమంత్రాక్షితలు ఇచ్చి అలాగే శ్రీ రాఘవేంద్ర స్వామి 354వ సప్తరాత్రోత్సవాలకు రావాలని ఆహ్వాన పత్రిక ను అందజేసి ఆశీర్వదించారు. ఈకార్యక్రమంలో శ్రీ మఠం అధికారులు, మంత్రాలయం మండలం టిడిపి కన్వీనర్ పన్నాగా వెంకటేశప్ప స్వామి, సీనియర్ నాయకులు వ్యాసప్ప స్వామి, యల్లారెడ్డి, విజయ రామిరెడ్డి, వట్టేప్ప గారి నరసింహులు, రామకృష్ణ, హనుమంతు, బెళగల్ ప్రభాకర్ రెడ్డి,సాతునూరు ఉలిగయ్య,కంబళదిన్ని శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## విజిబుల్ పోలీసింగ్ అవగాహన కార్యక్రమం

**ఏలూరు జూలై 24 సూర్య న్యూస్ .** నూజివీడు డిఎస్పిప్రసాద్ ఆదేశాల పై నూజివీడు రూరల్ సిఐ. కె రామకృష్ణ ఆగిరిపల్లి ఎస్.ఐ.శుభ శేఖర్ తమ సిబ్బందితో కలిసి ఆగిరిపల్లి మండలం గోపాలపురం గ్రామ పరిధిలో విస్తృతమైన విజిబుల్ పోలీసింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలకు పలు ముఖ్యమైన సూచనలు చేశారు. రోడ్డు భద్రతకు ప్రాధాన్యత ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని ఆగిరిపల్లి ఎస్ఐ గారు



సూచించారు. హెల్మెట్ ధరించడం వల్ల ప్రమాదాలు జరిగినప్పుడు ప్రాణాపాయం నుండి రక్షణ పొందవచ్చని ఆయన తెలిపారు. అలాగే, వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలను తప్పకుండా పాటించాలని, అతివేగంగా వాహనాలు నడపరాదని హితవు పలికారు. వేగం వద్దు %-% ప్రాణం ముద్దు అనే నినాదాన్ని గుర్తుంచుకోవాలని ఆయన కోరారు. ప్రమాదం జరిగిన తర్వాత బాధపడే కంటే ముందు జాగ్రత్తలు తీసుకోవడం ఎంతో మేలని ఆయన అన్నారు. విజిబుల్ పోలీసింగ్ సందర్భంగా ద్విచక్ర వాహనాలు నడుపుతున్న మైనర్ లను వారి తల్లిదండ్రులను పిలిపించి కౌన్సిలింగ్ నిర్వహించారు. మైనర్ల కు వాహనాలు ఇవ్వడం వల్ల కలిగే నష్టాలను వారికి వివరించారు. ఈ విజిబుల్ పోలీసింగ్ మరియు అవగాహన కార్యక్రమం ప్రజల్లో భద్రతా భావాన్ని పెంపొందించడానికి మరియు నేరాలను నివారించడానికి దోహదం చేస్తుందని ఎస్ఐ శుభ శేఖర్ ఆశాభావం వ్యక్తం చేశారు. ద్విచక్ర వాహనాలు నడిపే సమయాలలో మీ కుటుంబ సభ్యులు మీపై ఆధారపడి ఉన్నారని విషయాన్ని గుర్తుంచుకోవాలని సురక్షితమైనటువంటి ప్రయాణాన్ని చేసి సురక్షితముగా గమ్యస్థానాలకు చేరాలని ఎస్ఐ వాహనదారులకు తెలియ చేసినారు.

### బహుజనుల ఆత్మీయ సన్మాన కార్యక్రమాన్ని

## జయప్రదం చేయండి

**కర్నూలు జులై 24 సూర్య న్యూస్ :** కేంద్రంలో రిజర్వేషన్ల పరిరక్షణ సమితి రిజర్వేషన్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ పోలీస్ అధికారులను ఆత్మీయ సన్మాన కార్యక్రమానికి ఆహ్వానించడం జరిగింది. నంద్యాల టూ టౌన్ సిఐ ఇస్మాయిల్ ,తాలూకా సీఐ ఈశ్వరయ్య , త్రీ టౌన్ సీఐ కంబగిరి రాముడు, తాలూకా ఎస్సై గంగయ్య యాదవ్ ని ఆహ్వానించడం జరిగింది. బీసీలకు చట్టసభల్లో 44 శాతం రిజర్వేషన్, విద్యా ఉద్యోగాలలో ప్రైవేట్ రంగాలలో కల్పించాలని బహుజనుల ఆత్మీయ సన్మాన సభను విజయవంతం చేయాలని బహుజన బిడ్డలందరు పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్ పి ఎస్





రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షులు పెరుగు శివ కృష్ణ యాదవ్, ఆర్ పి ఎస్ నంద్యాల జిల్లా యువజన విభాగం అధ్యక్షులు బిజినవేముల శ్రీనివాసులు, దళిత న్యాయవాదులు డాక్టర్ బాలస్వామి, వనం శ్రీనివాసులు, ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ కుల సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ప్రభుత్వం అందించే సన్న బియ్యాన్ని అమ్మిన మహిళల వార్డెన్

**డోన్ జులై 24 సూర్య న్యూస్:** కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హాస్టల్లో పాఠశాలల్లో కాలేజీలల్లో చదువుకునే విద్యార్థి విద్యార్థినిలు చదువుతో పాటు వారికి మంచి ఆహారాన్ని అందించాలనే సంకల్పంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్నబియ్యాన్ని వారికి అందించి వారికి అండగా నిలుస్తున్న విషయం తెలిసిందే అయితే నంద్యాల జిల్లా డోన్ పట్టణంలోని 17వ వార్డు త్రివర్ణ కాలనీలో ఉన్నటువంటి మహిళల హాస్టల్లో హాస్టల్ వార్డెన్ ప్రభుత్వం అందించిన 25 కేజీల సన్న బియ్యం ప్యాకెట్లను ఆ కాలనీలోని కాలనీవాసులకు ఒక్కొక్క ప్యాకెట్



500 చొప్పున దాదాపుగా 40 ప్యాకెట్లను అమ్మడం విశేషం. ఈ విషయం గురించి మీడియా మిత్రులు ఆ కాలనీవాసులను సంప్రదించగా మాకు హాస్టల్ కు సంబంధించిన సిబ్బంది 500 చొప్పున ఈ బియ్యం ప్యాకెట్లను అమ్మేరని నిర్భయంగా చెప్పడం విశేషం.

# సైబర్ క్రైమ్ నివారణపై బ్యాంక్ మేనేజర్లతో కీలక సమావేశం

**చింతలపూడి జూలై 24 సూర్య న్యూస్:** చింతలపూడి సర్కిల్ ఆఫీసులో పోలీస్ స్టేషన్ పరిధిలోని అన్ని బ్యాంక్ మేనేజర్లతో సైబర్ క్రైమ్ మరియు బ్యాంక్ సెక్యూరిటీకి సంబంధించిన ఒక ముఖ్యమైన సమావేశం నిర్వహించబడింది. సైబర్ నేరాలను అరికట్టడం మరియు బ్యాంక్ లావాదేవీలలో భద్రతను పెంచడం కోసం తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఈ సమావేశంలో విస్తృతంగా చర్చించారు. చింతలపూడి సర్కిల్ ఇన్స్పెక్టర్ క్రాంతి కుమార్ సబ్ ఇన్స్పెక్టర్ సతీష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో, సైబర్ మోసాలు, ఫిషింగ్ దాడులు, ఆన్‌లైన్ బ్యాంకింగ్‌కు సంబంధించిన డేటా దొంగ తనం వంటి సమస్యలపై అవగాహన కల్పించారు. బ్యాంక్ కస్టమర్ల ఆర్థిక భద్రతను కాపాడేందుకు బ్యాంక్ సిబ్బంది మరియు పోలీసు విభాగం సమన్వయంతో పనిచేయాలని అధికారులు సూచించారు. బ్యాంకులో నిరంతర సీసీ కెమెరాల పరిరక్షణ అవమానితులు ఎవరైనా ఉన్నారా పోలీస్ అధికారులు తెలియజేయాలి అన్నారు. సమావేశంలో మాట్లాడుతూ సర్కిల్ ఇన్స్పెక్టర్ సైబర్ నేరాలు రోజురోజుకూ



పెరుగుతున్న నేపథ్యంలో బ్యాంక్‌లు తమ సిబ్బందికి తగిన శిక్షణ ఇవ్వడంతో పాటు, కస్టమర్లకు సురక్షిత బ్యాంకింగ్ పద్ధతుల గురించి అవగాహన కల్పించాలి, అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా, బ్యాంక్ మేనేజర్లు తమ వినియోగదారులకు డిజిటల్ లావాదేవీలలో జాగ్రత్తలు, బలమైన పాస్‌వర్డ్‌ల వినియోగం, మరియు సందేహాస్పద లింక్‌లను క్లిక్ చేయకుండా ఉండే విషయాలపై అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలని నిర్ణయించారు. సమావేశంలో పాల్గొన్న బ్యాంక్ మేనేజర్లు, తమ సంస్థలలో సైబర్ సెక్యూరిటీ విధానాలను మరింత బలోపేతం చేయడానికి మరియు స్థానిక పోలీసులతో కలిసి సమన్వయ కార్యక్రమాలను చేపట్టడానికి సుముఖత వ్యక్తం చేశారు. ఈ సమావేశం స్థానిక బ్యాంకింగ్ వ్యవస్థలో భద్రతా ప్రమాణాలను మెరుగు పరచడంలో ఒక ముఖ్యమైన అడుగుగా పరిగణించ బడుతోందని అన్నారు.

# మత్తు రహిత భారతావని నిర్మిద్దాం

**మత్తు పదార్థాలు మానవాళి మనుగడ కి పెను ప్రమాదం.. ప్రొహిబిషన్, ఎక్సైజ్ సీఐ చెన్నారెడ్డి**

**డ్రగ్స్ వాడకం అవయవాల పై ప్రభావంలి డాక్టర్ శరణ్య**

**మత్తు పదార్థాల గురించి చర్చిద్దాంలి ప్రిన్సిపల్ శ్రీనివాసులు**

**పులివెందుల టౌన్ జూలై 24 సూర్య న్యూస్:** మత్తు పదార్థాల వాడకం మానవాళి మనుగడకి పెను ప్రమాదం గా ఈ డ్రగ్స్ పెనుభూతం లా వెంటాడుతున్నాయని




ప్రొహిబిషన్, ఎక్సైజ్ సీఐ చెన్నారెడ్డి పేర్కొన్నారు. స్నేహిత అమృత హస్తం సేవాసమితి ఆధ్వర్యంలో మత్తు పదార్థాల నివారణ పై స్థానిక ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాసులు అధ్యక్ష తన విద్యార్థిని లకు గురువారం అవగాహనా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రొహిబిషన్, ఎక్సైజ్ సీఐ చెన్నారెడ్డి మాట్లాడుతూ ప్రస్తుత సమాజం లో ప్రజా జీవన శైలి లో ఎన్నో మార్పులు చేరువయ్యాయని, అందులో మంచి కంటే చెడు ప్రభావం ఎక్కువ అవుతోంది అని అందులో గంజాయి లాంటి మాదక ద్రవ్యాలు మానవాళిని పెనుభూతం లా వెంటాడుతూ ఉన్నాయని, వీటిని ఎక్కడికక్కడ అరికట్టాలి అంటే ప్రజా సహకారం తప్పనిసరి అని ప్రజల సహకారం తో మత్తు పదార్థాలు నివారణ సులువు అవుతుంది అన్నారు. అనంతరం మాదక ద్రవ్యాల నివారణ పోస్టర్ లు ప్రిన్సిపల్ శ్రీనివాసులు,సీఐ చెన్నారెడ్డి, డాక్టర్ శరణ్య,స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు చేతులమీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రముఖ గైనకాలజిస్ట్ డాక్టర్ శరణ్య మాట్లాడుతూ ధూమపాణం, మద్యపానం, గంజాయి, కోకైన్ లాంటి మత్తు పదార్థాలు, మాదక ద్రవ్యాలు మోతాదు కి మించి వాడకంతో జ్ఞాపక శక్తి తగ్గడం, అనారోగ్యానికి గురి కావడం,అవయవాలు దెబ్బ తినడం లాంటి సంఘటనలతో కుటుంబం లో ఆర్థిక వ్యవస్థ దెబ్బ తినడం తో పాటు సమాజం లో కోల్పోతున్న గౌరవం తదితర విషయాలు క్షుణ్ణం గా వివరించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ శ్రీనివాసులు మాట్లాడుతూ మాదక ద్రవ్యాలను అరికట్టే బృహత్కార్యం లో విద్యార్థుల పాత్ర కీలకం కావున విద్యార్థులు ప్రచార రథాలు గా వ్యవహరించి మత్తు రహిత సమాజమే ధ్యేయంగా, బాధ్యత గా ఉండాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సందర్భంగా స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు మాట్లాడుతూ మాదక ద్రవ్యాల నివారణ చర్యల్లో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం లో వైస్ ప్రిన్సిపల్ గణేష్, ఎన్ ఎస్ ఎస్ కో ఆర్డినేటర్ నాగేంద్రమ్మ, అనిత ఈగల్ క్లబ్ కో ఆర్డినేటర్ లు అనిత, షీలా అధ్యాపక బృందం తదితరులు పాల్గొన్నారు.

### ఎరువులు అధిక ధరలకు అమ్మితే...

# చర్యలు తప్పవు: ఏవో

**నందవరం జులై 24 సూర్య న్యూస్ :** ఎరువుల దుకాణాల్లో గరిష్ట ధర కన్నా ఎక్కువ ధరలకు అమ్మితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని, మండల వ్యవసాయ అధికారి






సరిత అన్నారు. గురువారం నందవరంలో కోరమండల్ న్యూ నవీన్ ట్రేడర్స్ ,శివ సాయి ట్రేడర్ నాగులదిన్నె ,అఖిల్ ఎంటర్ప్రైజెస్ ఇబ్రహీంపురం దుకాణాలను మరియు గోడౌన్ లో ఉన్న నిల్వలను తనిఖీ చేశారు. అలాగే ఎరువుల స్టాక్ రిజిస్టర్, స్టాక్ బోర్డు, బిల్ బుక్స్, ఇన్వాయిస్, లైసెన్ కాపీ వంటి రికార్డులను పరిశీలించారు. యూరియా, డిఎపి, ఎరువుల ఉత్పాదకాలు ఎంఆర్పి ధరలకు మాత్రమే అమ్మాలని అన్నారు. నిబంధనలు ఉల్లంఘిస్తే డీలర్ రిజిస్ట్రేషన్ సస్పెన్షన్ రద్దు చేస్తామని అన్నారు.రైతుకు తప్పనిసరిగా రసీదు ఇవ్వాలని ,అన్నారు. యూరియా స్టాక్ నిల్వలను మరియు అమ్మకాలను కూడా పరిశీలించి, ఇంక్లూషన్స్ లేనందువలన కోరమాండల్‌లో రూ. 1,92000 విలువ గల న్యూట్రియెంట్స్ ఎరువులను, శివ కిరణ్ ట్రేడర్ లో రూ. 2,30,000 విలువ కల కాంప్లెక్స్ ఎరువులను తాత్కాలికంగా అమ్మకాలను నిలుపుదల చేయడం జరిగిందని,తెలిపారు.

## ప్రొబేషనరీ ఎస్సైలకు మార్గనిర్దేశం చేసిన జిల్లా ఎస్పీ

**రాజమహేంద్రవరం జూలై 24 సూర్య న్యూస్:** జిల్లాలోకి కొత్తగా నియమితులైన ప్రొబేషనరీ సబ్ ఇన్‌స్పెక్టర్లకు విధుల్లో ఎలా ఉండాలో తెలియజేస్తూ జిల్లా ఎస్పీ డి.నరసింహ కిషోర్, ఆదేశాల మేరకు జిల్లా అదనపు ఎస్పీలు ఎన్.బి.ఎం.మురళీకృష్ణ





(అడ్మిన్), ఏ.వీ. సుబ్బ రాజు (లా అండ్ ఆర్డర్), ఎల్. అర్జున్ (క్రైమ్స్), ఎల్. చెంచి రెడ్డి (ఏఆర్) నేతృత్వంలో గురువారం పోలీసు కార్యాలయం కాన్ఫరెన్స్ హాల్‌లో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కు కొత్తగా కేటాయించిన 15 మంది ప్రొబేషనరీ ఎస్సైల్లో ఐదుగురు మహిళలు ఉండగా మిగతా వారు పురుషులు అని తెలిపారు.వారు జిల్లా వ్యాప్తంగా ఐదు నెలలపాటు వివిధ విభాగాల్లో శిక్షణ పొందనున్నారు. ఈ సందర్భంగా అధికారి లు మాట్లాడుతూప్రజలతో ఎలా మెలగాలి, స్టేషన్‌కు వచ్చే బాధితుల సమస్యలను శాస్త్రీయంగా, సాంకేతికంగా ఎలా పరిష్కరించాలో వివరించారు. నేర నియంత్రణ, పరిశోధనలో ఆధునిక పద్ధతులు అవలంబించాలన్నారు. ఛార్జిషీట్లలో సాంకేతిక ఆధారాలు జతచేసి శిక్షలు తప్పనిసరి చేసేలా పని చేయాలని సూచించారు.క్షేత్రస్థాయిలో పోలీస్ కానిస్టేబుల్ నుండి స్టేషన్ ఇన్‌చార్జి వరకు విధులు ఎలా నిర్వహిస్తున్నారో అధ్యయనం చేసి, వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని చెప్పారు. శారీరక దృఢత్వంతో పాటు కుటుంబంపై శ్రద్ధ చూపించాలి. క్రమశిక్షణ, సమయపాలన, ఉన్నతాధికారుల పట్ల గౌరవం కలిగి ఉండాలని హితవు పలికారు. మహిళా బాధితుల పట్ల గౌరవంతో మెలగాలని మహిళలు, చిన్నారులకు సంబంధించిన కేసుల్లో ఆలస్యం చేయకూడదని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో డీఎస్పీలు బి. రామకృష్ణ (ఎస్‌బి), టీవీఆర్‌కె కుమార్ (ఏఆర్), ఎస్పీ కృష్ణం రాజు, డీసీఆర్బీ ఇన్స్పెక్టర్ పీవీ పవన్ కుమార్ రెడ్డి, ఆర్ఐ పి. సంజీవ్ కుమార్, ఎస్ఐ అలీ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

# అంతా మా ఇష్టం.. మేము అనుకుంటే చేసేస్తాం..!

**రైతులకు నష్టం చేస్తున్న పవన విద్యుత్ కంపెనీలు..!**

**రైతును సంప్రదించకుండా తన పొలంలోనే కాలువలు తవ్వి దురుసుగా మాట్లాడిన పవన విద్యుత్ కంపెనీ ఉద్యోగులు...నిర్లక్ష్య ధోరణిలో సంబంధిత అధికారులు..?**

**ఏపీ స్టేట్ బ్యూరో జూలై 24 సూర్య న్యూస్ :** కర్నూలు జిల్లా, చిప్పగిరి మండలంలో పవన విద్యుత్(గాలి మొరలు) కంపెనీ వారు రైతులు సాగు చేస్తున్న పొలాల్లో అనుమతులు లేకుండా పొలాలను పనికి రాకుండా చేస్తున్నారని ఓ రైతు ఆవేదన వ్యక్తం చేశాడు. కంపెనీ వారు రైతులకు సమాచారం ఇవ్వకుండా పంట పొలాలలో పవన విద్యుత్ యజమానులకు సౌకర్యం కోసం కాలువలు తీసుకుని రైతులకు తీవ్ర అన్యాయం చేస్తున్నారని నేమకల్లు గ్రామానికి చెందిన తలారి నెట్టికల్లు తన మనోవేదనను వ్యక్తం చేశాడు.రైతు నెట్టికల్లు తాసిల్దార్ ఇజాజ్ అహ్మద్ కు మరియు స్థానిక పోలీస్ స్టేషన్లో తనుకు జరిగిన నష్టం పై వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా తాసిల్దార్ కార్యాలయం దగ్గర ఆయన విలేకరులతో మాట్లాడుతూ నేను నేమకల్లు గ్రామానికి చెందిన రైతుని నాకు 392/ఏ సర్వేనెంబర్ లో రెండు ఎకరాలు పొలం ఉందని, నాతో ఎలాంటి అనుమతి తీసుకోకుండా పొలంలో కాలువ తీయడంతో పంట సాగు చేసుకోవడానికి కూడా వీలు లేకుండా చేశారన్నారు. నాకు ఉన్న రెండు ఎకరాలలో పెట్టుబడి పెట్టుకోవడానికి ఆర్థిక స్తోమత లేక గత సంవత్సరం






పంటసాగు చేసుకోలేకపోయామని, బీడు భూమిగా ఉండడంతో అదే అదునుగా భావించిన చైతన్య పవన విద్యుత్ కంపెనీ వారు వారి సౌకర్యం కోసం,నా పొలంలో వర్షపు నీరు వెళ్లేందుకు కాలువ తీశారని, ఇలా ఎందుకు తీసారని అడిగితే వారు నీకు ఇష్టమైన వారితో చెప్పుకో అన్నట్టు తెలిపారు. నీవు హరిజనుడు అయితే మాకేం అని దురుసుగా మాట్లాడారని ఇలా భయపెట్టడం ఎంతవరకు సమంజసం అని తాసిల్దార్ ని అడిగినట్టు తెలిపారు. తాసిల్దార్ కూడా రికార్డుల పరంగా నీ సర్వే నెంబర్ లో నీ పేరు మీదే నమోదయి ఉందని పొలంలో కాలువ తీసిన వారు మాట్లాడి వారితో నష్టం కట్టించలేని పక్షంలో వారిపై చర్యలు తీసుకుంటామని రైతు నెట్టికల్లు కు హామీ ఇచ్చినట్టు తెలిపారు. దయచేసి అధికారులు స్పందించి వారితో నష్టపరిహారం వచ్చేలా చేసి నాకు న్యాయం చేయాలని రైతు కోరుతున్నారు.

### ఘనంగా శ్రీ చౌడేశ్వరి దేవి అమ్మవారి

# జయంతి వేడుకలు

**హిందూపురంజూలై 24సూర్య న్యూస్:** స్థానిక పట్టణంలోనీ ముద్దిరెడ్డి పల్లి నందు ఉన్న శ్రీ చౌడేశ్వరి దేవి అమ్మవారి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది.



తెల్లవారుజామున శ్రీ చౌడేశ్వరి దేవి అమ్మవారికి పంచామృత మహాభిషేకము, కలశార్చన, గణపతి హెూమం, నవగ్రహ హెూమం, సుదర్శన హెూమం, శ్రీ చౌడేశ్వరి దేవి చండీ హెూమం, మహా పూర్ణాహుతి మహా మంగళహారతి ఘనంగా నిర్వహించినారు. శ్రీ శివ బాలయోగి ఆశ్రమం నుండి మహిళలు బోనాల ఊరేగింపుగా శ్రీ చౌడేశ్వరి దేవి అమ్మవారి దేవాలయం వరకు చేరుకున్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మునిసిపల్ చైర్ పర్సన్ డి.ఈ. రమేష్ కుమార్ మాట్లాడుతూ శ్రీ చౌడేశ్వరి దేవి అమ్మవారి కరుణా కటాక్షాలు చల్లని దీవెనలు ఎల్లవేళలా పుర ప్రజల పైన ఉండాలని ఆయు ఆరోగ్యాలతో అష్ట ఐశ్వర్యాలతో మెలగాలని కోరుకున్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ పట్టణ అధ్యక్షుడు ప్రెస్ వెంకటేష్, కౌన్సిలర్లు మహాలక్ష్మి, రాఘవేంద్ర, టీడీపీ నాయకులు నాగేంద్ర, చంద్ర మౌళి యాదవ్, ప్రియా గంగాధర్, వాసు, రామిరెడ్డి, జనసేన నాయకులు నిమ్మకాయల రాము, ఆలయ ధర్మకర్త బండారు బాలాజీ, ఆలయ కమిటీ అధ్యక్షుడు డి.ఏ. నాగరాజు మరియు భక్తాదులు పాల్గొన్నారు.

# హత్య కేసులో నిందితులు అరెస్ట్

**నేరమున కు ఉపయోగించిన ఆయుధాలు స్వాధీనం చేసుకున్న పోలీసులు**

**పాణ్యం జులై 24 సూర్య న్యూస్:** పాణ్యంలో ఆర్థిక లావాదేవీలతో ఒక వ్యక్తిని దారుణంగా హత్య చేసిన సంఘటన విధితమే. హత్య చేసిన నిందితులను గురువారం సీఐ కిరణ్ కుమార్ రెడ్డి అరెస్ట్ చేసి నిందితులను రిమాండ్ కి తరలించారు. పాత్రికేయుల సమక్షంలో సిఐ కిరణ్



కుమార్ రెడ్డి మాట్లాడు తూ నంద్యాల పట్టణం బొమ్మల సత్రం కు చెందిన పరుచూరి అశోక్ చౌదరి ఫైనాన్స్ నిమిత్తం పాణ్యం గ్రామానికి చెందిన ముసు గు సుబ్బయ్యకు రూ. 48 లక్షల రూపాయలు ఇచ్చాడు. అశోక్ చౌదరి ఈనెల 20వ తేదీ ఆదివారం రాత్రి సుబ్బయ్య కూల్ డ్రింక్ షాప్ దగ్గరకు వచ్చి తన ఇచ్చిన ఫైనాన్స్ డబ్బులు తిరిగి ఇవ్వాలని అడిగాడు. షాపులో సుబ్బయ్య లేకపోవడంతో అతని పెద్ద కుమారుడు ముసుగు



సురేష్,అతని స్నేహితుడు సల్కాపురం రమేష్ డబ్బుల విషయంలో అశోక్ చౌదరితో మాట మాటకు మాట పెరిగింది సహనం కోల్పోయిన సుబ్బయ్య కుమారుడు సురేష్ మరో 10 మందితో కలిసి అశోక్ చౌదరిని కండ్లల్లో కారం జల్లి కత్తులతో ఇనుప రాడ్లతో హత్య చేశారు. హత్య చేసి పరారైన ముసుకు సుబ్బయ్య,ముసుకు సురేష్, సల్కాపురం రమేష్, బాలకృష్ణ, మణికుమార్, మాబు హుస్సేన్ లను పిన్నాపురం గ్రామ పొలిమేరలో ఏరాసు ప్రతాప్ రెడ్డి మామిడి తోటలో ఉన్న నిందితులను పోలీసులు అరెస్టు చేశారు.కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించడం జరిగిందన్నారు.ఎస్సై నరేంద్ర కుమార్ రెడ్డి,పోలీసులు నాగార్జున,గిరిబాబు,వెంకటేష్ నాయక్,గోపాల్ పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బార్‌లుగా మారిన వైన్స్ షాపులు..!

## నిబంధనలను బేఖాతర్ చేస్తున్న బ్రాందీ షాపులు..!

### వైన్స్ షాపులనే బార్‌లుగా మార్చి ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు..!

**రాజమహేంద్రవరంజులై 24 సూర్య న్యూస్:** ధవళేశ్వరంలో కొత్త మద్యం పాలసీ అమల్లోకి వచ్చిన తర్వాత బ్రాండెడ్ మద్యం వైన్స్ షాపుల్లో అందుబాటులోకి రావడంతో మద్యం ప్రియులు బార్ల వైపు చూడటం మానేశారు. ఈ అవకాశాన్ని వైన్స్ షాపుల నిర్వాహకులు సొమ్ము చేసుకుంటున్నారు. నిబంధనలను బేఖాతర్ చేస్తూ, వైన్స్ షాపులనే బార్‌లుగా మార్చి ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. అధికారులు నిద్రావస్థలో ఉండటం, అలంకార ప్రాయంగా ప్రకటనలు చేయడం, గెజిట్ నంబర్లు గల్లంతు కావడంతో బార్లకు వ్యాపారం తగ్గి తీవ్రంగా నష్టపోతున్నాయి. కొత్త మద్యం పాలసీ ప్రకారం, వైన్స్ షాపులు కేవలం మద్యం అమ్మకాలకు మాత్రమే పరిమితం కావాలి. కానీ, ధవళేశ్వరంలోని చాలా వైన్స్ షాపులలో లోపల సిట్టింగ్ ఏర్పాట్లు, స్టఫ్, కావాల్సినవి సమకూర్చేందుకు బాయ్‌లను కూడా నియమించుకొని బార్లకు మించి సౌకర్యాలు కల్పిస్తున్నారు. ఉదయం 10 గంటల నుండి రాత్రి 10 గంటల వరకు వైన్స్ షాపులలో అమ్మకాలు జరుగుతుండటంతో మద్యం ప్రియులు గంటల తరబడి అక్కడే గడుపుతున్నారు. దీంతో వైన్స్ షాపులు కళకళలాడుతుంటే, బార్లు మాత్రం విలవిలలాడుతున్నాయి.

**అధికారుల కనుసన్నల్లోనే సిట్టింగ్ సౌకర్యం..?..**

వైన్స్ షాపుల వద్ద బహిరంగంగానే ఓపెన్ డ్రింకింగ్ జరుగుతున్నా సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదనే విమర్శలు న్నాయి. నేరుగా ఓపెన్ డ్రింకింగ్ వీడియోలు, సమాచారాన్ని అధికారుల వాట్సాప్‌లకు పంపినా, ఫోన్ చేసి చెప్పినా స్పందించకపోవడం వెనుక ఆంతర్యం ఏమిటనేది




స్పష్టంగా అర్థం చేసుకోవచ్చు. ఇది అధికారుల అండదండలతోనే జరుగుతోందని స్థానికులు ఆరోపిస్తున్నారు.

**యథేచ్ఛగా ఆహార పదార్థాల తయారీ అమ్మకాలు:-** ఆహార పదార్థాల తయారీ లేదా అమ్మకాలకు ప్రభుత్వ అనుమతులు తప్పనిసరి. కానీ, వైన్స్ షాపుల వద్ద ఎటువంటి అనుమతులు లేకుండానే ఆహార పదార్థాల తయారీ, అమ్మకాలు యథేచ్ఛగా జరుగుతున్నాయి. షాపుల లోపల విచ్చలవిడిగా టేబుళ్లు ఏర్పాటు చేసి, అనుమతి లేని తినుబండారాలను విక్రయిస్తు న్నారు. మద్యం ప్రియులు వారి వాహనాలను గంటల కొద్దీ రోడ్లపై పార్కింగ్ చేయడంతో బాటసారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు.

**వైన్స్ షాపుల వద్దే స్పృహతప్పుతున్న మందుబాబులు:...** అధికంగా మద్యం సేవించి వైన్స్ షాపుల్లోనే స్పృహతప్పిన ఘటనలు అనేకం జరిగాయి. ఇది వైన్స్ షాపుల వద్ద నిబంధనలు ఎంతగా ఉల్లంఘించబడుతున్నాయో స్పష్టం చేస్తోంది.

**నిద్రావస్థలో ఎక్సైజ్ అధికారులు:** వైన్స్ షాపుల వద్ద బహిరంగంగా సిట్టింగ్ ఏర్పాటు చేసి మద్యం తాగుతున్నప్పటికీ అధికారులు పట్టించుకోవడం లేదు. వైన్స్ వద్ద వాటర్ బాటిళ్లు, వాటర్ ప్యాకెట్లు, డిస్పోజబుల్ గ్లాసులు, స్నాక్స్ అమ్మేందుకు అనుమతులు లేనప్పటికీ విచ్చలవిడిగా అమ్మకాలు జరుపుతున్నారు. ఇదంతా జరుగుతున్నా, అధికారులకు ఏమీ పట్టనట్లు వ్యవహరిస్తున్నారంటే, వారికి అందుతున్న 'తాయిలాల'పై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. నూతన మద్యం పాలసీ లక్ష్యాలు పక్కదారి పడుతున్నాయా..? ఈ విషయమై అధికారులు కఠిన చర్యలు తీసుకుంటారా లేదా వేచి చూడాలి.

EDITED PUBLISHED AND WONEDBY N.MAHESWARA REDDY PUBLISHED AT D.NO 1/171/2 DEVANAKONDA (M&POST) 518465, KURNOOL DIST, AP, PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO 1/171/2 DEVANAKONDA (M&POST)518465 KURNOOL DIST. CONTRACT CELL NO. 9010008143,RNI APTEL 2022/82194 Gmail :suryavelugutelugu daily@gmail.com

జిల్లా కార్యాలయంలో నేర సమీక్షా సమావేశంలో...

# పాల్గొన్న సిఐ రామాంజులు

**మంత్రాలయం జూలై 24 సూర్య న్యూస్ :** పట్టణంలోని పోలీస్ స్టేషన్ నుండి సిఐ రామాంజులు జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు నేర సమీక్షా సమావేశం లో గురువారం



పాల్గొన్నారు. ముందుగా కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంతి పాటిల్ నేర సమీక్షా సమావేశం నిర్వహించారు. అనంతరం మంత్రాలయం సర్కిల్ ఇన్స్పెక్టర్ పి. రామాంజులు18-07-2025 నాడు మంత్రాలయం రాఘవేంద్ర స్వామి మఠం వెనుక తుంగ భద్రా నది లోకి మాధవర గ్రామానికి చెందిన లచుమర్రి కొప్పురప్ప ,వయసు 45 సంవత్సరాలు అను వ్యక్తి చనిపోవడానికి అని నదిలోకి దూకగా సమాచారం తెలుసుకున్న మంత్రాలయం సర్కిల్ ఇన్స్పెక్టర్ రామాంజులు రాష్ట్ర విపత్తు నిర్వహణ సిబ్బంది ని అప్రమత్తం చేసి లచుమర్రి కొప్పురప్ప ప్రాణంకాపాడినందుకు గాను మరియు మంత్రాలయం కు వచ్చిన భక్తుల కోసం ఎలాంటి ఎలాంటి అసౌకర్యం ,ట్రాఫిక్ కు అంతరాయం లేకుండా చూసినందుకు గాను కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంతి పాటిల్ ఐపిఎస్ గుర్తించి చేతుల మీదుగా రామాంజులు కు ప్రశంసా పత్రం ను అందజేశారు.

# ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు

**మహబూబాబాద్ జులై 24 సూర్య న్యూస్:** బయ్యారం మండలంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు జన్మదిన వేడుకలను బిఆర్ఎస్ పార్టీ



బయ్యారం మండల అధ్యక్షుడు తాత గణేష్ ఆద్వర్యంలో బిఆర్ఎస్ నాయకులు పార్టీ శ్రేణులు బయ్యారం బస్టాండ్ సెంటర్ సమీపంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మహబూబాబాద్ జిల్లా మాజీ జడ్పీ చైర్ పర్సన్ అంగోత్ బిందు పాల్గొన్నారు. అనంతరం బయ్యారం,గంధంపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో క్షయ వ్యాధిగ్రస్తులకు న్యూట్రిషన్ కిట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ అన్ని రంగాలలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని,ప్రజలకు ఇచ్చిన హామీలు ఏ ఒక్కటి నెరవేరలేదని,గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాములో అనేక సంక్షేమ పథకాలను వదిలివేసి,తమ మార్కు కోసం,అమలు కాని హామీలను ప్రకటించి గద్దెను ఎక్కారని, రాబోయే రోజుల్లో ప్రజలు తగిన గుణపాఠం చెప్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో మురళీకృష్ణ,ఇరుప రాజేష్,మమత,సంపత్,శ్రీను, లక్ష్మణ్ నాయక్,రావురి శరత్,సింగారం శ్రీను,రాము,ప్రవీణ్, యాకయ్య, గంగావతి రవి, చెరుకుపల్లి గోపి,రాజ్ కుమార్ భానోత్,మంజు,భూక్యా రవి తదితరులు పాల్గొన్నారు.

సమన్వయకర్త ను మర్యాద పూర్వకంగా కలిసిన

# జిల్లా ఎస్ సి సెల్ అధ్యక్షుడు

**హిందూపురం జూలై 24సూర్య న్యూస్:** స్థానిక పట్టణంలోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గురువారం నియోజకవర్గ సమన్వయకర్త దీపికమ్మ మరియు సీనియర్



నాయకులు గుడ్డంపల్లి వేణురెడ్డి అన్న ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించిన శ్రీ సత్య సాయి జిల్లా వై ఎస్ ఆర్ సి పి ఎస్ సి సెల్ అధ్యక్షులు నరసింహమూర్తి ఈ సందర్భంగా దీపికమ్మమాట్లాడుతూ నియోజకవర్గంలో ఉన్న దళిత సోదరులఅందరినీ కలుపుకొని, వారికి ఏదైనా సమస్య వస్తే అందరూ కలిసికట్టుగా అండగా నిలవాలని, దళిత సోదరులందరూ ఏకతాటి పై నడిచి వచ్చే ఎన్నికల లొ ఖచ్చితంగా మన అభిమాన నాయకుడు వైయస్.జగన్ మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఎన్న కోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఎస్ సి సెల్ అధ్యక్షులు సూర్య మోహన్, మాజీ కౌన్సిలర్ రామ్మూర్తి, సీనియర్ నాయకులు బాపూజీనగర్ శ్రీరాములు, నరసింహులు, మేలపురం రవి, శ్రీకాంత్, జంగం చందు, మద్దిలేటి, నారాయణప్ప, సీనప్ప, అంజిన్నప్ప, మూర్తి, అశ్వర్థ, సిద్ధప్ప, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల సమస్యలే మా అజెండా

**: గొర్తి రుద్రమరాయుడు**

**యాడికి జూలై 24 సూర్య న్యూస్:** మండల పరిధిలోని కొట్టాలపల్లిలో తెలుగుదేశం పార్టీ నేతలు గ్రామస్థాయిలో ఇంటింటా తిరిగి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్




గొర్తి రుద్ర మరాయుడు నాయక త్వంలో గ్రామంలోని ప్రజలను కలుసుకుని, అభివృద్ధి పై అవగాహన కల్పించారు. తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్ర అభివృద్ధికి దిశానిర్దేశం జరిగిందని, అనేక రంగాల్లో పురోగతి సాధించామని రుద్రమరాయుడు తెలిపారు. తాడిపత్రి శాసనసభ్యులు జెసి అస్మిత్ రెడ్డి సహకారంతో మండలంలో పలు అభివృద్ధి పనులు చేపడుతున్న విషయాన్ని ప్రజలకు వివరించారు. ప్రజలు ఎదుర్కొంటున్న స్థానిక సమస్యలను గమనించి, వాటిని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు పార్టీ తరఫున కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ప్రతి కుటుంబానికి అభివృద్ధి ఫలాలు చేరే విధంగా పార్టీ కార్యచరణ కొనసాగుతోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నరసింహ చౌదరి, కోడూరు నీలకంఠేశ్వర్ రెడ్డి, రాజా, రామాంజనేయులు, గంగరాజు, రఘురాముడు, వెంకటేశు, చందు, బాలు తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాష్ట్రంలోని ప్రతి కుటుంబం చాలా సంతోషంగా ఉంది

**:మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు**

**రాజమహేంద్రవరం జులై 24 సూర్య న్యూస్:** కూటమి ప్రభుత్వం సుపరిపాలనతో రాష్ట్రంలోని ప్రతి కుటుంబం చాలా సంతోషంగా ఉందని మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు ఒక ప్రకటనలో



పేర్కొన్నారు. రాష్ట్రంలో గతంలో ఏ ప్రభుత్వమూ అందించని సంక్షేమ పథకాలను ఏడాది కాలంలో కూటమి ప్రభుత్వం అందించింద న్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు అర్హులైన ప్రతి పిల్లవానికి తల్లికి వందనం పథకాన్ని అమలు చేసిన ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కుతుందని, గతంలో నేను మీ మేనమామ అంటూ జగన్ వారికి సున్నం రాశాడని మండిపడ్డారు. రాష్ట్ర వ్యాప్తంగా 60 లక్షల మంది విద్యార్థులకు రూ.13 వేలు వేసిన ఘనత కూడా తమ కూటమి ప్రభుత్వానిదేనని పేర్కొన్నారు. మహిళలను గౌరవించేలా వారికి ఇచ్చిన మాట ప్రకారం ఉచిత బస్సు పథకాన్ని ఆగస్టు 15 నుంచి అమలు చేసేలా విధివిధానాలు రూపొందించడం జరుగుతోందన్నారు. ఉచిత బస్సు ప్రయాణానికి అవసరమైన 1,400 బస్సులను ఆర్టీసీ కొనుగోలు చేస్తోందన్నారు. సుమారు 2,000 ఎలక్ట్రిక్ బస్సులను కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. జగన్ ప్రభుత్వంలో అన్న క్యాంటీన్లను తొలగించి పేదల పొట్ట కొట్టాడని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే వాటిని తిరిగి పునరుద్ధరించి వారికి మూడు పూటల కడుపు నింపుతోందన్నారు. పోలవరం, పట్టిసీమ వల్ల రాయలసీమలో నీటి కష్టాలు తీరుతాయన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో భోజన నాణ్యత, మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని, కేంద్రంలో మోదీ పాలన, రాష్ట్రంలో చంద్రబాబు పాలనలో రాష్ట్రం అభివృద్ధి పరుగులు పెడుతోందని మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు పేర్కొన్నారు.

## మనీ స్కామ్‌లో ప్రధాన సూత్రధారులుగా...

# సీఐ రాజేశ్వరరావు,డీఎస్పీ శ్రీధర్

**కోట్లలో డబ్బులు 17 మంది నిందితులు కేవలం ఇద్దరు రిమాండ్**

**ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి కనుసందలో స్కాం మాఫియా....గాలిలో గెలిచిన గాలి కృష్ణారెడ్డి మనీ స్కాం పై సిట్ వేస్తారా..?**

**కోట్లు రూపాయల ప్రజాధనాన్ని ప్రజలకు అందజేస్తారా..!...కూటమి ఎమ్మెల్యే కావ్య పై మాజీ ఎమ్మెల్యే సంచలన వ్యాఖ్యలు**

**నెల్లూరు జులై 24 సూర్య న్యూస్ :** ముసునూరు మర్రిచెట్టు సంఘం వద్ద జరిగిన 800 కోట్ల మనీ స్కామ్ లో ప్రధాన







పాత్రధారులుగా రూరల్ సీఐ రాజేశ్వరరావు మరి కావలి డిఎస్పి వ్యవహరించారు అని .17 మందిని నిందితులు ఉండగా కేవలం ఇద్దరు మాత్రమే రిమాండ్ కు పంపించి ఇద్దరు పోలీసులు అధికారులు కూటమి ఎమ్మెల్యే కవ్య కృష్ణారెడ్డి కలిసి గేమ్ ఆడారని మండిపడ్డారు కావలి మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి..గాల్లో గెలిచిన గాలి కృష్ణారెడ్డి మనీ స్కాం పై సీట్ వేపిస్తారా అంటూ సంచలన ఆరోపణలు చేశారు..దగదర్తి మండలంలో బాబు షూటి మోసం గ్యారెంటీ కార్యక్రమం సక్సెస్ అవడంతో కావలి ఎమ్మెల్యే కావ్యా కృష్ణారెడ్డి కి కడుపు మండిందని తద్వారా ఆయన పలు ఛానెల్స్ ద్వారా ప్రతాపరెడ్డి అప్స్టాండ్ అంటూ వార్త కథనాలు రాయించారని ఆరోపించారు.. అయితే ఈ విషయం పైన ఆయన స్పందిస్తూ గురువారం పత్రిక విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ పలు సంచలన ఆరోపణలు చేశారు. దగదర్తి మండలంలో కార్యకర్తల సమావేశంలో ముసునూరుకు చెందిన 800 కోట్ల మనీ స్కాం గురించి ఆయన మాట్లాడడం జరిగిందని ఆ విషయంపై కొన్ని టీవీ ఛానెల్స్ లో ప్రచురించడం జరిగిందని అవి వాట్సాప్ గ్రూపులో సర్కిల్ కావడంతో.. కావ్య కృష్ణారెడ్డి వద్ద ఉన్న కొంతమంది మీడియా వ్యక్తులు తన పైన మాజీ ఎమ్మెల్యే "ప్రతాప్ రెడ్డిని పిచ్చి కుక్క కరిసిందంటు" పిచ్చి పిచ్చి రాతలు రాసి తన కేపబిలిటీని తన పరువును రికాల్ చేస్తూ వాట్సాప్ లో సర్క్యులేట్ చేశారని మండిపడ్డారు. అలాగే మద్యం కుంభకోణం లో ప్రతాపరెడ్డి అప్స్టాండ్ అయ్యారు అంటూ కథనాలు రాపించారని.. తను ఎక్కడికి పారిపోలేదని పారిపోవాల్సిన కర్మ తనకు లేదని.. తప్పు చేసిన వాళ్ళు భయపడతారు తప్ప. ఏ తప్పు చేస్తే నేను పారిపోవాలి అని ప్రశ్నించారు.. ఒకవేళ సిట్ అధికారులు నోటీసులు అందిస్తే వారికి సహకరిస్తామని తెలిపారు..వాట్సాప్ గ్రూపులో కొంతమంది కూటమి ఎమ్మెల్యే కృష్ణారెడ్డి మీడియా వ్యక్తులు రాసిన వార్తలు లింకులపై ఆయన క్లారిటీ ఇస్తూ కావలి పట్టణంలోని పైలాన్ విషయంపై ఉన్న శ్రద్ధ..పేద బడుగు బలహీన వర్గాల మరియు ఉద్యోగుల ఆర్తనాదం కావలి పట్టణ ఎమ్మెల్యేకు వినపడలేదా అని ప్రశ్నించారు. ఈనాడు, విశాలాంధ్ర మరియు మరికొన్ని పత్రికల్లో కథనాలు వరుసగా ప్రచురించుతూ వస్తుంటే పట్టించుకోని కూటమి ఎమ్మెల్యే పైలాన్ విషయంలో 12 మందిపై అక్రమ కేసులు పెట్టించి అందులో నలుగురికి సంబంధించిన మీడియా వ్యక్తులను రిమాండ్ కి పంపించిన ఘనుడు అని తెలిపారు.. పోలీసులను అడ్డం పెట్టుకొని కావలి రూరల్ సీఐ రాజేశ్వరరావు తనకు ఫోన్ చేసి అసభ్యంగా మాట్లాడడమే కాకుండా తనను బెదిరించినట్టు కూడా ఆరోపించారు... తన వద్ద పనిచేస్తున్న వేణు అనే ఆఫీస్ ఎంప్లాయ్ కి ఫోన్ చేసి అసభ్య పదజాలతో దూషించడంతో పాటు తనపై కేసు పెట్టి 41 నోటీస్ ఇస్తానని బెదిరించడంతో కన్నీళ్లు పెట్టుకున్నారని తెలిపారు.. పోలీసులు చేయాల్సిన పనులు చాలా ఉన్నాయని కేవలం రాజకీయ నాయకుల కు వత్తాసు పలికి వారి ఉద్యోగాలను బలి చేసుకోవద్దు అని కోరారు.. అలాగే కావలి పట్టణానికి చెందిన ఇద్దరు కానిస్టేబుళ్లు ఏజెంట్లుగా తయారై అనంతార్ధ అసోసియేషన్ లకు అయోధ్య మూడు కోట్లు రాధాకృష్ణ 6 కోట్లు చొప్పున పేద ప్రజల సొమ్మును సుభాని అనే వ్యక్తికి పంపించడం జరిగిందని, వివిధ పత్రికల్లో వస్తే స్పందించకుండా మౌనం వహించిన కావ్య కృష్ణారెడ్డి సుమారు 100 కోట్ల వరకు స్వాహా చేశారని ఘాటైన వ్యాఖ్యలు చేశారు.. ప్రజల సొమ్మును తన విలాసాలకు వాడుకుంటూ గాల్లో గెలిచిన గాలి కృష్ణారెడ్డి ముసునూరు మనీ స్కాం లో సిట్ వెయ్యాలని అడిగే దమ్ముందా అని ప్రశ్నించారు.

**అసలు ఈ స్కాం ఎలా బయటికి వచ్చింది:-**

ముసునూరు మనీ స్కాం గురించి తోలుత సీఐ రాజేశ్వరరావుకు తెలిసిందని పంపకాల మధ్య తేడా రావడంతో అతని ద్వారా ఈ స్కాం బయటపడిందని .. ఆయన కు తెలిసినా పోలీస్ కానిస్టేబుల్ ద్వారా పత్రికా విలేకరులకు సమాచారం అందిందని పత్రికల్లో ఈ స్కాం గురించి ప్రచురించడంతో డామేడ్ కథ అడ్డం తిరిగింది. ఇది ఎక్కడ తమ మెడకు చుట్టుకుంటుందో అని మనీ స్కాంపై ఎవరైనా మాట్లాడినా కేసులు పెట్టిన తమకి సిఐ రాజేశ్వరరావు ఫోన్లు చేసి బెదిరిస్తున్నారని ఆరోపించారు.. పంపకాల్లో తేడా రాకుండా ఉండుంటే సిఐ మూటముళ్ళ సర్దుకుని మరింత ప్రజల సొమ్మును దోచేసే వాడేమో అని అనుమానం కలుగుతుందని అన్నారు... తమ పోలీసులు ఈ స్కామ్ లో ఇరుక్కుంటే పోలీస్ అధికారులు పోలీసులకు సహకరించాల్సింది పోనించి ఈ స్కాం కావలి ఎమ్మెల్యే కృష్ణారెడ్డి పంచాణ చేర్చడంలో సీఐ రాజేశ్వరరావుకు డిఎస్పి శ్రీధర్ కు ఎంత ముట్టిందో అర్థమవుతుందన్నారు. ఎక్కడైనా ఇలాంటి స్కాం లు బయటపడితే తొలుత పోలీస్ స్టేషన్లో విచారిస్తారని, కానీ పోలీసులు రహస్యంగా సుభాని అనే వ్యక్తిని ఎక్కడ పెట్టి విచారించారు. అనేది కోటి డాలర్ల ప్రశ్ననా మిగిలిపోయింది అన్నారు. విచారించిన పది రోజుల్లో ముడుపులు ఎంతమందికి ముట్టాయో చెప్పాల్సిన బాధ్యత పోలీసులపై ఉందన్నారు.

లయన్స్ క్లబ్ వారి ఆధ్వర్యంలో...

# బెంగళూరు శంకర కంటి వైద్య శిబిరం


**యాడికి జులై 24 సూర్య న్యూస్ :** మండల పరిధిలో ని రాయల చెరువు లయన్స్ క్లబ్ నందు ఉచిత కంటి మెగా వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది. అనంతరం లయన్స్ క్లబ్ అధ్యక్షులు



లక్ష్మీనారాయణ శెట్టి మాట్లాడుతూ ఈ మెగా వైద్య శిబిరానికి చుట్టుపక్కల గ్రామాల నుంచి 90 మంది దాకా రావడం జరిగినది వారిలో 30 మంది ఎంపిక కావడం జరిగినది వారిని ఉచితంగా బస్సులో బెంగళూరుకు తీసుకువెళ్లి ఆపరేషన్లు చేయించి తిరిగి వారి గమ్యస్థానాలకు చేర్చడం జరుగుతుందని ఈ శిబిరం నందు సేవలు వినియోగించుకున్న వారు మరి కొంతమందికి తెలియజేసి వారికి కూడా ఈ సేవలు అందేలా చూడాలని తెలిపారు అదేవిధంగా ఈ శిబిరానికి వచ్చిన వారికి నాగేంద్ర హెూటల్ వారుభోజన వసతి కూడా కల్పించడం జరిగినది. శంకర కంటి ఆసుపత్రి వారికి ధన్యవాదములు తెలియజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో సెక్రటరీ రామనాథ్ , ట్రెజరర్ అల్లా బకాష్ , రవిప్రసాద్ , సత్యనారాయణ , జయరామి రెడ్డి, ఇస్మాయిల్, శేషానంద రెడ్డి , మురళీకృష్ణ తదితరులు పాల్గొనడం జరిగినది.

# ఉద్యోగులకు బదిలీలు సహజం

**మహానంది జూలై 24 సూర్య న్యూస్:** సహజమని ఎంపీడీవో మహబూబ్ దౌల పేర్కొన్నారు. మహానంది మండల కేంద్రం తిమ్మాపురం గ్రామ సచివాలయంలో విధులు



నిర్వహిస్తూ బదిలీపై వెళ్లిన సచివాలయ ఉద్యోగులను పంచాయతీ సెక్రెటరీ భాస్కర్, టిడిపి మాజీ మహానంది మండలాధ్యక్షుడు ఉల్లి మధు ఆధ్వర్యంలో వెల్ఫేర్ అసిస్టెంట్ రఫీ,సర్వేయర్ హుస్సేన్,అగ్రికల్చర్ అసిస్టెంట్ రాజేశ్వరి, ఏఎన్ఎం భార్గవి,మహిళా పోలీసు ఉషారాణి లను ఘనంగా సన్మానించారు. విధి నిర్వహణలో వారు చేసిన సేవలు ఆకాంక్షించారు. విధి నిర్వహణలో విధులు ఎక్కడ నిర్వహించిన మంచి పేరు తెచ్చుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఈవోఆర్డీ నాగేంద్రుడు, ఏవో నాగేశ్వర్ రెడ్డి,సీనియర్ అసిస్టెంట్ వెంకటేశ్వర్లు,జూనియర్ అసిస్టెంట్ హేమ శంకర్,పంచాయతీ సెక్రెటరీ,నాగ సంజీవరావు, గ్రామ సచివాలయ సిబ్బంది,అధికారులు పాల్గొన్నారు.

# బోయకొండ ఘటన లో చీటింగ్ కేసునమోదు

**చౌడేపల్లి జులై 24 సూర్య న్యూస్ :** ప్రముఖ పుణ్యక్షేత్రం, జిల్లాలో ప్రముఖ శక్తి క్షేత్రం గా విరాజిల్లుతున్న బోయకొండ గంగమ్మ దేవస్థానం లో ఆలయ అధికారుల కళ్ళుగప్పి దోచేసిన



ఆది, మంగళ, బుధ, గురు వారాల్లో జంతుబలులు సమర్పిస్తూ, తమ కోరికలు తీర్చాలని, అమ్మవారికి మొక్కులు చెల్లించుకుంటుంటారు. గతం లో ఇక్కడ పెద్దబోగం, చిన్న బోగం అంటూ ఏర్పాటు చేసి ప్రస్తుతం కూడా వాటిని టెండర ద్వారా వేలం వేయడం జరిగింది. అంటే అమ్మవారికి మొక్కలు తీర్చుకొనేవారు అమ్మవారికి సమర్పించే జంతుబలులకు సంబంధించి, శుభ్రంచేయడానికి, తలలను అమ్ముకోవడానికి వేలం ద్వారాపాట జరిగినది, అక్కడ వేలం పాటదారులు వారి నిబంధనల ప్రకారం చిన్నభోగము, పెద్దభోగము శుభ్రపరచడం, తలలు వేలం వేసుకుంటున్నారు. ఐతే 2025-26 ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ నుండి పెద్దబోగమూ, చిన్నభోగము అమ్మవారి మొక్కలు చెల్లించడానికి వచ్చిన వాటినుండి అమ్మవారి కి ఆదాయం కొరకు, అలాగే ప్రతిరోజు ఎన్ని బలులు సమర్పించారనే సంఖ్య ఖచ్చితంగా ఉండాలని, ప్రతి చిన్నభోగము, పెద్దభోగము కు రెండూవందల రూపాయలు టికెట్టు ఏర్పాటు చేసి, అందులో రశీదులను రెండుగా చేస్తూ ఒకటి భక్తులకు ఇచ్చేవిధముగా, రెండవది దేవస్థానం కు ఉండే విధముగా ఏర్పాటు చేశారు. ఐతే మొదట్లో సవ్యంగా జరిగిన వ్యవహారం, రానురాను రెండు రశీదులు కూడా భక్తులకు ఇచ్చి అక్కడ పనిచేస్తున్నటువంటి సిబ్బంది తమ జేబులు నింపుకునేవారు. పర్యవేక్షణ అధికారులు వచ్చి రశీదు పుస్తకాలు పరిశీలించకుండా ఎన్నివచ్చాయి, ఎ:త వసూలు అయ్యిందని అడిగి వెళ్ళేవాళ్ళు, ఇదే అదునుగా భావించి దేవస్థానం నందు పనిచేస్తున్నటువంటి సిబ్బంది ఆరుగురు విద్వాన్ నాగముని, సోమశేఖర్ రాజు, హరిప్రసాద్, మునిశేఖర్, గంగరాజు, విజయ్ కుమార్ రెడ్డి తదితరులు ఈ సొమ్మును స్వాహా చేసినట్లు తెలిసినది. జులై నెలలో రికారడలు, రశీదు పుస్తకాలు పరిశీలన చేయగా నలబై ఏడువేల రెండువందల రూపాయలు తేడాలున్నాయని, మొదటి నుండి పరిశీలించిన యడల ఇంకా బయట పడే అవకాశం ఉందని ఆలయ కార్యనిర్వాహణాధికారి, మరియు ఉపకమీషనర్ ఏకాంబరం తెలియజేశారు. ఈ విషయం పైన ఆయన దేవాదాయ కమీషనర్ కు పిర్యాదు చేసి, కమీషనర్ వారి ఆదేశానుసారం, చౌడేపల్లి పోలీసులకు పిర్యాదు చేశారు. సదరు పిర్యాదు పై విచారణ చేసిన చౌడేపల్లి ఎస్సై నాగేశ్వరావు గురువారం సదరు వ్యక్తుల పై చీటింగ్ కేసునమోదు చేయడమైనదని, పత్రికాప్రకటనలో తెలియజేశారు.

# శ్రీశైలం మల్లన్న హుండీ ఆదాయం రూ.4.17 కోట్లు

**శ్రీశైలం(దేవస్థానం) జులై 24 సూర్య న్యూస్ :** శ్రీశైల దేవస్థానంలో27 రోజులలో శ్రీశైల మల్లన్నకు భక్తులు సమర్పించిన కానుకలను గురువారం లెక్కించారు. గురువారం జరిగిన హుండీల లెక్కింపు ద్వారా దేవస్థానానికి రూ.4,17, 61,215/- నగదు రాబడిగా అభించింది. కాగా ఈ హుండీల రాబడిని భక్తులు గత 27 రోజులలో (27.06. 2025 నుండి 23.07. 2025 వరకు) సమర్పించడం జరిగింది. అలాగే ఈ హుండీలో 225 గ్రాముల 600 మిల్లీగ్రాముల బంగారు, 11 కేజీల 550 గ్రాముల వెండి లభించాయి. అదేవిధంగా 475 యుఎస్ఏ డాలర్లు, 70 యు.ఎ.ఇ దిర్హామ్స్, 1300 ఓమన్





బైసా, ఇంగ్లాండు పౌండ్స్ 2 సింగపూర్ డాలర్లు, 155 - కెనడా డాలర్లు, 305- ఆస్ట్రేలియా డాలర్లు, 40 50 - న్యూజిలాండ్ డాలర్లు, 5 -స్కాట్లాండ్ ఫౌండ్స్, 30- ఈరోస్, 1- సౌదీరియాల్స్, 51 కత్తార్ రియాల్స్, 1- మలేషియా రింగిట్స్, 200- ఇథియోపియన్ బిర్. 220 శ్రీలంక డాలర్లు, 160 నేపాల్ రూపాయలు మొదలైన విదేశీ కరెన్సీ కూడా ఈ హుండీల లెక్కింపులో లభించాయి. పటిష్టమైన భద్రతా ఏర్పాట్ల మధ్య సీసీ కెమెరాల నిఘాతో ఈ లెక్కింపును చేపట్టడం జరిగింది. ఈ హుండీల లెక్కింపులో కార్యనిర్వహణాధికారి యం. శ్రీనివాస రావు, డిప్యూటీ కార్యనిర్వహణాధికారిణి ఆర్.రమణమ్మ పలు విభాగాల యూనిట్ అధికారులు, పర్యవేక్షకులు, సిబ్బంది, శివసేవకులు తదితరులు పాల్గొన్నారు.

### బీజేపీ నాయకులు కంబాల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో

## 300 మందికి వైద్య పరీక్షలు

**సీఎండీ లే అవుట్ ప్రాంగణంలో ఉచిత మెగా వైద్య శిబిరం**

**తూర్పుగోదావరి/ గోకవరం జులై 24 సూర్య న్యూస్:** విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు, బీజేపీ నాయకులు కంబాల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో రాజమండ్రి







సన్ స్టార్ హాస్పటల్ సౌజన్యంతో గోకవరం తంటికొండ రోడ్డులోని సీఎండీ లేఅవుట్ ప్రాంగణంలో గురువారం నిర్వహించిన, ఉచిత మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. ఉదయం నుంచి వర్షం కురుస్తున్నప్పటికీ గోకవరంతో పాటు చుట్టుపక్క గ్రామాల నుంచి రోగులు తరలివచ్చారు. తొలిత రామసేన ఉపాధ్యక్షులు, బీజేపీ నాయకులు వరసాల ప్రసాద్, బీజేపీ గోకవరం మండల అధ్యక్షులు ఇనకోటి బాపన్న దొర, నాయకులు, వైద్యుల తో కలిసి వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. అనంతరం కంబాల శ్రీనివాసరావు వైద్య శిబిరాన్ని సందర్శించారు. అక్కడికి చికిత్స కోసం వచ్చిన రోగులను పరామర్శించి సదుపాయలు,గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సన్ స్టార్ హాస్పిటల్ వారితో కలిసి ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. తమతో పాటు ఈ కార్యక్రమంలో భాగస్వాములైన హాస్పిటల్ యాజమాన్యానికి, వైద్యలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ప్రజలకు లబ్ధి చేకూరిచ్చే సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూనే ఉంటామన్నారు. అనంతరం సన్ స్టార్ వైద్యులు మాట్లాడుతూ కంబాల శ్రీనివాసరావు ప్రజలకు చేస్తున్న సేవా కార్యక్రమాలకు గాను తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామన్నారు. ఆయన ద్వారా తమ హస్పటల్ కి వచ్చే వారికి తక్కువ ఫీజుతో వైద్య సదుపాయాలు అందిస్తామన్నారు. ఈ వైద్య శిబిరం లో 300 మంది రోగులకు వైద్యులు ఎన్ సుధాకర్, జే కోదండ రామ్, కనూరి రాజేష్, కే. భాగ్య ప్రీతిలు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రామసేన సభ్యులు బీజేపీ నాయకులు దాసరి ధర్మరాజు, బత్తుల నానాజీ, కంబాల యువసేన అధ్యక్షులు ఉంగరాల మణిరత్నం, పసల గణేష్, దేశాల నరేష్, రావిపాటి గోవిందరావు, బత్తిన వీరాంజనేయులు, జాజుల నరసింహమూర్తి, చింతల కన్నారావు, మళ్ల అదిశేషు, దొర బాబు, కాకర దుర్గరావు, అనంద్ కృష్ణ, పలకం శెట్టి శ్రీను, మందపాటి సతీష్, కేబుల్ రాజు, మురళీ, చందు, హర్ష తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థి అదృశ్యం


**కొత్తచెరువు జులై 24 సూర్య న్యూస్ :** నారేపల్లి గ్రామానికి చెందిన గజ్జి ప్రశాంత్ కుమార్



(19) జూలై 19న చదువుకోవడానికి మాచర్లకు వెళు _న్నానని ఇంట్లో చెప్పి వెళ్లి ఇప్పటివరకు తిరిగిరాలేదు. అదృశ్య మైనప్పుడు అతను పాచి గ్రీన్ షర్ట్, నలుపు కాటన్ ప్యాంట్ ధరించి ఉన్నాడు. ఎత్తు 5'5 చామనచాయ రంగు, కోల ముఖం కలిగి ఉన్నాడు. తండ్రి గజ్జి కిష్టప్ప ఫిర్యాదు మేరకు కొత్తచెరువు పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. ఆచూకీ తెలిసిన వారు కొత్తచెరువు పోలీస్ లకి తెలపాలన్నారు.

## బిజెపి చిప్పగిరి మండల అధ్యక్షునిగా ఎ.గోపాల్

**చిప్పగిరి జూలై 24 సూర్య న్యూస్ :** మండల భారతీయ జనతా పార్టీ(బిజెపి)మండల అధ్యక్షులుగా అరుసల్ల గోపాల్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు



విట్టా రమేష్ ప్రకటించారు. గురువారం ఆలూరులో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు విట్టా రమేష్ ఆధ్వర్యంలో పార్టీ ముఖ్య నాయకులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీ జిల్లా అధ్యక్షులు అక్కంతోట రామకృష్ణ ఆదేశాల మేరకు చిప్పగిరి మండల బిజెపి అధ్యక్షులుగా ఏ.గోపాల్ ను ఏకగ్రీవంగా ఎన్నిక చేసినట్లు తెలిపారు. ఈనెల 29వ తేదీన రాష్ట్ర బిజెపి అధ్యక్షులు మాధవ్ తొలిసారి కర్నూలు జిల్లా పర్యటనకు వస్తున్న సందర్భంగా ఆలూరు నియోజకవర్గంలోని ముఖ్య నాయకుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. చిప్పగిరి మండలం నూతన అధ్యక్షులుగా ఎన్నికైన గోపాల్ ను నేతలు శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. అనంతరం చిప్పగిరి మండల నూతన బిజెపి అధ్యక్షుడు గోపాల్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి మండల అధ్యక్ష పదవికి ఏకగ్రీవంగా ఎన్నిక చేసినందుకు ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా మండలంలో బిజెపి పార్టీ బలోపేతానికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కన్వీనర్ వెంకట రాముడు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు చిదానంద, సీనియర్ నాయకులు రవీంద్ర రావు, తిమ్మప్ప లు పాల్గొన్నారు.

## ఎఫ్‌సిఆర్ఏ పునరుద్ధరణకు ఉత్తరాల ఉద్యమం

**కొత్తచెరువు :** మండలంలోని కొత్తచెరువు బాలుర జిల్లా ఉన్నత పాఠశాలలో "సేవ్ ఆర్ డి టీ –సేవ్ అనంత" అనే నినాదం తో సామజిక వేత్త ఓంప్రసాద్ ఆధ్వర్యంలో, ఆర్ డి టి పరిరక్షణ సమితి సభ్యులతో కలసి పోస్ట్ కార్డ్ ఉద్యమం నిర్వహించడం జరిగింది. ఆర్ డి టికి ఎఫ్ సి ఆర్ ఏ ( విదేశీ సహాయ నియంత్రణ చట్టం) మంజూ రు చేయాలని కోరుతూ కేంద్ర హోం మంత్రి అమిత్ షాకీ పోస్ట్ కార్డుల ద్వారా విజ్ఞప్తి పంపారు. అనంత పేద ప్రజల విద్యాప్రదాత ఆర్డిటి స్వచ్ఛంద సంస్థకు ఎఫ్ సి ఆర్ ఏ పునరుద్ధరణ చేయాలి అని ఆర్డిటి పరిరక్షణ సమితి సభ్యులు స్పష్టంగా తెలియజేశారు. ఆర్ డి టి సంస్థ ఉమ్మడి అనంతపురం జిల్లా ప్రాంతంలో దశాబ్దాలుగా నిస్వార్ధంగా సేవనందిస్తుందని విద్యా, వైద్యం, ఉపాధి,దివ్యాంగుల పునరావాసం, మహిళా శక్తి కరణ,వంటి రంగాలలో సంస్థ దశలను మార్చిందని ప్రజలు అభిప్రాయపడ్డారు. ఆర్ డి టి పరిరక్షణ సమితి సభ్యులు ప్రజలతో కలిసి ఉద్యమానికి నాయకత్వం వహించారు. ఈ ఉద్యమం అనంతపురం జిల్లాలోనే కాకుండా రాష్ట్రవ్యాప్తంగా ప్రజల్లో స్పందనకు దారితీస్తుందని నిర్వహకులు తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఈ వినతిని పరిగణలోకి తీసుకొని తగిన నిర్ణయం తీసుకోవాలని తెలియజేశారు.

# ప్రజా సమస్యలను తక్షణమే... పరిష్కరించండి...! : ఎంపీపీ యుగంధర్ రెడ్డి

**రైతు సంక్షేమానికి సంపూర్ణ సహకారం అందిస్తా..! సొసైటీ చైర్మన్ ముత్తం ప్రభాకర్**

**చిన్నగొట్టిగల్లు జులై 24 సూర్య న్యూస్:** ప్రజా సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ఎంపీపీ యుగంధర్ రెడ్డి అధికారులను ఆదేశించారు. గురువారం చిన్నగొట్టిగల్లు మండల స్త్రీ శక్తి భవనంలో ఎంపీపీ యుగంధర్ రెడ్డి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సింగిల్ విండో అధ్యక్షుడు ముత్తం ప్రభాకర్ మాట్లాడుతూ రైతులు పండించిన విత్తనాలను సరసమైన ధరలతో కొనుగోలు చేస్తామన్నారు. వ్యవసాయం కోసం రైతులకు బ్యాంకు లింకేజితో రుణాలను అందిస్తూ,ప్రభుత్వం అమలు చేస్తున్న సబ్సిడీ పథకాలన్నీ అర్హులైన రైతులకు అందిస్తానని ఆయన హామీ ఇచ్చారు. పంచాయతీరాజ్ ఏఈ ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ 4.45 కోట్ల రూపాయలతో గ్రామీణ ప్రాంతాలలో సిసి రోడ్ల నిర్మాణాలను చేపట్టినట్లు తెలిపారు. ఎస్పీడీసీఎల్ ఏడి రామిరెడ్డి మాట్లాడుతూ విద్యుత్ ఆదా కోసం ప్రభుత్వం అందించే సబ్సిడీ సోలార్ సిస్టంను అమర్చుకోవాలని ప్రజలను కోరారు. దీంతో ప్రజాప్రతినిధులైన సర్పంచ్లు సాకిరి భూపాల్,విజయ్ కుమార్, శంకర్ రెడ్డి లు కలుగజేసుకొని విద్యుత్ స్థంబాలు కొరత లు, వగైరా వంటి సమస్యలపై ప్రస్తావించారు. భాకరాపేట నుంచి మంగళంపేట, నెమలిగుండ్ల నుంచి నగిరి రోడ్డు వరకు తారు రోడ్డు సమస్యలపై ఆర్ అండ్ బి అధికారులకు విన్నవించారు. అంతేకాకుండా చిన్నగొట్టిగల్లు సమీపమున కోయిల మిషన్ దగ్గర నుండి పెట్రోల్ బంక్ వరకు తారు రోడ్డును. ఒక రైతు మట్టి తోలి రోడ్డును ఆక్రమించుకున్న కూడా అధికారులకు తెలియజేసిన కూడా ఆర్ అండ్ బి అధికారులు గానీ మేఘ రోడ్డుఅధికారులు గానీ పట్టించుకోలేదని వాపోయారు అంతేకానీ అక్కడ తారు రోడ్డును రోడ్డ పక్కన ఉన్న రైతు రోడ్డ ను ఆక్రమించి తన భూము లు లో కలుపుకుని ఉన్నా



కూడా అక్కడ రోడ్డు ఇరుకుగా ఉండడంతో అక్కడ ప్రమాదాలు జరుగుతున్నాయని ఆర్ అండ్ బి అధికారులకు మరియు మేఘ రోడ్డు అధికారులకు తెలియజేసిన పట్టించుకోలేదని వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని తెలియజేశారు. . అంతేకాకుండా ఎక్సైజ్ అధికారి సుధాకర్ రావు మాట్లాడుతూ సారా రహిత సమాజ స్థాపనకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. దీనిపై స్పందించిన దేవరకొండ సర్పంచ్ విజయ్ కుమార్ ఇప్పటికే పల్లెల్లో పుట్టగొడుగుల్లా బెల్ట్ షాపులు విస్తరించాయని, ఈ ధరలకు తట్టుకోలేక మద్యం ప్రియులు సారా తాగడానికి ఇష్టపడుతున్నారన్నారు. భాకరాపేట దేవరకొండ పరిసర ప్రాంతాలలో సారాయి గంజాయి వంటి డ్రగ్స్ ముఠాలు ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని అన్నారు. వీటిని నియంత్రించడంలో పోలీసులు పూర్తిగా విఫలమయ్యారని, కలెక్షన్ల కోసం రెవెన్యూలోనే పోలీసులు ఎక్కువ గా జోక్యం చేసుకుంటున్నారని పోలీసుల పనితీరుపై ఆయన విమర్శలు చేశారు. అక్రమ కేసులు పెట్టి వేధించడం సరికాదని హితవు పలికారు. పోలీసులు తీరు మార్చుకోకపోతే చట్టపరంగా వారి పై కోర్టులకు వెళ్లాల్సి వస్తుందని హెచ్చరించారు. సర్పంచ్ సాకిర్ భూపాల్ మాట్లాడుతూ రెవిన్యూ లో ప్రతి రైతుకు ఎల్పిఎం నెంబర్లను కేటాయించాలని కోరారు. భూములు సబ్ డివిజన్ కానీ రైతులకు ఒకే ఎల్ పి యం నెంబర్ను కేటాయించడం తో ప్రజలకు సమస్యలు ఎదురవుతున్నాయని కోరారు. తాసిల్దార్ భాగ్యలక్ష్మి మాట్లాడుతూ రెవిన్యూ సమస్యలను తక్షణమే పరిష్కరిస్తున్నట్లు ఆమె తెలిపారు. ఎంపీడీఓ గిడ్డయ్య మాట్లాడుతూ గ్రామపంచాయతీ అధికారులు తమ విధి నిర్వహణలో నిర్లక్ష్యం తగదన్నారు. ప్రజల మన్ననలను పొందే విధంగా సేవలందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో సోమశేఖర్ రెడ్డి తాసిల్దార్ భాగ్యలక్ష్మి వైఫ్ ఎంపీపీ దామోదర్ రెడ్డి జెడ్పిటిసి స్వరూప ఎంపీటీసీలు దాము, సర్పంచులు శంకర్ రెడ్డి మనోహర్ భూపాల్ నాగచైంగమ నాయుడు విజయ్ కుమార్ ఏపీవో భార్గవి ఏపిఎం స్వర్ణలత ఏవో ధనలక్ష్మి ఆర్టికల్స్ అధికారి ఆ ఏ స, హౌసింగ్ ఏఈ వరముని హాస్టల్ వార్డెన్ వెంకటేశులు సూపర్ డెంటల్ సతీష్ కుమార్ సీనియర్ అసిస్టెంట్ విజయ్ కుమార్, సిబ్బంది శైలజ యోగేష్ తదితరులు పాల్గొన్నారు.

### ఆధ్యాత్మిక, పర్యాటక కేంద్ర అభివృద్ధికి చంద్రగిరి ఎమ్మెల్యే

## పులివర్తి నాని ప్రయత్నం సఫలం

**18కోట్ల నిధులు మంజూరు చేసిన కూటమి ప్రభుత్వం**

**తక్షణమే రూ.2కోట్ల నిధులు విడుదల..పనులు వేగవంతం చేయడానికి కసరత్తు**

**మీడియాకు వివరాలు వెల్లడించిన టిడిపి మండల నేతలు**

**ఆలయ కమిటి తరపున ఎమ్మెల్యే పులివర్తి నానికి కృతఘ్నతలు**

**చిన్న గొట్టిగల్ జూలై 24 సూర్య న్యూస్:** ఉమ్మడి చిత్తూరు జిల్లా వాసులకు పరిచయం అక్కరలేని పర్యాటక, ఆధ్యాత్మిక ప్రాంతం తలకోన ఉమ్మడి జిల్లాతో పాటు తమిళనాడు, కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాల నుంచి పర్యాటకులు ఇక్కడికి వస్తుంటారు. ఎత్తైన జలపాతం, సిద్ధేశ్వర స్వామి ఆలయం, పచ్చనైన అటవీ సౌందర్యం ఇక్కడి ప్రత్యేకత. గత 4దశాబ్దాలుగా చిత్ర పరిశ్రమకు ఈ ప్రాంతం సుపరిచితమే. తలకోన అభివృద్ధికి స్థానిక ఎమ్మెల్యే పులివర్తి నాని సంకల్పించారు.



ప్రభుత్వంతో సంప్రదింపులు జరిపి తలకోన పర్యాటక అభివృద్ధి, ఆలయ అభివృద్ధి ప్రతిపాదనను ముందుకు తీసుకెళ్లారు. అటు టిటిడిలో తలకోన ఆలయ అభివృద్ధికి కావలసిన సదుపాయాలను, ప్రత్యేకతను టిటిడి ఛైర్మన్ బిఆర్ నాయుడుకు వివరించి ప్రతిపాదించారు. అక్కడి నుంచి సానుకూలత రావడంతో తలకోన అభివృద్ధికి మహర్దశ చేకూరడానికి అడుగులు పడ్డాయి. కాగా రూ.18కోట్ల నిధులు మంజూరు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ విషయంగా గురువారం టిడిపి మండల నాయకులు విలేకరుల సమావేశం నిర్వహించి వివరాలను వెల్లడించారు. మంజూరైన రూ.18కోట్లకు గానూ తొలి విడతగా రూ.2కోట్లు విడుదల చేసినట్లు వారు వివరించారు. ఆలయ అభివృద్ధితో పాటుగా జలపాతం, పరిసర ప్రాంతాల్లో భక్తులకు, పర్యాటకులకు కావలసిన మౌలిక సదుపాయాలు కల్పించేందుకు ఎమ్మెల్యే ప్రయత్నం సఫలమైందని పేర్కొన్నారు. తలకోన అభివృద్ధికి నిధులు మంజూరు చేసిన సీఎం చంద్రబాబు, మంత్రి ఆనం రాంనారాయణ రెడ్డి, ఎమ్మెల్యే పులివర్తి నానికి మండల నేతలు కృతఘ్నతలు తెలిపారు. పనులు వేగవంతంగా చేపట్టి తలకోనకు మహర్దశ తీసుకొస్తామని తెలియజేశారు. మీడియా సమావేశంలో తలకోన ఆలయ బోర్డు ఛైర్మన్ సోమనాథ్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు దేశిరెడ్డి రఘునాథ, ప్రధాన కార్యదర్శి మహేష్ నాయుడు, నిరంజన్, మహిళా అధ్యక్షురాలు కొమ్మక లక్ష్మిదేవి, బాలకృష్ణమ నాయుడు, రాజన్న, సిరివేలు రఘు, సిరివేలు రమేష్, హరిచంద్ర, మురళి, కేశవులు నాయుడు, సిద్ధారెడ్డి, గుర్రప్పనాయుడు, చిట్టిబాబునాయుడు, కృష్ణయ్య, నాగరాజ, చిన్నపరెడ్డి, గోపీ పాల్గొన్నారు.

## జాయింట్ పట్టాదారులకు భారీ సౌకర్యం

**డిసెంబర్ 31 వరకూ భూ విభజనకు అవకాశం**

**రూ.500 విభజన రుసుము మాఫీ..రూ.50 నామమాత్రపు రుసుముతో సేవలు**

**జాయింట్ కలెక్టర్ ఎస్ చిన్న రాముడు**

**రాజమహేంద్రవరం జూలై 24సూర్య న్యూస్:** తూర్పు గోదావరి జిల్లాలో రీ-సర్వే పూర్తైన గ్రామాలలో వెబ్ ల్యాండ్ 2.0లో జాయింట్ పట్టాదారులుగా నమోదైన భూ యజమానులు,





తమ భూములను వ్యక్తిగతంగా విభజించుకునేందుకు 2025 డిసెంబర్ 31వ తేదీ వరకు అవకాశం కల్పించబడిందని జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్. చిన్న రాముడు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ క్రమంలో భూ విభజన కోసం సాధారణంగా వసూలు చేసే ?500 ప్రభుత్వ రుసుమును పూర్తిగా మాఫీ చేయబడినదిగా తెలిపారు. భూ యజమానులు కేవలం ?50 నామమాత్రపు దరఖాస్తు రుసుమును గ్రామ సచివాలయంలో చెల్లించి, డిసెంబర్ 31వ తేదీ లోపు దరఖాస్తు చేసుకోవాల్సిందిగా సూచించారు. ఈ ప్రత్యేక అవకాశం ద్వారా జాయింట్ పట్టాదారులు తమ భూములను విడిగా నమోదు చేసుకొని, అన్నదాత సుఖీభవ, తల్లికి వందనం వంటి రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాల అర్హతను పొందవచ్చని జాయింట్ కలెక్టర్ తెలియ చేశారు. ఇప్పటికే ఆ పథకాల అమలులో జాయింట్ పట్టాల వల్ల అర్హత రాని వ్యవసాయదారులు, ఈ అవకాశాన్ని వినియోగించు కుంటే వారికి ప్రయోజనం జరుగుతుందని పేర్కొన్నారు. అన్నదాత సుఖీభవ పథకానికి సంబంధించి ఇబ్బంది ఎదురవుతున్న రైతులు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేస్తే వారికి తొలి ప్రాధాన్యతనిస్తూ పరిష్కారం కల్పిస్తామని ఆయన తెలియజేశారు.

## నరకానికి నకళ్ళుగా మారిన హొళగుంద – ఢణాపురం ప్రధాన రహదారి

**రహదారి అవస్థతతో విద్యా, వైద్యం, రవాణాకు తప్పని తిప్పలు**

**గుంతలమయంగా మారిన రోడ్లు ప్రమాదాల బారిన పడుతున్న వాహన చోదకులు,ప్రజలు...పట్టించుకోనిసంబంధితఅధికారులు,ప్రజాప్రతినిధులు**

**హొళగుంద జూలై 24 సూర్య న్యూస్:-** హొళగుంద ఢణాపురం ప్రధాన రహదారి నరకానికి నకళ్లుగా మారింది. దీంతో పల్లెవాసులు రోడ్డుపై వెళ్లాలంటేనే హడలిపోతున్నారు. ఇక వర్షాలు పడితే ఈ రోడ్డుపై ద్విచక్ర వాహనాలు సైతం వెళ్లడానికి వీలులేకుండా పోయిందని ఆ దారి వెంట వెళ్ళే ప్రయాణికులు అంటున్నారు. గతంలో కురిసిన భారీ వర్షాలకు ఈ రోడ్డు పూర్తిగా దెబ్బ తింది. గత 20 సంవత్సరాల నుండి ఉన్న ప్రభుత్వాలు రోడ్లకు కనీసం మరమ్మతులు సైతం





చేపట్టక పోవడంతో అవి మరింతగా గోతులు ఏర్పడి వాహనచోదకులు ఈ రోడ్డులో ప్రయాణించాలంటే అష్టకష్టాలు పడుతున్నారని వారు తెలిపారు. కొద్దిపాటి వర్షం కురిసిందంటే ద్విచక్రవాహన దారులు ఈ రోడ్డులో కిందపడి గాయాల పాలవుతున్నారు. అంతేకాకుండా గత పాలకులు ఈ రహదారిపై రోడ్డు నిర్మించలేదంటూ ప్రస్తుత పాలకులు కూడా గత పాలక పాలకులు చేసే తప్పిదాన్నే చేస్తున్నారని వీరి మాటల మధ్య సామాన్య ప్రజలు ఈ రహదారి వెంట వెళ్లాలంటే నరకయాతన పడుతూ అవస్థలు పడుతున్నారని వారు ఎద్దేవ చేశారు. అంతేకాకుండా ఈ రహదారి నిర్మాణం కోసం గతంలో పలు ప్రజాసంఘాల నాయకులు జేఏసీగా ఏర్పడి ఉద్యమాలు చేశారని, ఏం చేసినా కూడా సమస్య మాత్రం ఓ వీడని గ్రహణంలా మారిందని ఈ రహదారికి ఈ గ్రహణం ఎప్పుడు వీడుతోందని ప్రజలు ఆవేదన చెందుతున్నారు. ఈ రహదారి అవస్థతో ప్రస్తుతం ఈ రహదారి వెంట ఉండే గ్రామాలు నాగనాతనహళ్ళి, హెబ్బటం, లింగదహళ్లి, వందవాగిలి, తదితర గ్రామాలలో విద్య, వైద్యంతో పాటు రైతన్నలు పండించిన పంటల ఎగుమతి దిగుమతి కూడా ఆందోళనకరంగా మారిందని వారు అభిప్రాయపడ్డారు.

**రహదారి నిర్మాణం లేక విద్యభ్యాసానికి దూరమైన విద్యార్థులు:** రహదారి నిర్మాణం లేకపోవడంతో పలు గ్రామాల విద్యార్థులు తమ విద్యాభ్యాసాన్ని మధ్యలోనే ఆపి పొలం పనులకు వెళ్లాల్సి వస్తుందని ఆయా గ్రామాలలో మధ్యలో మానేసిన విద్యార్థులు ఆవేదన చెందుతున్నారు. ఎందుకంటే తమ గ్రామంలో ఎక్కడిదాకా విద్య అందుతుందో అక్కడిదాకా చదువుకొని ఉన్నత చదువుకు ఆదోని పట్టణానికి వెళ్లి చదవాలంటే రవాణా వ్యవస్థ, బస్సు వ్యవస్థ లేక చేసేదేమీ లేకమధ్యలోనే మానేస్తున్నారు..

**నిర్ణీత సమయంలో వైద్య మందక గాల్లో కలుస్తున్న ప్రాణాలు:** ఈ రహదారి నిర్మాణం లేకపోవడం వల్ల పలు సమయాలలో గర్భిణీ స్త్రీలు నిర్ణీత సమయంలో వైద్యమందక ఎన్నోసార్లు ఇబ్బంది పడుతూ, ప్రాణాలు పోయిన సంఘటనలు కూడా ఎన్నో ఉన్నాయని స్థానికులు పేర్కొంటున్నారు.

**రైతులు పండించిన పంటల రవాణాకు తప్పని తిప్పలు:** రహదారి నిర్మాణం లేకపోవడంతోనే మండలంలోని ఈ రహదారి వెంట ఉన్న పల్లెల్లోని గ్రామాల రైతులు కూడా తాము పండించిన పంటల దిగుబడిని ఆదోని పట్టణానికి చేర్చాలంటే, ఎన్నో అవస్థలు పడుతూ సరైన సమయంలో వాహనాలు రాక తీవ్ర ఇబ్బందులను సైతం ఎదుర్కొంటున్నామని రైతన్నలు వాపోతున్నారు. గతంలో ఇదే రహదారి విషయంలో వివిధ గ్రామాల మండల కేంద్రంలోని వివిధ ప్రజా సంఘాల నాయకులు జేఏసీగా ఏర్పడి, ఎన్నో ఉద్యమాలు పోరాటాలు చేశారని, ఏమి చేసినా రహదారి నిర్మాణం మాత్రం కావటం లేదని ప్రయాణికులు, వాహన చోదకులు రహదారి నిర్మాణం కోసం వేచి చూస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు ప్రజాప్రతినిధులు రహదారి విషయంలో నిర్ణయం తీసుకొని ప్రయాణికుల అవస్థలను తీర్చేలా సత్వర చర్యలను తీసుకోవాలని వారు కోరుతున్నారు. మరి అధికారులు ప్రజాప్రతినిధులలో చలనం వస్తుందో లేదో వేచి చూడాలి మరి...!